తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha Digital
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50


# GALGOTIAS UNIVERSITY
## REVOLUTIONISING LEARNING PEDAGOGY IN INDIA THROUGH "ACTIVE LEARNING"
IN CONSULTANCY COLLABORATION WITH

InsPIRE at NANYANG TECHNOLOGICAL UNIVERSITY SINGAPORE

LEADING TO SET BENCHMARKS GLOBALLY

## TOP RANKED IN QS ASIA & THE WORLD UNIVERSITY RANKINGS 2025

QS World University Rankings
Galgotias University 187 Southern Asia — ASIA RANKED 2025
Galgotias University 621-640 ASIA 2025 — ASIA RANKED 2025

THE World University Rankings 2025
45th Among Top Indian Universities - both Govt. & Private
in 1000-1200 Band - Worldwide



"I have **never** seen a university so committed to adopting what **contemporary research** shows to be the **most effective** conditions for student learning. **Galgotias University** has taken the **bold step** to pioneer **active learning** in all of its programs."

Prof. Richard James
Emeritus Professor,
The University of Melbourne, Australia
Advisor, Galgotias University



Her Excellency Smt. Anandiben Patel, Hon'ble Governor Of Uttar Pradesh felicitating Dr Dhruv Galgotia, CEO, Galgotias University for the University's exceptional performance in the QS Asia-World University Rankings 2025.

### AN HONOUR BEYOND WORDS. A LEGACY BEYOND BOUNDARIES.

We are steadfast in our commitment to realizing the visionary mission of our Hon'ble Prime Minister, Shri Narendra Modi Ji, to establish India as a Vishwaguru and propel it toward Viksit Bharat. With unwavering dedication, we also pledge to fulfill the ambitious vision of our dynamic leader, Hon'ble Chief Minister of Uttar Pradesh, Shri Yogi Adityanath Ji, to transform Uttar Pradesh into a global powerhouse of knowledge and innovation.

## G-SCALE
GALGOTIAS STUDENT CENTERED ACTIVE LEARNING ECOSYSTEM
• Critical Thinking • Collaboration • Engagement • Experiential Learning

- Record Breaking Placements
- Facilitating more Learning through Active/Collaborative Engagement
- Fostering Entrepreneurial Spirit. Cultivating Job Creators over Job Seekers
- Being in NCR and in close proximity with major industrial, corporate and aviation hubs, our students get the best of the faculty and industry exposure that enable our students to have a distinct edge over other universities

### The Edge That Sets Us Apart

Amongst #98 in India (Management Category) | #50 in India (Pharmacy Category)
By NIRF Ranking 2024 nirf NATIONAL INSTITUTIONAL RANKING FRAMEWORK — शिक्षा मंत्रालय Ministry of Education Government of India

TOP 3 in India for filing MAXIMUM PATENTS
NAAC A+ | Ranked Platinum+ Band: Institution of Prominence | NBA Accredited | School of Business AACSB Business Education Alliance

5th Ranked Amongst the Top Private Universities by Times B School Survey 2025

### Apply Today for Career Focussed 2025-26 UG/PG/DIPLOMA/Ph.D. Programmes

Engineering | Computer Applications | Biosciences & Technology | Clinical Healthcare | Forensic Science | Design | Education | Nursing | Liberal Education
Media and Communications Studies | Law | Agriculture | Basic Sciences | Finance & Commerce | Pharmacy | Allied & Health Sciences | Business | Aviation
Logistics & Supply Chain Management | Hospitality & Tourism | Polytechnic | Vocational Education




India's 1st and Finest
**AI led Active Learning Campus**
@ Galgotias University

GALGOTIAS INCUBATION CENTRE For Research Innovation Startup and Entrepreneurs
GALGOTIAS UNIVERSITY
For the complete list of programmes offered and to apply online visit
www.galgotiasuniversity.edu.in
+91 9582847072 / +91 9717300418
+91 9810162221 / +91 120 4370000



మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబుకి ఉన్నత విద్యా మండలి చైర్మన్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి వెలగా జోషితో కలిసి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

# ప్రజలపై భారం లేకుండా రాజధాని నిర్మాణం: మంత్రి నారాయణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధానిఅమరావతిని ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా నిర్మిస్తామని పురపాలక పట్టణాభివృద్ధిశాఖా మంత్రి పొంగూరు నారాయణ పునరుద్ఘాటించారు. రాజధాని అమరావతిలోమంత్రి నారాయణ పర్యటించారు. ఇప్పటికే పలు పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తికాగా నిర్మాణంలో ఉన్న కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల బంగ్లాలను సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. ఏ రాష్ట్రానికి అయినా రాజధాని అవసరం. ప్రస్తుతం రాజధాని లేని రాష్ట్రం ఏపీ మాత్రమే. రూ.43 వేల కోట్లకు గతంలో మేము టెండర్లు పిలిచాం. అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఆల్ ఇండియా సర్వీస్ భవనాలు దాదాపు పూర్తయ్యాయి. గత ప్రభుత్వం ఇదేమీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అనేక ఇబ్బందులు వచ్చాయి. ఐఐటీ మద్రాస్ నుంచి నిపుణుల బృందాన్ని పిలిచి బిల్డింగ్ నాణ్యత పరిశీలించి కాంట్రాక్టర్లతో చర్చించి కొన్ని సమస్యలు పరిష్కరించాం. 90శాతం పనుల టెండర్లు కంప్లీట్ అయ్యాయి. ఇవాళ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ భవనాలను పరిశీలించాం. 186 భవనాలు మంత్రులు, జడ్జీలు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులకు వస్తున్నాయి. గెజిటెడ్ అధికారులకు 1440 ఎన్జీవోలకు 1995 నిర్మాణాలు వస్తున్నాయి. హైకోర్టు 16.85 లక్షల చదరపు అడుగుల్లో వస్తోంది. 250 మీటర్ల ఎత్తులో అసెంబ్లీ భవనం రానుంది. 15 రోజుల్లో కాంట్రాక్టర్లకు మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. ప్రజలపై ఒక్క పైసా భారం లేకుండా రాజధాని నిర్మాణం పూర్తి అవుతుంది. వరల్డ్‌బ్యాంకు, ఏడీబీ నుంచి రుణాలు తీసుకున్నాం. ల్యాండ్ వాల్యూ పెరిగిన తర్వాత అప్పు తీర్చుతాం. అని నారాయణ వెల్లడించారు.

# విధ్వంసం నుంచి వికాసానికి

>> బ్రాండ్‌గా మారింది. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15,000ల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగానే ఈ పథకం ద్వారా ఆర్థికసాయం అందిస్తాం. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు దఫాలుగా రూ.20,000లు ఇవ్వబోతున్నాం. మత్స్యకారులకు కూడా ఆర్థిక సాయం అందించే కార్యక్రమం కూడా చేపడతాంఅని చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజా సంక్షేమం మీ బాధ్యత :** సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి. ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి. వారికి సంక్షేమ పథకాలు సక్రమంగా అందే విధంగా చర్యలుండాలన్నారు., ప్రతిపథకం గురించి వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుంది. విద్యా, వైద్యం, సంక్షేమ రంగాల్లో మనం అందించే లబ్ధిగురించి వారికి తెలియాలి


**డీఎస్సీ మెగా నోటిఫికేషన్ :** ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం.

**విజన్ మనకు ఒక డైరెక్షన్ :** స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు. నియోజకవర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలన్నారు.

**చాలా హామీలు నెరవేర్చాం :** అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం.

**2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి:** పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం.

ఇప్పటి వరకు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల్లో 2లక్షల 59వేల 642 రీ సర్వేకు సంబంధించినవి, 2లక్షల 34వేల 944 రెవెన్యూ సదస్సుల ద్వారాను, లక్షా 91వేల 494 ఫిర్యాదులు పిజిఆర్ఎస్ ద్వారా వచ్చాయని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. ఇక రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం ప్రారంభోత్సవం సందర్భంగా చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి జయలక్ష్మి స్వాగతోపన్యాసం చేస్తూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులకు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి, డిజిపి కి, స్పెషల్ సిఎస్లకు, ప్రిన్సిపాల్ సెక్రటరీలకు, కార్యదర్శులకు జిల్లా కలెక్టర్లకు స్వాగతం పలికారు.



మంగళవారం న్యూఢిల్లీలోని పార్లమెంటు వద్ద సెంట్రల్ ఆర్మ్‌డ్‌ఫోర్స్ రిటైర్డ్ ప్రతినిధులతో భేటీ అయిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

# పీపుల్స్ ఫస్ట్: సీఎం నినాదం: మంత్రి పయ్యావుల



**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు. పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు.. క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. సీఎం చంద్రబాబుఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఒ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

# 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్రం నిర్ణయం

## రాజ్యసభలో కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వ సిబ్బందికి, పెన్షనర్లకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి రాజ్యసభకు తెలిపారు. భారతీయ జనతా పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు శంభు శరణ్ పటేల్(బీహార్), మదన్ రాథోడ్ (రాజస్థాన్), కిరణ్ చౌదరి (హర్యానా)లు అడిగిన ప్రశ్న నెంబర్ (2776)కుసమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మంగళవారం ప్రత్యుత్తరం ఇస్తూ కేంద్రప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు, పెన్షనర్లు పెంచేందుకు 8వ కేంద్ర వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. తద్వారా ఈ ఏడాది మార్చి 1నాటికి సర్వీసులో ఉన్నమొత్తం 36.57లోల మంది సిబ్బంది, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లతో పాటు కేంద్ర రక్షణ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది, పెన్షనర్లకు సైతం లబ్ది చేకూరుతుందని మంత్రి రాజ్యసభలో వెల్లడించారు.

# యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం

## దశాబ్దకాలంలో రికార్డుస్థాయిలో రూ.900కోట్ల నుండి రూ.1,730కోట్లపైమాటే

## వడ్డీల రూపంలో ఆదాయం రెట్టింపు



**తిరుమల, మార్చి 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడుల రూపంలో హుండీకి సమర్పించుకుంటున్న కానుకలు ఏటేటా అనూహ్యంగా రెట్టింపవుతోంది. హుండీ ఆదాయం పరిగణలోనికి తీసుకునే తిరుమల తిరుపతి దేవస్థానం వార్షిక బడ్జెట్‌ను రూపొందిస్తుంది. గత దశాబ్ధకాలంలో వడ్డీకాసులవాని హుండీ ఆదాయం విశేషంగా పెరగడం భక్తుల ప్రగాఢవిశ్వాసానికి నిదర్శనం, 2015-16 ఆర్థికసంవత్సరానికి 2,530.10కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ అంచనాలో హుండీ కానుకల ద్వారానే 905కోట్ల రూపాయలు రాబడిగా పేర్కొన్నారు. వివిధ బ్యాంకుల్లో పలురకాల డిపాజిట్లపై వడ్డీ రూపేణా 744.91కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 145కోట్ల రూపాయలు అంచనా వేశారు. అయితే అప్పట్లోనే బడ్జెట్ అంచనాలు మించి టిటిడి ఆదాయం గడించింది. హుండీ కానుకలు ఏకంగా 1,010 కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. డిపాజిట్లపై వడ్డీల రూపంలో 768.04కోట్లు, ప్రసాదాల విక్రయాలు ద్వారా 155కోట్లు రూపాయలు రెట్టింపుగా ఆదాయం లభించింది. దీన్ని అంచనాలతో 2016-17 వార్షిక బడ్జెట్‌ను 2,678.07కోట్ల రూపాయలుగా ఆమోదించారు. ఆ ఏడాది హుండీకానుకల ద్వారా 1,010కోట్ల రూపాయలు, వడ్డీల రూపంలో 778.93కోట్లు, ప్రసాదాల ద్వారా 175కోట్లు రూపాయలు ఆదాయంగా అంచనా తయారుచేశారు. అయితే ఆ బడ్జెట్‌ప్రతిపాదనలకంటే ఆదాయం గణనీయంగా పెరిగింది. హుండీ కానుకల ద్వారా ఆ ఏడాది 1,110కోట్లు రూపాయలు, వడ్డీల ద్వారా 762.58కోట్లు, ప్రసాదాల ద్వారా 165కోట్ల రూపాయలు గడించింది. ఆ ఏడాది వంటకోట్ల రూపాయలు ప్రసాదాల నుండి ఆదాయం తగ్గుముఖం పట్టింది. 2017-18 వార్షిక బడ్జెట్ 2,858.48కోట్లలో 1,110 కోట్ల రూపాయలు హుండీ కానుకల ద్వారా ఆదాయం అంచనావేయగా, డిపాజిట్లపై వడ్డీలద్వారా 807.72కోట్ల రూపాయలు, ప్రసాదాల విక్రయాల ద్వారా 165కోట్ల రూపాయలే ప్రతిపాదనలతో ఆమోదించారు. 2018-19 వార్షిక బడ్జెట్‌లో 2,401.70కోట్లతో అంచనా తయారుచేశారు. 2019-20 సంవత్సరంలో 3,116.25కోట్లబడ్జెట్ అంచనాలలో హుండీ కానుకల ద్వారా 1,231కోట్ల రూపాయలు, డిపాజిట్లరూపంలో వడ్డీల ఆదాయం 845.86కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా ఆదాయం 330కోట్ల రూపాయలుగా రూపొందించారు. ఇక 2020-21 కరోనా కాలంలోనూ ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈ హుండీ ద్వారా ఆదాయం గణనీయంగా చేకూరింది. ఆ ఏడాది 3,309.89కోట్ల రూపాయల పద్దులో హుండీద్వారానే 1,351కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని అంచనావేశారు. ప్రసాదాల విక్రయాల ద్వారా 400కోట్ల రూపాయలు ఆదాయంగా రూపొందించారు. 2021-22లో 3వేలకోట్ల రూపాయలు వార్షిక ఆదాయం అంచనాలో 933కోట్ల రూపాయలు హుండీ ఆదాయంగా, 634.32కోట్లు రూపాయలు వడ్డీల ద్వారా ఆదాయం, ప్రసాదాల ద్వారా 280కోట్లురూపాయలు గడించవచ్చని భావించారు. గడచిన నాలుగేళ్ళలోనూ వరుసగా హుండీ ఆదాయం గణనీయంగా చేకూరింది. 2022-23 వార్షిక బడ్జెట్ అంచనాలో 3,096కోట్లుకాగా హుండీ కానుకల రూపంలో వెయ్యికోట్లు రికార్డుస్థాయి చేరింది. వడ్డీల రూపంలో 668.51కోట్లు,, ప్రసాదాల ద్వారా ఆదాయం 365కోట్లు రూపాయలు లభించింది. 2023-24 వార్షిక పద్దులో 5,122.80కోట్ల రూపాయలుగా అంచనా వేశారు. అప్పట్లోనే పెరిగిన భక్తుల రద్దీకి తగ్గట్లు నెలనెలా వెంకన్న హుండీ కానుకలు కూడా భారీగా పెరిగాయి. హుండీ ద్వారానే ఆదాయం 1,611కోట్లు రూపాయలు గడించారు. వడ్డీల రూపంలో 1,068కోట్లు , ప్రసాదాల ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. 2024-25 వార్షిక బడ్జెట్ 5,141.74కోట్ల రూపాయలు అంచనాల్లో భక్తులు కానుకల రూపంలో హుండీకి ఆదాయం 1,611కోట్ల రూపాయలుగా పరిగణించారు. డిపాజిట్లపై వడ్డీరూపంలో 1,167కోట్లు, ప్రసాదాల ద్వారా 600కోట్లు రూపాయలు చేకూరుతుంది. గత ఏడాది బడ్జెట్ అంచనాలకంటే భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా 1,671కోట్ల రూపాయలు అనూహ్యంగా గణనీయంగా రికార్డుస్థాయి ఆదాయం చేకూరింది. వడ్డీల రూపంలో 1,253కోట్లు రూపాయలు , ప్రసాదాల ద్వారా 550కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. తాజా వెంకన్న వార్షిక బడ్జెట్‌లో 2025-26 కుగాను 5,58.68కోట్ల రూపాయలు ఆదాయం గడించేలా అంచనాలు తయారుచేయగా ఇందులో ఒక్క హుండీద్వారానే ఆదాయం 1,310కోట్ల రూపాయలు చేకూరుతుందని భారీగా అంచనావేశారు. భక్తుల సంఖ్య పెరగడం, కానుకలుగా మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు హుండీకి సమర్పించుకోవడం జరుగుతోంది. ఇక డిపాజిట్లపై వడ్డీ రూపంలో 1,310కోట్లు రూపాయలు, ప్రసాదాల ద్వారా 600 కోట్ల రూపాయలు ఆదాయం గడించవచ్చని టిటిడి భారీ అంచనాలతో పద్దును తయారుచేశారు. గత దశాబ్ధకాలంలో వేంకటేశ్వరస్వామి ఆదాయంలో హుండీ కానుకలు గణనీయంగా పెరిగింది. 2015లో హుండీ ఆదాయం 900కోట్ల రూపాయలు ఉండగా, 2025 అంచనాల్లో 1,729కోట్ల రూపాయలు సరాసరి(రూ.1,800కోట్లుచేకూరే అవకాశం ఉంది)రెట్టింపు ఆదాయం రికార్డుకానుంది. ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన, అత్యధిక ధనవంతుడు దేవుడుగా ఏడుకొండల వెంకన్న ఖ్యాతిచెందాడు.

# ఉగాదికి మూడో విడత నామినేటెడ్ పదవులు

>> బాధ్యత చేపట్టాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేశారు. దీంతో ఆశావహులు చాలా మంది ఇప్పటికే ఆ బాధ్యతలు చేపట్టారు. నామినేటెడ్ పోస్టులు ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యేలు ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు, పరసా రత్నం, దారపనేని నరేంద్ర, కనపర్తి శ్రీనివాసరావు, నాదెండ్ల బ్రహ్మం, గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్ తదితరులు ఉన్నారు. ప్రభాకర్ చౌదరి, గన్ని వీరాంజనేయులు సీట్ల సర్దుబాటులో టికెట్లు కోల్పోయారు. దారపనేని నరేంద్ర వైసీపీ హయాంలో అక్రమ కేసుల బాధితుడు. వీరితోపాటు ఇటీవల ఎమ్మెల్సీ ఆశించి నిరాశపడినవారు కూడా కీలకమైన నామినేటెడ్ పోస్టులు అడుగుతున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-03-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.1.44
ధనిష్ఠ రా.2.29
వర్జ్యం ఉ.7.35-9.06
దు.ఉ.11.57-12.46
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం:** బంధువుల నుంచి విలువైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుంటుంది. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**తుల:** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వివాదాలకు దూరంగా వుండండి. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**వృశ్చికం:** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు.

**ధనుస్సు:** మిత్రులు కలసి సహాయ సహకారాలు అందిస్తారు. విలువైన పత్రాలు, వస్తువులు జాగ్రత్త అవసరం..

**మకరం:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు

**కుంభం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ఉద్యోగాలలో ప్రమోషనులు పొందుతారు.

**మీనం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. ఆకస్మిక ధనలాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వల్లభనేని రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, మార్చి 25:** మాజీ ఎమ్మెల్యే, వైకాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీకి విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఏప్రిల్ 8 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశించింది. ఆయనతో పాటు మరో నలుగురు నిందితులను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. ఏ1 వల్లభనేని వంశీ మోహన్, ఏ4 గంటా వీర్రాజు, ఏ7 ఎలినేని వెంకట శివరామకృష్ణ ప్రసాద్, ఏ8 నిమ్మల లక్ష్మీపతి, ఏ10 వేల్పూరు వంశీలను పోలీసులు కోర్టులో హాజరుపర్చారు. దీంతో వీరికి ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి ఆదేశాలు జారీ చేశారు. విచారణ సమయంలో వంశీని న్యాయాధికారి నేరుగా పలు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. జైల్లో సౌకర్యాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు న్యాయాధికారి. గతంలో అనారోగ్యం దృష్ట్యా వేసిన పిటిషన్‌లపై మంచంతో పాటు పరుపు, దిండు కూడా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో సౌకర్యాలు ఎలా ఉన్నాయనే దానిపై న్యాయాధికారి ఆరా తీయగా.. సింగిల్ బ్యారెక్‌లో ఉన్నందున ఇబ్బందిగా ఉందని, వేరే బ్యారెక్ మార్చాలని లేదా.. ఇప్పటికే తనతో పాటు రిమాండ్‌లో ఉన్న వారిలో ఒకరిని కాని ఇద్దరిని కానీ ఉంచే వెసులుబాటు కల్పించాలని న్యాయాధికారికి వంశీ విజ్ఞప్తి చేశారు. దీనికి సంబంధించి గతంలోనే పిటిషన్ వేసిన పరిస్థితులు, అప్పటి విచారణపై న్యాయాధికారి స్పందించారు. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేతగా ఉన్న నేపథ్యంలో భద్రత దృష్ట్యా వేరే వారిని వంశీతో కలిపి ఉంచలేమని జైలు అధికారులు, పోలీసులు గతంలోనే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో అప్పటి నుంచి సింగిల్ బ్యారెక్‌లోనే ఉంచాలని న్యాయాధికారి సూచించారు. అదే అంశాన్ని ఈరోజు మరోసారి న్యాయాధికారి ప్రస్తావించారు. భద్రత దృష్ట్యా, జైలు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా వేరే వారిని మీతో ఉంచే అవకాశం లేదని స్పష్టం చేశారు. అది కాకుండా ఆరోగ్యపరమైన ఇబ్బందులను కోర్టు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం కోర్టు ఆదేశాల మేరకు మంచం, దిండు, పరుపు సౌకర్యం కల్పించారని.. వీలుంటే కుర్చీ ఏర్పాటు చేసేలా ఆదేశాలు జారీ చేయాలని వినతి చేశారు. దీనిపై న్యాయధికారి సానుకూలంగా స్పందించి ఒక కుర్చీని ఏర్పాటు చేసేలా ఆదేశిస్తామని వంశీకి చెప్పారు.

# నైపుణ్యాభివృద్ధి కోసం సిస్కోతో ఒప్పందం

>> చేస్తారు. మారుతున్న సాంకేతికలకు అనుగుణంగా ముందస్తు అవసరాలకు సరిపడా సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్న ఏపీ ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి. స్వీయఅభ్యసన (సెల్ఫ్ లెర్నింగ్) కోర్సుల్లో అవగాహన పెంచడం, విద్యార్థులను ప్రోత్సహించడం ముఖ్యోద్దేశం. వివిధ ప్రభుత్వ విభాగాల్లో అవసరాలకు అనుగుణంగా లెర్నర్ పార్టిసిపేషన్, కాంపిటిషన్స్, ఫ్యాకల్టీ ట్రైనింగ్, వర్క్‌షాప్స్ నిర్వహణ వంటివి ఏపీఎస్ఎస్ డీసీ చేపడుతుంది. ఆయా కోర్సుల్లో విజయవంతంగా శిక్షణ పూర్తిచేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సిస్కో సర్టిఫికెట్లను జారీచేస్తుంది. ఏపీఎస్ఎస్ డీసీ ద్వారా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్ షిప్ ప్రోగ్రామ్ లను అందిస్తారు. ఐటి కెరీర్ లో యువతులకు మద్దతు నిచ్చే విమెన్‌రాక్ ఐటీ(ప్రిట్),, అధునాతన టెక్నాలజీలో యువత, విద్యార్థులకు మద్ధతునిచ్చే ఫైండ్ యూవర్ సెల్ఫ్ ఇన్ ది ఫ్యూచర్(ఎఫ్‌వైఐఎఫ్)వంటి ప్రోగ్రామ్ లను సిస్కో సిఎస్ఆర్ నిధుల ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, సిస్కో సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ దేడ్రిచ్, గవర్నమెంట్ అఫైర్స్ డైరెక్టర్ హరీష్ కృష్ణన్, సేల్స్ బిజినెస్ డెవలప్ మెంట్ డైరెక్టర్ కె.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ ఎన్‌కౌంటర్

>> మృతిచెందారని పదుల సంఖ్యలో లొంగుబాట్లు జరిగాయని తెలిపారు. నక్సల్స్ వ్యతిరేఖ కార్యకలాపాలలో ప్రభుత్వం పోలీస్ శాఖ అదేశాల మేరకు బస్తర్ ప్రాంతంలో డిఆర్జీ ఎస్టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ కోబ్రా సిఆర్పీఎఫ్ బిఎస్ ఎఫ్ ఐటిబిటి సిఎఎఫ్ బలగాలు మోహరించడం జరిగిందని ఈ ప్రాంతంలో శాంతియుత వాతావ రణాన్ని కల్పించేందుకు అవి కృషిచేస్తున్నాయని ఐజీ సుందర్‌రాజ్ మరోమారు స్పష్టంచేసారు. **ముగిసిన "సారయ్య" ఉద్యమ ప్రస్థానం..** దంతెవాడ బీజాపూర్ జిల్లాల సరిహద్దు గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సాపర నెల్గోడ బోడ్గా ఇకెలి అటవి ప్రాంతంలో మంగళవారం జరిగిన ఎన్ కౌం టర్‌లో ముగ్గురు మావో యిస్టులు మృతిచెం దారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత వరంగల్ వాసి అంకేశ్వరపు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ ( మురళీ ) ఉన్నాడు. వరంగల్ లోని మడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని తారలపల్లి గ్రామానికి చెందిన ఆకేశ్వరపు వెంకటయ్యకు రవి సారయ్య ఇద్దరు కొడుకులు కాగా సారయ్య ముప్పై ఏళ్ల క్రితం ఆ ప్రాంతంలో రజాకార్లు భూస్వాములు పెద్దదార్లపై పోరాడుతున్న నక్సల్స్ పట్ల ఆకర్షితుడై ఉద్యమబాట పట్టాడు. మావోయిస్టు ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన ప్రస్తుతం దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడుగా పనిచేస్తున్నాడు. ఇతని తలపై ఇరవై ఐదులక్షల రివార్డు ఉంది. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్లో మృతిచెందటంతో గ్రామంలో కుటుంబ సభ్యుల్లో విషాదఛాయలు అలుము కున్నాయి.

# 11పరుగుల తేడాతో పంజాబ్‌కింగ్స్ విజయం

## పోరాడి ఓడిన గుజరాత్ టైటాన్స్

**అహ్మదాబాద్, మార్చి 25:** ఐపిఎల్ 18వ సీజన్‌లోఐదో మ్యాచ్ చివరివరకూ ఉత్కంఠభరితంగానే సాగింది. తొలుత బ్యాటింగ్‌చేసిన పంజాబ్‌కింగ్స్ జట్టు ఐదు వికెట్ల నష్టానికి 20 ఓవర్లలో 243 పరుగులుచేస్తే తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన గుజరాత్ టైటాన్స్ జట్టు ఐదు వికెట్లనష్టానికి గాను 20 ఓవర్లలో 232 పరుగులుమాత్రమేచేయగలిగింది. ఒకదశలో గుజరాత్‌జట్టు విజయం ఖాయం అనుకున్న దశలో పంజాబ్‌జట్టు అప్రమత్తం కావడంతో గుజరాత్‌కు సాధ్యంకాలేదు. చివరకు పంజాబ్‌కింగ్స్ 11 పరుగుల తేడాతో గెలిచింది. కింగ్స్‌క ఎప్టెన్ శ్రేయస్ అయ్యర్ 97 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మెరుపు అర్ధసెంచరీతో చెలరేగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అయ్యర్‌మెరుపులతో డీలాపడిన గుజరాత్ టైటాన్స్ బౌలర్లను యువచిచ్చరపిడుగు శశాంక్‌సింగ్ 44 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. రబాడా, సిరాజ్‌లు వేసిన ఆఖరి ఓవర్లలో బౌండరీలతో విరుచుకుపడ్డాడు. 20వ ఓవర్‌లో ఐదు ఫోర్లతో 23 రన్స్ పిండుకున్న శశాంక్ గుజరాత్‌కు కష్టసాధ్యమైన లక్ష్యాన్ని నిర్దేశించడంలో కీలకంగా నిలిచాడు. టాస్ ఓడిన పంజాబ్‌కింగ్స్ కొండంత స్కోరుచేసి గుజరాత్‌కు 244 పరుగుల టార్గెట్ విదించింది. నేటిమ్యాచ్‌లో అహ్మదాబాద్ స్టేడియం బౌండరీలతో మోతమోగింది. శ్రేయస్ అయ్యర్, శశాంక్‌సింగ్‌లు ఇద్దరూ కూడా 28 బంతుల్లోనే 81 పరుగులుజోడించి పంజాబ్‌స్కోరును 240 దాటించి తమ సత్తాచూపించారు.

గుజరాత్ బౌలర్లలో సాయికిశోర్ మూడు వికెట్లు తనఖాతాలో వేసుకుంటే రబాడ, రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. తదుపరి బ్యాటింగ్‌కువచ్చిన గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 232పరుగులకే పరిమితం అయింది. జట్టులో సాయిసుదర్శన్ 41 బంతుల్లో ఐదుఫోర్లు ఆరుసిక్స్‌లతో 74 పరుగులుచేసాడు. శుభ్‌మన్‌గిల్ 14 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్స్‌లతో 33 పరుగులుచేసాడు. జోస్ బట్లర్ 33 బంతుల్లో నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లుతో 54 పరుగులుచేస్తే రూథర్‌ఫోర్డ్ 27 బంతుల్లో నాలుగు ఫోర్లుమూడు సిక్స్‌లతో 46 పరుగులుచేసి దూకుడుగా ఆడినప్పటికీ భారీ లక్ష్యం కావడంతో పోరాడి ఓటమి పాలయిందనే చెప్పాలి. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్‌సింగ్‌రెండు, మాక్‌సవెల్, యాన్సెన్‌లు ఒక్కో వికెట్‌తీసారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం
: fb.com/vaartha Digital

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-3-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 53 పేజీలు: 12 వెల: 6.50

యేటేటా పెరుగుతున్న తిరుమలేశుని హుండీ ఆదాయం 2లో

వల్లభనేని వంశీ రిమాండ్ పొడిగింపు

# విధ్వంసం నుంచి వికాసానికి

### మాట ఇచ్చినట్లుగా మంచి పాలన అందిస్తున్నాం

### 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర 2047 సాధ్యం

### అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

### ఏప్రిల్ మొదటివారంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్

### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు



మంగళవారం జిల్లా కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డిజిపి హరీష్‌కుమార్ గుప్తా

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పని చేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన మొదటిరోజు కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ముఖ్యమంత్రి రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు. సంపద సృష్టి చేస్తేనే సంక్షేమానికి ఖర్చు పెట్టగలం. స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించుకుని 10 సూత్రాల ఆధారంగా పనిచేయాలి. రాష్ట్రం జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ఈ ప్రణాళికలు చేరాల్సిందే. దీనికి సంబంధించిన టీమ్ లను కూడా నిర్దేశించాం. జీఎస్డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయాన్ని కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలిఖి అని చంద్రబాబు సూచించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్‌ను చేపట్టాలి. జాతీయ రహదారుల నిర్మాణం ఆటోపైలెట్ విధానంలో జరగాల్సిందే. రైల్వే ప్రాజెక్టులు కూడా రూ.75,000ల కోట్లతో జరగబోతున్నాయి. అవి అభివృద్ధి చెందితే రాష్ట్రానికే ఉపయోగపడతాయని కలెక్టర్లు ఆలోచించాలి. గుంతలు లేని రహదారులు, సోలార్ రూఫ్ టాప్ ప్రాజెక్టులపైనా దృష్టి పెట్టాలి. డెమాక్రటైజేషన్ ఆఫ్ పవర్ జనరేషన్ అనేది కొత్త విధానం. 20 లక్షల కుటుంబాలకు సోలార్ రూఫ్ టాప్ అమర్చడం లక్ష్యంగా ముందుకెళ్దాం. పాఠశాలలు కూడా అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దాలి. ప్రీమాన్ సూన్, పోస్ట్ మాన్ సూన్ సమయాల్లో భూగర్భజలాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రిచంద్రబాబు అన్నారు. రెండున్నర దశాబ్దాల కింద మొదలు పెట్టిన అరకుకాఫీ ఇప్పుడు ప్రముఖ >>2

### ఉగాదికి మూడో విడత

## నామినేటెడ్ పదవులు

### టిడిపి అధిష్ఠానం కసరత్తు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉగాది నాటికి కూటమి ప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పదవులు ప్రకటించనుంది.ఆ దిశలో నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు. అయితే మహానాడుకల్లా అన్ని నామినేటెడ్ పదవులూ భర్తీ చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించిన దరిమిలా రెండు నెలల్లోనే వారి ఆశలు నెరవేరే అవకాశాలు ఉన్నాయని టీడీపీ వర్గాలు అంటున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు న్యాయం చేశారు. మూడో విడత నామినేటెడ్ పోస్టుల భర్తీపై నాలుగు నెలలుగా కసరత్తు జరుగుతున్నా సామాజిక సమీకరణలు, కూటమి పార్టీల డిమాండ్ల నేపథ్యంలో ఓ కొలిక్కి రావడం లేదు. ఎట్టకేలకు ఏఎంసీ చైర్మన్లతో మూడో విడత జాబితాకు తుదిరూపు ఇస్తున్నారు. రాష్ట్రంలో 218 మార్కెట్ కమిటీలు ఉండగా ఈ విడతలో 50 నుంచి 60 స్థానాలే భర్తీ చేయనున్నారు. మిగిలి నవాటిని మే నెలలో భర్తీ చేయాలను కుంటున్నారు. నామినేటెడ్ పోస్టుల భర్తీకి ఒక్క టీడీపీ నుంచే 60వేల పైచిలుకు దరఖాస్తులు అందాయి. పార్టీలో ఏ స్థాయిలో ఉన్నవారైనా కుటుంబ సాధికార సారథి (కేఎస్ఎస్) >>2



మంగళవారం మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, సిస్కో ప్రతినిధులు ఎంఓయు చేసుకుంటున్న దృశ్యం

### నైపుణ్యాభివృద్ధి కోసం

## సిస్కోతో ఒప్పందం

### మంత్రి లోకేష్ సమక్షంలో సిస్కో, ఎస్ఎస్‌డిసి ఎంఒయు

### 50వేల మంది యువతకు డిజిటల్, ఐటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ


**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ విద్యాసంస్థల్లో ఉన్నత విద్య (డిగ్రీ, ఇంజనీరింగ్), వృత్తివిద్య అభ్యసిస్తున్న విద్యార్థుల్లో ఐటి, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రఖ్యాత ఐటి సంస్థ సిస్కో, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ నడుమ ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షాన ఉండవల్లి నివాసంలో ఇరుపక్షాల ప్రతినిధులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సిస్కో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను విస్తరించడానికి నెట్‌వర్కింగ్, సైబర్ సెక్యూరిటీ, తి। వంటి రంగాలలో అత్యాధునిక కంటెంట్‌ను అందిస్తుంది. అధికారుల్లోనూ డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించనుంది. ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థులకు వర్చువల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. ఏ కోర్సుల్లో శిక్షణ అందించాలో ఉన్నత విద్యాశాఖ నుంచి ప్రాధాన్యతల ఆధారంగా కోర్సుల జాబితాను ఖరారు చేస్తారు. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించే విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్యను ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. ఈ ఒప్పందం ద్వారా 50వేల మంది యువతకు డిజిటల్, ఐటీ నైపుణ్యాభివృద్ధికి సిస్కో శిక్షణ అందించనుంది. నైపుణ్యం కలిగిన మానవ వనరుల కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడం, ఉపాధిని పెంపొందించడమే ఈ సహకారం లక్ష్యం. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్య సామర్థ్యాన్ని పెంపొందించేలా సిస్కో వర్చువల్ విధానంలో నెట్‌అకాడ్ పోర్టల్ ద్వారా స్వీయఅభ్యసన, బోధకుల నేతృత్వంలో ఇండస్ట్రీ ఎక్స్‌పోజర్ ప్రాక్టికల్ ఎక్స్ పీరియన్స్ కోర్సుల్లో శిక్షణ ఇస్తుంది.విద్యార్థులకు ఆయాసంస్థల డిమాండ్ ఆధారిత కోర్సుల్లో శిక్షణ కార్యక్రమాలను డిజైన్ >>2

### దండకారణ్యంలో

## మరో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టులు హతం

### మృతుల్లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య వరంగల్ వాసి




మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకొన్న పోలీసులు

**చర్ల, మార్చి 25,ప్రభాతవార్త:** దండకారణ్యంలో మారోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది.వరుస ఎన్ కౌంటర్లతో అటవి ప్రాంతంలో నెత్తుటి ఏరులై పారుతుంది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా విధించిన డెడ్ లైన్ కల్లా మావోల ఏరివేత ఇక షూరా?అనిపిస్తుంది.తాజా సంఘటనలు బట్టి చూస్తే ఒక వైపు ఎన్ కౌంటర్లు మరోవైపు లొంగుబాట్లు భారీగా పట్టుబడుతున్న ఆయుధాలతో మావోయిస్టుల మనుగడ ప్రశ్నార్ధంగా మారింది. చత్తీస్‌గఢ్ లోని దంతెవాడ బీజాపూర్ జిల్లా సరిహద్దులో ని గీధం పోలీస్ స్టేషన్ పరిధిలోని గిర్సా పర నెల్గోడ బొడ్గా ఇకేలి గ్రామాల సరిహద్దు ప్రాంతాలలో నక్సల్స్ ఉణికిని కనిపెట్టిన నిఘా వర్గాల సూచనలతో దంతెవాడ డిఆర్జీ బస్తర్ ఫైటర్స్ నక్సల్స్ కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టంది. ఈక్రమంలో మంగళవారం ఉదయం మావోల స్థావ రాన్ని గుర్తించి కాల్పులు జరిపారు.ఈ కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు సారయ్య ఆలియాస్ సుధీర్ సుధాకర్ (మురళీ) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.ఇతని తలపై చత్తీస్‌ఘడ్‌లో 25 లక్షల రివార్డు ఉంది. ఏకే 47ఆయుధం కలిగిఉన్నాడు ఇతని స్వస్థలం తెలంగాణా రాష్ట్రం వరంగల్ వాసిగా గుర్తించారు. మరో ఇద్దరు ఎస్ ఎస్ జడ్ సిఎం కమిటీ సభ్యులు మన్ను బర్సా పండరు అటరా ఇరువురిపై 4 లక్షల రివార్డు కలిగి ఉన్నారని బస్తర్ రేంజి ఐజీ పి.సుందర్ రాజ్ దంతెవాడ డిఐజీ కమలోచన్ కశ్యప్ తెలిపారు.ఈ ఎన్ కౌంటర్ అనంతరం వారు మాట్లాడుతూ మావోయిస్టుల పై నిషేధం కొనసాగుతుందని మావోయిస్టు కార్యకలపాలను అణిచివేసేందుకు భద్రతా బలగాలు చురుగ్గా పనిచేసిస్తున్నాయి. 83రోజుల వ్యవధిలో జరిగిన వివిధ ఎన్ కౌంటర్లలో ఇప్పటివరకు 100 మంది మావోయిస్టులు >>2

# వచ్చే నెల 'మన మిత్ర'

### వాట్సప్ గవర్నెన్స్ వాడకంపై అవగాహన కార్యక్రమం

### ప్రస్తుతం 210 సేవలకు వర్తింపు

### మరో 15 రోజుల్లో 350 సేవలు

### డిజిటల్ సర్టిఫికెట్లు కూడా ఇస్తాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగం, వాడకంపైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం కోసం ఏప్రిల్ నెలలో ప్రతి ఇంటికీ మనమిత్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటంనేని తెలిపారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరికి మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన కల్పిస్తారని, అలాగే ఆ ఇంట్లో ఉన్నవారందరి స్మార్ట్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009 సేవ్‌చేసి, దాని ద్వారా ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న సేవలు ఎలా పొందాలి అనే దానిపైన అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ అమలు గురించి వివరించారు. పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ సేవల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కేవలం తమ స్మార్ట్ ఫోనులో ఉన్న వాట్సాప్ ద్వారానే సులభంగా పొందే అవకాశం కల్పించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదని కోరారు. 9552300009కి ప్రచారం కల్పించండిమనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ నంబరు 9552300009కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృతస్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలా వాడాలి, ఎలా ఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు.జిల్లాల్లో దీనిపైన ఒక నిరంతర శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరారు. ఇదే సందర్భంలో ప్రభుత్వ శాఖలు కూడా తాము వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందించే సేవల్లో ఖచ్చితత్వం పాటించాల న్నారు. వర్క్ ఫ్రం హోం సర్వేకార్యక్రమం కూడా దాదాపుగా పూర్తి అయిందన్నారు. ఈసర్వేలో ఏఏ విద్యార్హతలు ఉన్నాయనేది వర్గీకరించి దాని ప్రకారం వారికున్న నైపుణ్యాల స్థాయి ఆధారంగా వారికి శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహి తతతతస్తామని తెలిపారు. జిల్లాల్లో నిర్మిస్తున్న ఆర్టీజీ భవనాల పరిరక్షణకు కూడా కలెక్టర్లు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

### పేదలకు న్యాయమే

# ప్రభుత్వ లక్ష్యం

### ఫ్రీహోల్డ్ భూములపై ప్రత్యేక డ్రైవ్: జిల్లాల్లో ప్రత్యేకంగా రియల్ ఎస్టేట్ కమిటీల ఏర్పాటు : మంత్రి సత్యప్రసాద్



**విజయవాడ, మార్చి25, ప్రభాతవార్తప్రతి నిధి:** రాష్ట్రంలో ప్రైవేటు భూమి లేవీ కూడా 22ఏలో ఉండకూడదనేదే ప్రభుత్వ ఆశయమని, ఆ దిశగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. ప్రజలకు భూమి అనేది సెంటిమెంటుతో కూడుకున్న వ్యవ హారమని, పేదలకైతే అది ఒక భరోసా, క్షేత్రస్థాయిలో ప్రజలు తమ భూములకు సంబంధించి వివాదాలు లేకుండా హాయిగా ఉండాలని చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల భూ వివాదాల పరిష్కారానికి జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. సచివాలయంలో మంగళవారం ప్రారంభమైన 3వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు మేలు చేయాలనే ఒక ధృడసంకల్పంతో పనిచేస్తున్నారని, జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రజలు, ప్రభుత్వానికి మధ్య అను సంధాన కర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం ఏర్పడిన ఈ తొమ్మిది నెలల కాలంలో రెవెన్యూ శాఖలో పలు సంస్కరణలు చేపట్టామన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి చట్టం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయడంతో పాటు, ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టాన్ని, ఆర్ ఓ ఆర్ చట్టాలను తీసుకొచ్చామని తెలిపారు. ఆర్ ఓ ఆర్ చట్టాన్ని సవరించి అప్పీల్ అధికారాన్ని డీ ఆర్వో ల నుండి ఆర్డీవోలకు మార్చాం. దీంతో భూ యజమానులకు త్వరగా వారి అప్పీళ్లు పరిష్కారామవుతాయని తెలిపారు. ప్రైవేటు భూములు ఎట్టిపరిస్థితిలోనూ 22ఏ వివాదాల్లో ఉండకూడదన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. చాలా మందికి తమ భూమి ఎందుకు 22ఏ వివాదంలో ఉందో కూడా తెలీదన్నారు. జిల్లా కలెక్టర్లు కూడా జిల్లాల్లో భూ వివాదాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలన్నాన్నారు. రెవెన్యూ శాఖలో భూ వివాదాలకు సంబంధించి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు, అర్జీలను అన్నిటిని పరిష్కరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.700 కోట్లు దుర్వినియోగం చేసి సర్వే రాళ్లపై బొమ్మలు వేసుకుంటే ఇప్పుడు వాటిని తొలగిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఎంతోమంది ముందుకు వస్తున్నారని, అయితే క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఫ్రీ హోల్డ్ భూములు ఎలాంటి వివాదాలు లేకుండా చూసుకోవాలన్నారు. వివాదాలుంటే పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపించే ప్రమాదముంటుందన్నారు. దీనికోసం జిల్లాల్లో ప్రత్యేకించి ఒక రియల్ ఎస్టేట్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లా, రెవెన్యూ, మున్సిపాల్టీ, పంచాయతీ, పట్టణాభివృద్ధి సంస్థలు, బ్యాంకర్లు అందరూ ఈ కమిటీలో సభ్యులుగా ఉండేలా చూడాలన్నారు. ఈ కమిటీ ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒకసారి సమావేశమై ఆయా జిల్లాల్లో ప్రభుత్వ భూములకు సంబంధించి ఉన్న వివాదాలు పరిష్కరించాలని కోరారు.

## త్వరలోనే ఓపెన్, తెలుగు వర్సిటీలు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. వీటి ఏర్పాటుపై త్వరలోనే ఉన్నత స్థాయి సమావేశ నిర్వహించి తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ముఖ్యమంత్రికి ప్రొఫెసర్ మధుమూర్తి ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు ఓపెన్ యూనివర్సిటీలలో పనిచేసే సిబ్బంది జీతాల సమస్యను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడం, యువతకు ఉపాధి కల్పించే కొత్త కోర్సులను ప్రవేశ పెట్టడం వైపు దృష్టి సారించాలని ఉన్నత విద్యా మండల చైర్మన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో కలిసి విద్యారంగాన్ని ఉపాధి అవకాశాల దిశగా ఎలా తీర్చిదిద్దాలో తగిన సూచనలు, సలహాల కోసం విస్తృత స్థాయి సమావేశాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. దీనికి తగిన విధంగా సిలబస్సు రూపొందించి నిరుద్యోగ సమస్యను నివారించడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధుమూర్తికి ముఖ్యమంత్రి ఆదేశించారు.

వార్త

జీవితం ఒక పాఠశాల వంటిది. ఇక్కడ ప్రతి బాధ, ప్రతి హృదయం విదారకత మనకు అమూల్యమైన పాఠాన్ని నేర్పుతుంది.

-స్వామి వివేకానంద

# మాటల్లోనే మహిళా భద్రత!

ఎన్ని చట్టాల చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎన్నిసార్లు ఎందరు నేతలు హెచ్చరించినా మహిళలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వికృతరూపం దాలుస్తున్నాయి. చట్టాలన్నా, అధికారులన్నా పాలకులన్నా ఏమాత్రం భయభక్తులు లేకుండాపోతున్నాయి. సాంకేతికంగా అభివృద్ధిచెంది విజ్ఞానం ఆర్జించే కొద్దీ ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యతాసంస్కారాలు పెంపొందాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా పయనిస్తున్నామనిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఎమ్ ఎమ్‌టిఎస్ రైలులో ఒక యువతిపై అత్యాచారానికి యత్నించిన సంఘటన దిగ్భ్రాంతి కలిగిస్తున్నది. ఆగంతకుడి బారి నుంచి తప్పించుకునే ప్రయత్నంలో వేగంగా వెళుతున్న రైలు నుంచి బాధితురాలు కిందికి దూకడంతో తీవ్రంగా గాయపడింది. రక్తసిక్తమైన ఆ అమాయకురాలిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చావుబతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్నది. ఇరవైమూడేళ్ల ఆ యువతి ఒక ఉమెన్స్ హాస్టల్‌లో ఉంటూ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. మొన్న శనివారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలోనే సికింద్రాబాద్‌కు వచ్చి తన మొబైల్ ఫోన్‌ను రిపేర్ చేయించుకొని తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తెల్లాపూర్ మేడ్చేల్ ఎమ్ ఎమ్‌టిఎస్ రైలు ఎక్కింది. ఆమె ఎక్కిన లేడీస్ కోచ్‌లో ఉన్న మహిళలు రాత్రి ఎనిమిది గంటల సమయంలో అల్వాల్ స్టేషన్‌లో దిగిపోవడంతో ఆ బోగీలో బాధితురాలు ఒక్కరే మిగిలిపోయింది. అది గమనించినఆగంతకుడు బోగిలోకి ప్రవేశించి బాధితురాలిపై అఘాయిత్యం చేయబోయాడు. తన శక్తిమేరకు అడ్డుకొని భయాందోళనకు గురై పరిస్థితి చేయిదాటుతుందని గ్రహించిన ఆ యువతి కొంపల్లి రైల్వేబ్రిడ్జి సమీపంలో నడుస్తున్న రైలు నుంచి కిందికి దూకింది. తీవ్ర గాయాలపాలై ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని గుర్తించిన స్థానికులు అంబులెన్సులో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఇటీవల కాలంలో మహిళలపై అఘాయిత్యాలు అంతకంతకు పెరుగుతున్నాయి. మరోపక్క మహిళల రక్షణ కోసం చట్టాల మీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా కేసులు నమోదు చేసి నేరస్తులను జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. వాస్తవంగా ఢిల్లీలో నిర్భయపై ప్రైవేట్ బస్సులో జరిగిన అత్యాచార సంఘటన ఒక్క భారత్‌లోనే కాదు అప్పట్లో యావత్ ప్రపంచాన్ని కుదిపేసింది. స్వచ్ఛందంగా పార్టీలకు అతీతంగా యువత ముందుకు వచ్చి ఆందోళనలు, నిరసనల కార్యక్రమాలు చేపట్టడంతో దిగి వచ్చిన ప్రభుత్వం చర్యలకు శ్రీకారం చుట్టింది. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతంకాకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించారు. ఆ చట్టానికి 'నిర్భయ' చట్టంగా నామకరణం చేశారు. నేరం రుజువు అయితే జీవితకాలంపాటు నేర తీవ్రతను బట్టి మరణశిక్ష విధించే విధంగా చట్టానికి పదునుపెట్టారు. ఈ చట్టాన్ని అమలు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీంతో కొంతమేరకు మహిళలపై నేరాలు తగ్గుతాయని ఆశించారు. కానీ ఆ తర్వాత కూడా ఏ మాత్రం తగ్గలేదు కదా అంతకంతకు పెరిగిపోతున్నాయి. మాతృమూర్తిగా అర్థాంగిగా, సోదరిగా, కన్నకూతురిగా, సమున్నత గౌరవ మర్యాద, మన్ననలు అందుకోవలసిన మహిళలపై హింస పెరిగిపోవడం దురదృష్టకరం. బాలికలపై లైంగిక హింస, వేధింపులు, అత్యాచారాలు, సైబర్ నేరాలు లాంటి దాష్టీకాలు ఎన్నో జరుగుతున్నాయి. ఆ వేధింపులను భరించలేక, మరో దారిలేక దేశవ్యాప్తంగా యేటా వేలాదిమంది బాలికలు, మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకొకపక్క ఎన్నోనేరాలు వెలుగు చూడడానికి కూడా నోచుకోవడం లేదు. అందుకు రకరకాల కారణాలున్నాయి. పోలీసు స్టేషన్‌లో నమోదవుతున్న కేసుల్లో కూడా అధికశాతం న్యాయస్థానాల్లో వీగిపోతున్నాయి. మరికొన్ని ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇక యావత్ దేశాన్ని నిర్ఘాంతపరిచిన కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార సంఘటన. ఆనాడు ఉలిక్కిపరిచింది. ఆందోళనలు కూడా జరిగాయి. చివరకు న్యాయస్థానం ఆదేశం మేరకు సిబిఐ కూడా విచారణ చేపట్టింది. ఇక ప్రేమించడం లేదని కోపంతో యువతులను దారుణంగా హత్యచేస్తున్న సంఘటనలు ఇటీవల పెరిగిపోతున్నాయి. మొన్న ఆంధ్రప్రదేశ్‌లో తల్లీకూతురు ఇద్దరిని ఒక కామాంధుడు పొట్టన పెట్టుకున్నాడు. చాలా సంఘటనల్లో నేరస్తులు అంతోఇంతో చదువుకున్నవారే. విద్యావంతులే ఈ దారుణాలకు పాల్పడుతున్నారు. జరుగుతున్న సంఘటనలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. సంఘటనలు జరిగినప్పుడల్లా ఖండించడం పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు చెప్తూనే ఉన్నారు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు జరుగుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. మరొకపక్క మహిళలపై హింసకు చరమగీతం పాడాలన్న ఉద్దేశంతో ఎంతో కృషి జరుగుతున్నది. మన దేశంలోనే కాదు ఇతర దేశాలు కూడా చట్టాలు చేస్తున్నాయి. ఏదిఏమైనా మాటల్లోనే కాక మహిళా రక్షణ చేతల్లో చూపాలి. అవసరమైతే చట్టాలకు మరింత పదును పెట్టాలి. అప్పుడే నేరస్తుల్లో చట్టమన్నా, పోలీసులన్నా భయభక్తులు ఏర్పడతాయి.

మీ ఆలోచనలు సదాచారమార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని భావించండి.



తిరువళ్లువర్

ఈ ప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.



ఎల్లెన్ గ్లాస్గో

## ప్రజావాక్కు



### సెలవు దినంగా ప్రకటించాలి

మహాత్మాజ్యోతిరావు పూలేసాంఘిక దురాచారాలైన బాల్య వివాహాలు, అంటరానితనం, వివక్షలపైఅలుపెరగని పోరాటం చేశారు. సత్యశోధక సమాజాన్ని స్థాపించి ఎందరికో విద్యను అందించడంతోపాటు, సమాజాన్ని అభ్యుదయ మార్గంలో నడిపారు. రచయితగా, సంస్కరణోద్యమశీలిగా చరిత్రలో నిలిచారు. బడుగు, బలహీన, అణగారిన వర్గాల కోసం తనజీవితాన్ని పణంగాపెట్టిన మహాత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ప్రకటించాలి. తన ఇంటిలోనే తొలి మహిళా ఉపాధ్యాయుని తయారు చేసిఎందరికో ఆదర్శంగా నిలిచారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్11న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక పండుగ దినంగా, సెలవుదినంగా ప్రకటించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

### ఒత్తిడిలేనిదెవరికి?

విద్యార్థులు పరీక్షల సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని ఎలా జయించాలో ఈమధ్య ప్రముఖులు చర్చా కార్యక్రమాలు ఏర్పాటుచేస్తూ పరిష్కార మార్గాలు తెలియచేస్తున్నారు. అయితే ఈ ఒత్తిడిని ఒక్కవిద్యార్థులే కాదు. ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, మహిళలు, యువతులు, బాలికలు, రాజకీయ నాయకులు ఇంకా ఇలా ఎందరో ప్రతినిత్యంఒత్తిడితో సతమతమవుతున్నారు. కొందరు ఒత్తిడినితట్టుకుని ఎలాగోలా బతికేస్తున్నారు. చాలా మంది మద్యం, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. అయితే ఒత్తిడిని జయించడానికి ఎన్నోమార్గాలు ఉన్నాయి.

-మిథునం, హైదరాబాద్

### గురుకుల జూనియర్ కళాశాలలు

గురుకులాలలో హైస్కూల్, జూనియర్ కళాశాలలు కలిసి ఉండడం వలన పరిపాలన విధానంలో ప్రిన్సిపాల్‌లకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. క్రమశిక్షణ లోపిస్తుంది. పర్యవేక్షణసరిగ్గా ఉండడంలేదు. కొన్ని ప్రాంతాలలో ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థలలో హై స్కూల్, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఒకే చోట ఉంటున్నాయి. వేరువేరుగా ప్రిన్సిపాల్‌లను విడివిడిగా నియమించాలి. విద్యార్థులపై ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచవచ్చు. వచ్చే విద్యా సంవత్సరంనుండి ఈ విధానాన్ని ప్రారంభించాలి.

- రాపాక రవీందర్, జనగాం

### సభ్యుల పెంపుదల తేలికకాదు

పార్లమెంటు సభ్యుల పెంపుదల అంత తేలిక కాదు. జనాభా ప్రాతిపదిక ఒక పాయింట్ అయితే, జనాభా పెరుగుదల సేకరణ తరువాతే డీలిమిటేషన్ ప్రక్రియ మొదలు కావాలి. తరువాత పార్లమెంటులో అన్నిపార్టీల వారితో విస్తృతంగా చర్చ జరగాలి. అన్ని రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సమ్మతి పొందాలి. చివరకు చట్టం చేయాలి. ఈ ప్రోసెస్ చాలా శ్రమతో, కాలయాపనతో కూడినది. కేంద్రం ఈ పెంపుదల ఆలోచనను బయటపెట్టగానే తొందరపడి తమిళనాడు ముఖ్యమంత్రి హడావిడిగా బి.జె.పియేతర రాష్ట్ర ముఖ్యమంత్రులందరితో సమావేశం నిర్వహించారు. పాల్గొన్న సభ్యులందరూ కేంద్ర ప్రభుత్వం మీద విరుచుకుపడ్డారు. అందరూ ఘాటు ఘాటుగా మాట్లాడేశారు. ఆలు లేదు చూలులేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుంది ఈ అనవసరపు తొందరపాటు చర్య. అయితే ఒక్క ముఖ్య విషయం ఇక్కడ గుర్తించాలి. కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి కావలసినంత మోజారిటీఉందికదాని రాష్ట్రాల అభిప్రాయాలను విస్మరిస్తే పరిస్థితులు విషమంగా పరిణమిస్తాయి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### మత రాజకీయాలు

తమ వద్దకు వచ్చే రోగులని ఆరోగ్యవంతులని చేసి పంపాలని వైద్యులు అనుకుంటారు. అలానే విద్యను బోధించే గురువులు, బట్టలుకుట్టే దర్జీలుతమ వృత్తిధర్మాలనునెరవేర్చాలని చూస్తారు. అవసరార్థం తమ వద్దకు వచ్చిన వారి కులం, మతం తెలుసుకునే ప్రయత్నంచేయరు. ఎవరికైనా తమసేవలను అందించడానికి సిద్ధం అంటారు. కళాకారులకి కూడా కులమతాల పట్టింపులుండవు. తామున్న రంగాలకు న్యాయం చేయాలని చూస్తారు. మనదేశంలో స్థిరపడి కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేసిన విదేశీయులు ఎందరో ఉన్నారు. అయితే ఈ మధ్య కొందరు కుల మతాలను తరచు ప్రస్తావిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### రిజర్వేషన్ గడువు పెంచాలి

రైల్వే రిజర్వేషన్ ఇంతకుముందు మూడు నెలల ముందు చేసుకునే సౌకర్యంఉండేది. కానిఇప్పుడు రెండునెలలకు కుదించారు. జనప్రయాణరద్దీదృష్ట్యా మళ్లీ90రోజులు పెడితే బాగుంటుంది. మామూలు ప్రయాణాలు కాకుండా తిరుమల సేవా, దర్శన టిక్కెట్లు, రైలు టిక్కెట్ల సమన్వయం కాకుండా ఉంది. దీనివలన90రోజుల ముందే రిజర్వేషన్ సౌకర్యంగా ఉంటుంది.

-తిరుమల దేవి, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మావోయిస్టుల నియంత్రణలో పోలీసు పాత్ర

**ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు.**



రావులపాటి సీతారాంరావు

గడిచిన రెండుమూడు సంవత్సరాలలో మావోయిస్టుల ప్రతి ఘటనతోపాటు వారి అణచివేతను కూడా ప్రభుత్వాలు క్రమపద్ధతిలో చేస్తుండటం అందరూ గమనిస్తూనే ఉన్నారు. మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలు క్రమేపీ ప్రభుత్వాల సంక్షేమ కార్యక్రమాల వల్లనో, మావోయిస్టు విధానాలపట్ల ఆకర్షణ లేకపోవడం వల్లనో బాగా తగ్గిపోయాయి. ఎక్కువ మంది మిలిటెంట్లు, మావోయిస్టులు, అడవులలో అనారోగ్యం పాలిటబడి, వయసు పైబడటం వల్ల ప్రభుత్వాలకు లొంగిపోతున్నారు. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు. అయితే అసలు సిసలైన పరిష్కారాన్ని అటు మావోయిస్టులూ, ఇటు ప్రభుత్వాలు పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల ఇంకా ఈ సమస్య అప్పుడప్పుడూ తలెత్తుతూనే ఉన్నది. మిలటరీ పరిష్కారం అంటే ప్రభుత్వ అణచివేత ధోరణి. అదే విధంగా మావోయిస్టుల బుల్లెట్ సిద్ధాంతం ఈ మారిన కాలంలో, కాలం చెల్లిన సొల్యూషన్లుగానే పరిగణించాలి. విద్యార్థులు, యువత ఇది వరకటి మాదిరి ఈ ఉద్యమ ధోరణికి ఆకర్షితులు కాకపోవడం వల్ల మావోయిస్టుల సంఖ్య క్రమేపీ గణనీయంగా తగ్గిపోతున్నది. యువతకు ఉద్యోగాలు దేశంలో కాకపోయినా ఇతర దేశాలలో ఎక్కువ సంఖ్యలో లభిస్తుండటంతో అటు వైపు దారిమళ్లించారు. ట్రైబల్ ప్రాంతాలలో కూడా యువకులకు విద్యాబుద్ధులు అమరటంతో, మావోయిస్టుల ప్రభావానికి లోనుగాకుండా పట్టణాలకు దారి పట్టి మెరుగైన జీవన విధానాలను వెతుక్కుంటున్నారు. అర్బన్ ఏరియాస్‌లోకూడా మావోయిస్టుల స్లీపర్ సెల్స్ బాగా తగ్గిపోవడం వల్ల వారు పట్టణాలలో బలహీనపడ్డారు. పౌరహక్కుల సంఘాలు కూడా ప్రస్తుత పరిస్థితులలో అచేతనావస్థలో ఉన్నాయి. ఇన్ని పరిణామాల మధ్య కేంద్రప్రభుత్వం దృఢవైఖరి వల్ల మావోయిస్టులు నిశ్శేష్టులవటంతో ఉద్యమం నీరుకారే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్యబస్తర్, చత్తీస్‌ఘడ్‌లో జరిగిన రెండు ఆపరేషన్లలో దాదాపు 30 మంది మావోయిస్టులు హతమయ్యారు. దీనితో దాదాపు 100మందికి వారి హతుల సంఖ్య పెరిగింది. దాదాపు 20 సంవత్సరాలపైబడి కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టులు చేస్తున్న ఉద్యమాన్ని ప్రస్తుతం సంకట పరిస్థితిలోకి ప్రభుత్వాలు నెట్టి వేశాయి. మళ్లీ వారు తలెత్తే పరిస్థితి, ఈ ఛాలెంజిని అధిగమించే పరిస్థితి రానున్న కాలంలో ఉంటుందా అన్నది అనుమానాస్పదంగానే మారింది. నిజానికి 2000 సంవత్సరం అటూ ఇటుగా మావోయిస్టుల పోరాటం ఎప్పుడైతే ప్రభావిత రాష్ట్రాల ప్రభుత్వాలతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా దేశ భద్రతకు, సామాన్యుల రక్షణకు ఛాలెంజీగా పరిగణించి దిద్దుబాటు చర్యలు ముఖ్యంగా పోలీసులు క్రమపద్ధతిలో శిక్షణ పొంది (ఉదాహరణకు అవిభక్త ఎ.పిలో గ్రేహౌండ్స్ నిర్మాణం, శిక్షణ) ఎదురుదాడితోపాటు, వారి ఆనుపానులు కనుక్కోవటమేగాకుండా వారికి సహాయపడే మిలిటెంట్లుస్లీపర్ సెల్స్‌తో సహా ఏరివేత కార్యక్రమం, ఎన్‌కౌంటర్లు తలపెట్టారో, మావోయిస్టులు కేవలం చత్తీస్‌ఘడ్ లాంటి ప్రాంతాలకే, వారి ఉనికి కోసం పరిమితమయ్యారు. అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వాలు మార్పులకు లోనయినా, నక్సలైట్లుగా



పిలవబడే మావోయిస్టులను నియంత్రించటంలో వెనుకడుగు వేయలేదు. చర్చల పేరిట అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమం ఒకవిధంగా మావోయిస్టుల నాయకత్వాన్ని బలంగా దెబ్బతీసింది. తెలుగు రాష్ట్రాలలోని పోలీసులు ప్రాణలు పోగొట్టుకోటానికి కూడా సిద్ధపడి రాష్ట్రాల భద్రతను కాపాడటం నిజంగా హర్షణీయం. అందుకే ఈ రాష్ట్రాలలో మావోయిస్టులు దాదాపు కనుమరుగయ్యారు. హింస ద్వారా, బుల్లెట్ ద్వారా రాజ్యాధికారం పొందాలనే కమ్యూనిస్టు మావోయిస్టుల భావజాలానికి కాలం చెల్లిందని, భారతదేశంలో ప్రజాస్వామ్య పాలనను హెచ్చుమందిప్రజలు ఆమోదించారన్న నగ్నసత్యాన్ని వారు కాదనలేని తప్పని పరిస్థితి. అడవి ప్రాంతాలలో ట్రైబల్స్ నివసించే ప్రాంతాలలో చదువులేని అమాయక ప్రజానీకాన్ని ముఖ్యంగా యువతను మిలిటెంట్లుగా మార్చి, బలం ఉన్నట్లు ప్రజామోదం పొందాలనుకోవటం, ఇప్పటి పరిస్థితుల్లో ప్రజానీకానికి ఆమోదయోగ్యం కాదు. కొలంబియాలోని రివెల్యూషనరీ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ (ఎఫ్.ఎ.ఆర్.సి), నేపాల్‌లోని మావోయిస్టులు అనుభవం వల్ల ఈ పద్ధతికి స్వస్తిచెప్పారు. అందువలనే మావోయిస్టులు మనదేశంలో కూడా వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకొని జనజీవనంలో భాగమై ట్రైబల్ ప్రజల బాగోగులు చూడ ప్రయత్నిస్తే ఎవరూ కాదనలేరు. కేవలం బలప్రయోగం ద్వారానే వారు మూఢనమ్మకాలతో వారి భావజాలం ద్వారా ఫలితాలు రాబట్టాలంటే సాధ్యం కాని పరిస్థితులలో భారతదేశమే కాదూ మిగతా ప్రభావిత దేశాలు కూడా ఉన్నాయి. అయితే మనదేశంలోని ప్రభుత్వాలు కూడా బలప్రయోగం ద్వారా కాకుండా సామరస్య ధోరణిలో ప్రజలు శాంతియుత పద్ధతులతో, ప్రజాస్వామ్య పరిధిలో సంక్షేమంతోపాటు, అభివృద్ధి అందరికీ సాధించటం సాధ్యమే అన్నది చేతల ద్వారా నిరూపించటం ఒకలక్ష్యంగా పెట్టుకోవాలి. ఏపనికైనా జనామోదం అవసరం. అది సాధించుకోవాలి. అలాకాకుండా కేవలం మిలటరీ పద్ధతులు అవలంబిస్తే మావోయిస్టులు, వారి సిద్ధాంతాలకు ఊపిరి పోసినట్లవుతుంది. ఆ ఎరుకతో రాష్ట్రాలలోని పాలకులు, కేంద్రంలో అధికారంలో ఉన్నవారు, ప్రజాహిత పాలన సాగిస్తే మావోయిస్టులకు ఉనికే ఉండదు. లొంగిపోతున్న మావోయిస్టులు గత చరిత్రను మర్చిపోయి జనసామాన్యంలో కలిసిపోయే విధంగా పరిస్థితులూ, సౌకర్యాలను కల్పించాలి. సాల్వాజుడుం కాంపెయిన్ అనుభవం ఇంకా ప్రభుత్వంమీద పడ్డ ఆరోపణను తొలగించలేకపోతున్నది. ఎన్‌కౌంటర్లలో క్రాస్‌ఫైర్‌లో చాలా మంది అమాయక ట్రైబల్స్ మిలిటెంట్లుగా భావించబడి, బలైపోయారన్న అపవాదును ప్రభుత్వాలు మూటగట్టుకోకూడదు. త్వరితగతిన మావోయిస్టుల ప్రభావిత అడవి ప్రాంతాలలో, రవాణా సౌకర్యంతోపాటు, విద్యా వైద్యశాలలు నిర్మించాలి. కొన్నిచోట్ల తిరుగుబాట్లు ఎదుర్కోవాల్సి వచ్చినా, తలపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, అణిచివేత బదులు, అభివృద్ధి పథంలో ప్రయోజనాలను ప్రభుత్వం తరపున చేపట్టే కార్యక్రమాలను ముందుండి అందచేయడం వలనే! ప్రజారక్షకుడిగా పోలీసును ప్రజలు గుర్తించిన నాడు ఎలాంటి ఉద్యమాలైనా చరిత్ర గమనంలో విఫలమైనవిగా కలిసిపోక తప్పదు. పోలీసుల పాత్ర సైద్ధాంతిక దృక్పథంతో పనిచేసే వారి పట్లముఖ్యంగా ఎన్నుకున్న విధానాలు విభిన్నంగా కనపడినా, ప్రజలకోసం చేసేవిగా కనపడినప్పుడు మరో విధంగా ఉండకతప్పదు. బలప్రయోగం లొంగుబాటు చర్యలు వారిపట్ల పనికిరావు. మారిన కాలంలో పోలీసులు కేవలం అణచివేతకే ఉన్నారన్న ముద్రను తొలగించుకోక తప్పదు. పోలీసు, రక్షణకోసం ప్రజాహితం కోసం సహాయకంగా ఉండటంతోపాటు చట్టాన్ని అధిగమించే వారిని నియంత్రించడానికి ఉన్నాడన్న పేరును తెచ్చుకోవాలి. అప్పుడే ప్రజలకు పోలీసు దగ్గరవుతాడు. ●

# వాతావరణ హెచ్చరికలపై అవగాహన అవసరం


కింజరాపు అమరావతి

రెండువేల ఇరవైనాలుగు సంవత్సరం అత్యంత వేడి సంవత్సరం అని డబ్ల్యుఎంఒ ఇటీవల నిర్ధారించింది. సంక్లిష్ట పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం, అంచనా వేయడం కోసం ప్రభావవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణ హెచ్చరిక కేంద్రాల ఖచ్చితమైన వాతావరణ సూచన, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ప్రజలను అప్రమత్తం చేస్తాయి. ఇది వారి జీవనోపాధి అల్లకల్లోలం కాకుండా కాపాడుతుంది. మానవ ప్రేరిత వాతావరణ మార్పు మరింత తీవ్రమైన వాతావరణ పరిస్థితులకు దారితీస్తున్నందున, ప్రభావవంతమైన బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల అవసరం గతంలో కంటే చాలా ముఖ్యమైనది. రాబోయే తుఫానులు, వరదలు లేదా కరువుల గురించి ప్రజలను హెచ్చరించే, సహాయక చర్యలను అందించే వ్యవస్థలు విలాసవంతమైనవి కావు. కానీ జీవితాలను రక్షించే, ఆర్థిక నష్టాలను తగ్గించే, పెట్టుబడిపై దాదాపు పది రెట్లు రాబడిని అందించే ఖర్చుతో కూడుకున్న సాధనాలు. ముందస్తు హెచ్చరికల వలన ఈ సమస్యలను పూర్తిగా పరిష్కరించలేకపోయినా చాలా వరకూ నష్టాన్ని నివారించవచ్చు. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఇప్పటికే మరణాల సంఖ్యను తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రమాదకర వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల వల్ల కలిగే నష్టాలను తగ్గించాయి. వాతావరణ ప్రమాదాలు పెరుగుతున్న కొద్దీ వీటి ఆవశ్యకత పెరుగుతూనే ఉంది. అయితే అత్యాధునిక సాంకేతికతతో ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు ఏర్పాటు చేయాలంటే ప్రపంచంలో కొన్ని దేశాలకు మాత్రమే సాధ్యం అవుతుంది. అల్ప ఆదాయ దేశాలు ఈ వ్యవస్థలు నిర్మించుకోలేవు. ఇది ప్రపంచ దేశాల మధ్య అంతరాలను సృష్టిస్తుంది. కానీ అన్ని దేశాల ప్రజల ప్రాణాలను కాపాడటం, జీవనోపాధిని రక్షించడం, సమాజ స్థితిస్థాపకతను బలోపేతం చేయడం లాంటివి అన్నిదేశాల ఉమ్మడిబాధ్యత. దీనికొరకై ఈ అంతరాలను తగ్గించడం లేదా మూసివేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అందువలన ఏడాది ఇతివృత్తంగా "ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి మూసివేయడం"గా తీసుకోవడం జరిగింది. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను పెంపొందించడంలో ప్రపంచ సహకార ప్రాముఖ్యతను ఈ థీమ్ నొక్కి చెబుతుంది. ముందస్తు హెచ్చరిక అంతరాన్ని కలిసి తగ్గించడం ద్వారా, మనం సురక్షితమైన, మరింత స్థితిస్థాపకంగా ఉండే ప్రపంచాన్ని నిర్మించగలము. బహుళ ప్రమాద ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ప్రపంచ స్థితి ( గ్లోబల్ స్టేటస్ ఆఫ్ మల్టీ హజార్డ్ ఎర్లీ వార్నింగ్ సిస్టమ్స్ ఎంహెచ్ఇడబ్ల్యుఎస్) 2024 నివేదిక ప్రకారం 2015 నుండి ప్రపంచం అత్యధిక స్థాయిలో ముందస్తు హెచ్చరిక కవరేజీని నివేదించింది. తక్కువ సమగ్రమైన ఎంహెచ్ఇడబ్ల్యుఎస్ ఉన్న దేశాలు విపత్తు సంబంధిత మరణాల నిష్పత్తిని కలిగి ఉన్నాయని, ఇది గణనీయమైన నుండి సమగ్ర కవరేజ్ ఉన్న దేశాల కంటే దాదాపు ఆరు రెట్లు ఎక్కువగా ఉందని, దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ విపత్తు ప్రభావిత వ్యక్తులను కలిగి ఉన్నాయని నివేదించింది. 2024నాటికి 108 దేశాలు బహుళ ప్రమాదముందస్తు హెచ్చరిక వ్యవస్థలకు కొంత సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపాయి. ఇది 2015లో 52 దేశాల కంటే రెట్టింపు కంటే ఎక్కువ. అందరికీ ముందస్తు హెచ్చరికలు అనేది 2027 చివరి నాటికి ప్రజల్ ప్రాణాలను రక్షించే ముందస్తు హెచ్చరిక వ్యవస్థల ద్వారా భూమిపై ఉన్న ప్రతి ఒక్కరినీ ప్రమాదకరమైన వాతావరణం, నీరు లేదా వాతావరణ సంఘటనల నుండి రక్షించేలా చేయాలని అంతర్జాతీయ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందరికీ ముందస్తు హెచ్చరికల వ్యవస్థ అందుబాటులోనికి తేవడానికి నాలుగు విషయాలు ప్రధానమైనవి. అవి ఒకటి విపత్తు ప్రమాద పరిజ్ఞానం కలిగి ఉండాలి. రెండు ప్రమాదాల గుర్తింపు, పరిశీలనలు, పర్యవేక్షణ, విశ్లేషణ అంచనా వేయగలగాలి. మూడు హెచ్చరిక సమాచారాన్ని వ్యాప్తి చేయగలగాలి. నాలుగు ప్రతిస్పందించడానికి సంసిద్ధత కలిగి ఉండాలి. అయితే అంచనా సామర్థ్యాలు గణనీయంగా అభివృద్ధి చెందినప్పటికీ, పరిశీలన నెట్‌వర్క్‌లు, అంచనా ఖచ్చితత్వం, అధికనాణ్యత వాతావరణ, జలసంబంధమైన డేటాను పొందడంలో అంతరాలు అలాగే ఉన్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో జాతీయ వాతావరణ జల సంబంధమైన సేవలను బలోపేతం చేయడం వాతావరణ అనుకూలతకు మాత్రమే కాదు, ఇది ప్రపంచ స్థితిస్థాపకత, భద్రత ఆర్థిక స్థిరత్వానికి కూడా అవసరం. అన్ని దేశాలలో వాతావరణ సంబంధిత ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలకు స్థితిస్థాపకత, అనుకూల సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వాతావరణ మార్పు చర్యలను జాతీయ విధానాలు, వ్యూహాలు, ప్రణాళికలలో సమగ్రపరచడం, వాతావరణ మార్పుల తగ్గింపు, అనుసరణ, ప్రభావ తగ్గింపు ముందస్తు హెచ్చరికపై విద్య, అవగాహన పెంచడం, మానవ సంస్థాగత సామర్థ్యాన్ని మెరుగుపరచడం చేయాలనియుయన్ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో పదమూడవది తెలుపుతుంది. 2030 కల్లా ఇవి సాధించాల్సిన అవసరం ప్రపంచ దేశాల అన్నింటి మీద ఉంది. ●

# నేటితరానికి ధర్మబిక్షం స్ఫూర్తికావాలి

బొమ్మగాని నాగభూషణం

ఒక పార్టీ బిఫారమ్స్ గెలిచిన ప్రజాప్రతినిధి రేపు ఏ పార్టీలో ఉంటాడో తెలియని రోజులు, అధికారంలో ఉంటే ఒక రకంగా అధికారం కోల్పోతే మరో రకం మాట్లాడే నేతలే మనకు నిత్యం దర్శనమిస్తుంటారు. నేటి రాజకీయ వ్యవస్థ కప్పలతక్కెడ రాజకీయాలతో కుప్పకూలిపోతున్న దశలో నిజాయితీ. రాజకీయాలకు ప్రతినిధులుగా ఉన్న త్యాగధనులు ఎవరైనా ఉన్నారంటే వారే ధర్మబిక్షం. ప్రజాప్రతి నిధులుగా కొనసాగిన నాటితరం నేతల జీవిత చరిత్రలను నేటి తరానికి తెలియజెయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అటువంటి త్యాగమూర్తులలో ఒకరైన ధర్మబిక్షం 14వ వర్ధంతి సందర్భంగా స్మరించుకుందాం. 1930లోనే సూర్యాపేట మిడిల్ స్కూల్ విద్యార్థిగా బిక్షం అనే ఒక సామాన్య గీతకార్మిక కుటుంబం నుంచి వచ్చిన బొమ్మ గాని గోపమ్మ, ముత్తి లింగయ్య దంపతుల కుమారుడు నిజామ్ నవాబు జన్మదినోత్సవాలను పాఠశాలలో జరుపుటకు హెడ్మాష్టర్ ఖరీముల్లా ఖాన్ ఇచ్చిన ఫర్మానాను ధిక్కరించడమే కాదు నిరసనతో బహిష్కరించి సంస్థానంలో సంచలనానికి దారి తీసిన ఘనుడాయన. 1938లో హైదరాబాద్ ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో ఆరంభమై అగ్నికణంలా ఎగిసిన వందేమాతర ఉద్యమానికి నల్లగొండ హైస్కూలు విద్యార్థిగా నాయకత్వం వహించినందుకు బడినుండి బహిష్కరించారు. ఇలాంటి చదువులను తానే బహిష్కరిస్తున్నానంటూ తిరిగి సూర్య పేటకు చేరి ఆర్యసమాజ ఉద్యమాన్ని అందుకొన్న సమాజ సేవకుడు బిక్షం. పేదరికంతోనో దూరభారం వలననో చదువు కోలేని విద్యార్థులకోసం హైదరాబాద్ రెడ్డి హాస్టల్ స్ఫూర్తిగా సూర్యాపేటలో హాస్టల్ నెలకొల్పి పేద బడుగులకే కాదు ఉప్పునూతల పురుషోత్తమ రెడ్డి, మండడి ప్రభాకర్ రెడ్డి (సినీ యాక్టర్) వెదిరె రామ్మోహన్ రెడ్డి, కట్టా చినవెంకట్ రెడ్డి మల్లు వెంకట నర్సింహ్మారెడ్డి వంటి ఉన్నత వర్గాల వారికి హరిజన వాడలో మహాత్మాగాంధీ స్ఫూర్తితో రాత్రి వయోజన కేంద్రాలను నిర్వహించి ఎడ్ల గోపయ్య మాజీ ఎం.ఎల్.ఎ తదితరులనెందరినో అక్షరాస్యులుగా, రాజకీయ చైతన్యవంతులుగా మలిచిన విద్యావేత్త బిక్షం. ఒక చేతితో దాన మడిగి, రెండో చేతితో విద్యార్థుల విద్యకోసం ధర్మం చేసిన బిక్షం కేవలం బిక్షం కాదని అతడు ధర్మబిక్షం అని సూర్యా పేటలో బిక్షం స్థాపించిన వసతిగృహం వార్షికోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నాటి హైదరాబాద్ నగర కొత్వాల్ రాజబహదూర్ వెంకట రామిరెడ్డి ఇచ్చిన ధర్మ బిరుదుతో తల్లిదండ్రులు పెట్టిన పేరు బిక్షం కాస్తా నాట నుండి ధర్మబిక్షంగా మారింది. రష్యా విప్లవ ప్రభావాలు, దేశంలో స్వాతంత్ర పోరాటాలు అన్నింటికంటే ముఖ్యంగా రష్యా విప్లవ రచయిత మక్సింగోర్కి రచించిన నవల తాను కమ్యూనిష్టుగా మారడానికి దోహదం చేసిందంటారు ధర్మబిక్షం. నల్లగొండ జిల్లాలో తొలి కమ్యూనిష్టు సెల్లు ఏర్పాటు చేసిన ఘనత కూడా ధర్మ బిక్షానికే దక్కుతుంది. నల్లగొండ జిల్లాలో ఆయన ముద్రలేని కార్మిక, ఉద్యోగ సంఘాలు లేవు అంటే అతిశయోక్తికాదేమో,



ధర్మబిక్షం

నాగార్జునసాగర్ డ్యామ్ నిర్మాణం జాతికి గర్వ కారణమే అయితే డ్యామ్ నిర్మాణంలో పాలుపంచుకున్న కార్మికుల హక్కులు కూడా ముఖ్యమేనంటూ వారి పక్షాన సంఘంపెట్టి పోరాడిన కార్మికనేత ధర్మబిక్షం. మూడుసార్లు ఎం.ఎల్.ఏగా గెలిచిన సాదాసీదాగా ఆఫీసులకైనా. అసెంబ్లీకైనా రిక్షాపైనే ప్రయాణం చేసిన సామాన్యప్రజల ప్రతినిధి ధర్మబిక్షం మొదటిసారి పార్లమెంట్‌కు పోటీలో దిగుతూ నేను ధనవంతున్ని కాదు నన్ను గెలిపించుకోవాలంటే మిరే నాకు ఓటు వేయాలి నా ప్రచారానికి, నామినేషన్కు నోటు మిరే ఇవ్వాలి అని ఆయన ఎన్నికల ప్రచారంలో చేసిన విజ్ఞప్తికి స్పందించి అప్పటికప్పుడు ప్రజలు నామినేషన్కు సరిపడ డబ్బును విరాళం ఇచ్చారు. ఓట్లువేసి అత్యధిక మెజారిటీతో ధర్మబిక్షాన్ని గెలిపించుకున్నారు. రెండవ పర్యాయం నల్లగొండ లోక్‌సభ బరిలో 480 మంది అభ్య ర్థులు పోటీచేయగా న్యూస్ పేపరంతటి బ్యాలెట్ పత్రంలో ధర్మబిక్షం ఎన్నికల గుర్తు కంకి కొడవలిని గుర్తించి ఓటువేసి ప్రజలు ఆయనను 76వేల ఓట్ల మెజారిటితో గెలిపించారు. ఇది ధర్మబిక్షం పట్ల ప్రజల ప్రేమను చిహ్నామే కాదు భారత ఎన్నికల చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచి పోతుంది. ప్రజల కోసం తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదున్నర సంవత్సరాలు జైలు జీవితం గడుపుతూనే చెంచెల్‌గూడ జైల్ ఔరంగాబాద్ జైళ్ళలో ఒకవైపు సంస్థానంలో సాయుధ పోరాటానికి మద్దతుగా, మరోవైపు జైలులో మగ్గుతున్న రాజకీయ ఖైదీల హక్కుల కోసం పోరాటాలు చేసిన నేత బొమ్మగాని ధర్మబిక్షం, పోలీసుల టార్చర్లను చీకటి జైలు గది నిర్బంధాలను చిరునవ్వుతో భరించిన త్యాగశీలి ప్రముఖ కమ్యూనిష్టు నేత ధర్మబిక్షం, స్వాతంత్ర ఉద్యమానికి మద్దతుగా నూలు వడికి, విదేశీవస్తువుల బహిష్కరించి గ్రంథాలయోద్యమాలను నడిపిన స్వాతంత్ర పోరాట సిపాసి ధర్మబిక్షం. భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించిన రోజున కూడా ఆయన జైలు గోడల నడుమ రాజకీయ ఖైదీగా జైలు జీవితం అనుభవించారు ధర్మబిక్షం. భారత ప్రభుత్వం ఆయనను స్వాతంత్ర్య సమరయోధునిగా గుర్తించి తామ్ర పత్రంతో సన్మానించింది. ఆయన సేవలను, ఆయన ఆదర్శాలను, పార్లమెంట్ సభ్యుల బృందం కలిసినప్పుడు ప్రస్తావించిన నాటి ప్రధాని పి.వి.నర్సింహ్మారావు ధర్మబిక్షం స్వార్థమెరుగని నాయకుడు అని, ప్రజల కోసమే తప్ప తన కోసం ఏనాడు సిఫారసులు చేయమని కోరని నిస్వార్థ రాజకీయ నాయకుడని ప్రసంసించడం ఈసందర్భంగా గుర్తుచేసుకోవడం సముచితము. ధర్మబిక్షం వంటి నాయకుని స్ఫూర్తి నిరంతరం ప్రజలకు అందాలంటే ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నెలకొల్పడం, ఆయన జీవిత చరిత్రను విద్యార్థులకు పాఠ్యాంశంగా బోధించడం. వారి జయంతి, వర్ధంతులను ప్రభుత్వం నిర్వహించడం వంటి కనీస బాధ్యతలు నేటి ప్రభుత్వాలు గుర్తిస్తే సమాజానికి మేలు జరుగుతుంది. ●

## టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదలీ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ టౌన్ ప్లానింగ్ విభాగంలో ముగ్గురు అధికారుల బదిలీఅయ్యారు.విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ జీవీ జీఎస్వీ ప్రసాద్ ను టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ కార్యాలయానికి బదిలీపట్టణాల మాస్టర్ ప్లాన్ సెల్,అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలో పర్య వేక్షణ బాధ్యతలు అప్పగించారు. విజయవాడ చీఫ్ సిటీ ప్లానర్ గా సంజయ్ రత్న కుమార్ నియమించారు.జవిశాఖపట్నం కాకినాడ పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(వికెపిసిపికెఆర్ఎడిఎ)జాయింట్ డైరెక్టర్గా వి.శిల్పకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సిస్ట్రాకు మెట్రోరైల్ సిఎంపి తయారీ బాధ్యత

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రంలో విజయవాడతో పాటు రాజధాని అమరావతి, విశాఖపట్నం మెట్రోరైల్ ప్రాజెక్టులకు కాంప్రహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ తయారీకి దిల్లీకి చెందిన సిస్ట్రా ఎంవీఏ కన్సల్టింగ్ కు అనుమతిస్తూ ప్రభుత్వంఉత్తర్వులు జారీ చేసింది. తదనుగుణంగా ఆ బాధ్యతలను సిస్ట్రాకు అప్పగిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ మెట్రోరైల్ కార్పొరేషన్ ఎండీని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ ఆదేశించింది. ఈ ప్రాజెక్టులకు సీఎంపీ తయారీకి గతంలో ఇచ్చిన గడువు ముగిసింది. ఈ విషయంలో అప్పటి వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. దాంతో కేంద్ర ప్రభుత్వం మరోసారి సీఎంపీ తయారీకి అనుమతిస్తూ ఇటీవల నిధులు కేటాయించింది.

## సీమ మీదుగా బెంగళూరు - గుల్బర్గా మధ్య పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మార్చి 25,ప్రభాతవార్త** ప్రస్తుత ఉగాది,రంజాన్ పండుగల సీజన్లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ రాయలసీమ మీదుగా జిల్లాల బెంగళూరు-గుల్బర్గా-బెంగళూరుల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్లే నెంబర్ 06519ప్రత్యేక ఎక్స్ప్రెస్ ఈ నెల 28న శుక్రవారం బెంగళూరు నుండి రాత్రి 9.15గంటలకు బయలుదేరి, శనివారం ఉదయం 7.40గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో గుల్బర్గా.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ, మార్చి 25,ప్రభాత వార్తప్రతినిధి:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వానికున్న కీలక లక్ష్యమని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు. ప్రజలే ముఖ్యమనే ప్రధాన నినాదంతో సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీపుల్ ఫస్ట్ అనే నినాదంతో తమ పాలన కొనసాగిస్తున్నారు ఆ ఉద్దేశంతోనే ప్రస్తుతం మూడో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహిస్తున్నారు.పియం సూర్య ఘర్ పథకం కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 10 వేల రూఫ్ టాప్ సోలార్ విద్యుత్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ ఆశయ సాధనకు కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.అంతేగాక వివిధ ఉత్తమ విధానాలను అవలంభించడం ద్వారా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. ప్రజలకు ఆమోదయోగ్యంగా అధికారులు పనిచేయాలికలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదు..క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు.సీఎం చంద్రబాబు ఒక్కో నాయకుడి పాలన ఒక్కోలా ఉంటుంది చంద్రబాబుకొందరు అభివృద్ధి చేస్తే.. మరికొందరు నాశనం చేస్తారు. రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ప్రజలకు హామీఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన మా విధానం.సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదు.సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలి గత పాలకులు కేవలం విధ్వంసం శ్రీ కారం చుట్టడానికే జిల్లా కలెక్టర్ల సమావేశాన్ని ఒకే ఒక్కసారి నిర్వహించారు ప్రజల ఆకాంక్షలు, ఆశయాలే సాధన లక్ష్యంగా రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి కార్యాలయం పనిచేస్తున్నదని, అదే తరహాలో జిల్లా స్థాయి సిఎంఓ లుగా జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎంతో శక్తివంతంగా పనిచేయాలి ప్రజల ఆకాంక్షలు ఆశయాలు నెరవేర్చడానికి మరియు ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి అనుగుణంగా శక్తివంతమైన డెలివరీ మెకానిజంతో జిల్లా కలెక్టర్లు పని చేసేందుకు అనుగుణంగా నూతన ఫార్మాట్లను రూపొందించడం జరిగింది తదనుగుణంగా కలెక్టర్ పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు.

## కోదండరావ వాలయంలో వేడుకగా ఆలయ శుద్ధి

**తిరుమల,మార్చి 25ప్రభాత వార్త ప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కోదండ రామ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం వేదోక్తంగా ఆలయ శుద్ధి చేపట్టారు.ఉదయం 10గంటల వరకు ఆలయంలో ఆలయం. ఉప ఆలయాలు,గోడలు,పైకప్పు పూర్తిగా సుగందపరిమళ ద్రవ్యాలతో శుద్ధిచేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ రవి, సూపరింటెండెంట్ మునిశంకరన్, ప్రధాన అర్చకుడు ఆనందకుమార్ దీక్షితులు, ఆలయ ఇన్స్పెక్టర్ సురేష్ ,అర్చకులు పాల్గొని మహాయజ్ఞులా నిర్వహించారు. నేటి నుండి కోదండరామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. నేడు అంకురార్పణ, రేపు ఉదయం ధ్వజారోహణం, రాత్రికి పెద్దశేషవాహనసేవ, మార్చి 31నరాత్రి గరుడసేవ, ఏప్రిల్ 1న హనుమంతవాహనసేవ, ఏప్రిల్ 3న రథోత్సవం, 4న చక్రస్నానంతో ముగుస్తాయి.

## మల్టీప్లెక్స్లు, షాపింగ్ మాల్స్లో వాహన పార్కింగ్ రుసుములు క్రమబద్ధీకరణ

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** మల్టీప్లెక్స్లు, షాపింగ్ మాల్స్ లో వాహన పార్కింగ్ రుసుములను ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఏ సందర్భాల్లో రుసుములు వసూలు చేయాలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ఎలాంటి సందర్భంలో రుసుములు వసూలు చేయాలో నిర్దేశిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ సోమవారం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే నెల 1 నుంచి కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని పేర్కొంది. ప్రభుత్వ తాజా నిర్ణయం ప్రకారం మొదటి 30 నిమిషాల వరకు పార్కింగ్ రుసుములు పూర్తిగా ఉచితమని అర్థమవుతుంది. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్లు, మాల్లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. 30 నిమిషాల నుంచి గంట వరకు పార్కింగ్ చేసిన వ్యక్తులు మల్టీప్లెక్స్లు, మాల్లలో ఏదైనా వస్తువు కొన్నట్లుగా బిల్లులు చూపిస్తే అలాంటి వారికి రుసుములు వర్తించవు. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయవచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే వారికి ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయవచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు. కానీ రాష్ట్రంలోని మల్టీప్లెక్స్లు, మాల్లలో వాహన పార్కింగ్ రుసుములను మాత్రం ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ఇష్టానుసారంగా రుసుములు వసూలు చేయకుండా కట్టడి చేస్తూ నిర్ణయం తీసుకుంది. బిల్లులు చూపనట్లయితే అలాంటి వారి నుంచి పార్కింగ్ రుసుములు వసూలు చేయొచ్చు. గంటకుపైగా చేసిన పార్కింగ్పై వాహన చోదకులు సినిమా టికెట్, ఇతరత్రా బిల్లులు చూపినట్లయితే ఉచితం. ఆధారం చూపని వారి నుంచి రుసుములు వసూలు చేయొచ్చు. బిల్లులు/సినిమా టికెట్లు చూపని వారి నుంచి రుసుములు ఎంత వసూలు చేయాలన్న దానిపై పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పష్టత ఇవ్వలేదు.

## వైద్య మండలి పునర్ వ్యవస్థీకరణ

**విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మండలిని తాత్కాలికంగా పున్ వ్యవస్థీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. వైద్య కళాశాలల్లో బోధన రంగం నుంచి పిన్నమనేని సిద్ధార్థ కళాశాల పల్మనాలజీ ప్రొఫెసర్ డాక్టర్ గోగినేని సుజాత ,ఒంగోలు వైద్యకళాశాల పల్మనాలజిస్ట్ డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు , రిజిస్టర్ మెడికల్ ప్రాక్టిషనర్స్ కేటగిరిలో మాజీ ఏపీ ఎస్ఎంసీ వైస్ ఛైర్మన్ తిరుపతి డాక్టర్ డి.శ్రీహరిబాబు ప్రకాశంజిల్లాకు చెందిన గైనకాలజీస్ట్ డాక్టర్. స్వర్ణగీత, విజయవాడ ఐఎంఏ దయాబెటాలజీ వింగ్ ప్రెసిడెంట్ ఎస్.కేశవరావు బాబు డాక్టర్ సి.మల్లీశ్వరి ( భీమవరం)లను సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఆరుగురిలో ఒకరు ఛైర్మన్ మరొకరు వైస్ ఛైర్మన్గా వ్యవహరిస్తారని, వీరు ఐదేళ్లపాటు పదవిలో ఉంటారని పేర్కొన్నారు. వీరు కాకుండా త్వరలో ఆరోగ్య వర్సిటీ నుంచి ఇద్దరు ప్రతినిదులను మండలిలో సభ్యులుగా నియమిస్తారు.

## సేవలపై సంతృప్తి స్థాయి పెరిగేందుకు కృషి

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలపై ప్రజల్లో మరింత సంతృప్తి స్థాయి పెంచేలా జిల్లాల్లో యంత్రాంగం పనిచేయాలని ఆ దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా అన్నారు. సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన పీపుల్స్ పెర్సెప్షన్ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ గతంలోకంటే ప్రస్తుతం మెరుగైందని, అయితే అది మరింత మెరుగుపడాల్సి ఉందన్నారు. ఆర్టీసీ సేవలు, ఇసుక లభ్యత, శాంతి భద్రతలు క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ తదితర అంశాలపై ఐవీఆర్ ఎస్ సర్వే ద్వారా సేకరించిన ప్రజా సంతృప్తి స్థాయిపైన ఆయన ముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లా కలెక్టర్లందరికీ ఏఏ ప్రాంతంలో ఆయా కార్యక్రమం పూర్తి స్థాయిలో జరగలేదు, ఎక్కడ ఇంకా మెరుగు పడాల్సి ఉందనే వివరాలు అందజేస్తున్నామని, జిల్లా కలెక్టర్లు ఆయా కార్యక్రమాల అమలులో ఎక్కడ వెనుకబడి ఉన్నామో మదింపు వేసుకుని వాటిని మెరుగుపరచడానికి కృషి చేయాలని కోరారు.

## ఎసిబి వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్

**పిఠాపురం, మార్చి 25, ప్రభాత వార్త :** పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ, ఏసీబీకి చిక్కారు.పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనేవారి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంతుండగా రూరల్ ఎస్సై, అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేసారు.సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

## నేడు తాళ్లపాక అన్నమయ్య వర్ధంతి

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిపై 32వేల సంకీర్తనలు రచించి ఆలపించిన తొలి వాగ్గేయకారుదు అన్నమయ్య 522వ వర్ధంతిని బుధవారం సాయంత్రం తిరుమలలో జరుపుకుం0టున్నారు.0 శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఊరేగింపు0

## ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి మద్దతు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర కళాకారులను ప్రోత్సహించాలని పిలుపుఉండి ఎమ్మెల్యే,ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణ రాజు అమరావతి చిత్రకళ వీధికి తన మద్దతు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి కమిషన్ ఛైర్పర్సన్ తేజస్వి పొడపాటి గారితో కలిసి, ఈ గొప్ప కళా ఉత్సవాన్ని ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ అనేక కళా రూపాలకు నిలయంగా ఉంది. ఇలాంటి వేదికలు కళాకారులను ప్రోత్సహించడానికి ఎంతో అవసరం. మన కళారూపాలను జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అందరం కృషి చేయాలి." అని అన్నారు.

కళాకారులను ప్రోత్సహించడానికి తన మద్దతుగా స్వయంగా ఒక చిత్రానికి బ్రష్ స్ట్రోక్ వేసి, కళా సమాజానికి అండగా నిలిచారు.ఈ కార్యక్రమానికి మద్దతునిచ్చిన రఘురామకృష్ణ రాజు గారికి తన కృతజ్ఞతలు తెలియజేస్తూ, తేజస్వి గారు కళాకారుల సమాజాన్ని బలోపేతం చేసే ఇలాంటి ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు. కళాకారులు సంబంధిత వెబ్సైట్లో రిజిస్టర్ చేసుకొని ఈ విశిష్టమైన కళా వేడుకలో పాల్గొనవచ్చు.

## మెట్లోత్సవం పుణ్యప్రదం - వేడుకగా భజనమండళ్ల గోవిందనామ స్మరణలు

**తిరుమల,మార్చి 25ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమాచార్యప్రాజెక్టు ఆధ్వర్యంలో తాళ్ళపాక అన్నమయ్య 522వ వర్ధంతి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం వేకువజామున మెట్లోత్సవం ఆద్యాత్మిక కార్యక్రమం నిర్వ హించారు. అలిపిరి పాదాలమండపం వద్ద ఘనంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకుడు రాజగోపాలరావు మాట్లాడుతూ మెట్లోత్సవంలో పాల్గోనడం ఎంతో పుణ్యప్రదమన్నారు. పూర్వకాలంలో ఎందరో మహానుభావులు తిరుమలకు నడిచివెళ్ళి స్వామివారి కృపకు పాత్రుల య్యారని.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY(APCRDA)**
**Lenin Center, Governerpet, Vijayawada – 520002 (A.P.)**

**E Procurement Short Tender Notice**
NIT No. Lr. No: 115/MAU61-EE0LS(OTH)/4/2025-RZLE, Dt.25.03.2025
Name of Work :APCRDA-" Repair and Restoration of Dandelion Fountains Complete on Wide Median at Tadepalli Sub Control Police Station near Varadhi on NH -16"- ECV:12,53,530/-.
The bid can be downloaded on AP e-procurement portal from 26.03.2025 to 02.04.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 02.04.2025 up to 15.00 Hrs, Technical bid opening 02.04.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

**E Procurement Short Tender Notice**
NIT No. 116/MAU61-ADMN0IS(INVC)/7/2025-IS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Supply, Installation, testing and commissioning of Audio-Video Conferencing system @ O/o Hon'ble MA&UD Minister's Conference Hall, Block-2, AP Secretariat, Amaravati"ECV: 53,90,946/-.
The bid can be downloaded on AP e-procurement portal from 26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 29.03.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.03.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.

**E Procurement Short Tender Notice**
NIT No. 117/MAU61-ADMN0IS(GIS)/1/2024-GIS, Dt:24/03/2025
Name of Work :APCRDA-" Upgradation of existing ArcGIS Licenses and Purchase of New ArcGIS Licenses with 3 Years of AMC/Support for O/o APCRDA, Vijayawada"ECV: 4,57,00,000/-(Excl. of all taxes).
The bid can be downloaded on AP e-procurement portal from 26.03.2025 to 29.03.2025 up to 14.00 Hrs. Due date for submission of Bid is 29.03.2025 up to 15.00 Hrs, Technical bid opening 29.03.2025 @16.00 Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in.
Sd/- Commissioner, APCRDA,Vijayawada



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ...

తేది: 21-03-2025, ప్రదేశం: రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



పంజాబ్ నేషనల్ బ్యాంక్
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం.

**స్వాధీనత ప్రకటన**
Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

తేది : 20-03-2025
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

తేది: 21-03-2025, ప్రదేశం: రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : భీమవరం
2వ అంతస్తు, జె.పి. రోడ్డు, చిన్నమీరాం, పశ్చిమ గోదావరి జిల్లా-534204.

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

తేది: 21-03-2025, ప్రదేశం: రాజమండ్రి
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !
CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 96409 33383, E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, పేరూరు(591900) : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీ చింతపల్లి సత్యనారాయణ (ఖాతా నెం.591900NC00001213, 591900990000646), డోర్ నెం.3-51, చింతపల్లి వారి పాలెం, పేరూరు, అమలాపురం మండలం, డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533218. హామీదారు: శ్రీ బందారు సీతారత్నం, డోర్ నెం.1-2, పేరూరు, అమలాపురం మండలం, డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533218. డిమాండ్ నోటీసు తేది.06-11-2024, బకాయి మొత్తం: తేది.06-11-2024 నాటికి రూ.18,51,064.75 పై (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై ఒక్క వేల అరవై నాలుగు రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే). మరియు తేది.07.11.2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-01-2025

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 28-04-2025, సాయంత్రం 5 గం॥ల లోపు
ఇ -వేలం తేది మరియు సమయం : 29-04-2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్డి) |
|---|---|---|
| శ్రీ చింతపల్లి సత్యనారాయణ గారి పేరున గల ఆస్తి : ఆంధ్రప్రదేశ్ - 533218, తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥ అంబేద్కర్ కోనసీమ జిల్లా), అమలాపురం సబ్ రిజిస్ట్రీ, పేరూరు గ్రామ పంచాయితీ, పేరూరు గ్రామం, ఆర్.ఎస్.నెం. 165/10బి వద్ద ఎ.0.50 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో ఎ.0.12½ సెంట్లు లేదా 605 చ॥గ॥లు విస్తీర్ణం గల నివాస భూమి మరియు అందు డోర్ నెం.3-51తో గల నివాస భవనం యావత్తు ఆస్తికి హద్దులు: తూర్పు : హక్కుదారుని స్థలం, దక్షిణం : గంధం వెంకట దుర్గారావు గారి స్థలం, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : అయిలా ధనబాబు గారి స్థలం. గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.2375/2018, తేది.27.03.2018 ప్రకారం. | రూ. 30.16 లక్షలు | రూ. 3.02 లక్షలు |
| | బిడ్ పెంపుదల మొత్తం : రూ.25,000/- | |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://ebkray.in ద్వారా ఆన్లైన్లో దిగువ సంతకందారు తేది.29.04.2025న ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://ebkray.in & www.pnbindia.in వెబ్సైటులు చూడవలెను.

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన
తేది : 20-03-2025
ప్రదేశం : విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

# జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ కార్యాచరణ: సీఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జీరో క్రైమ్ ఉద్దేశంగా పోలీసు శాఖ వినూత్న ప్రణాళికలతో కార్యాచరణ దిశగా అడుగులేయాలని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు. మంగళవారంకలెక్టర్ల సదస్సులో శాయంత్రం పోలీసు శాఖ, శాంతిభద్రతలపై చర్చ జరిగింది. రాష్ట్ర పోలీసు శాఖకు మంచి గుర్తింపు ఉంది. ప్రజల్లో విశ్వాసం పెరిగేలా పోలీసింగ్ ఉండాలి. విస్తృత ప్రజాస్వామ్యంతో సుస్థిర శాంతిభద్రతలకు వీలవుతుందని.. కమ్యూనిటీ భాగస్వామ్యంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. నేరగాళ్లపై పైచేయి సాధించాలంటే ఆధునిక టెక్నాలజీ ఆసరాగా నిరంతర అప్రమత్తతతో వ్యవహరించాలి. భవిష్యత్తులో సైబర్ క్రైమ్ రూపంలో పెద్ద ముప్పు ఉంది. ఈ నేపథ్యంలో పటిష్ట ప్రణాళికల రూపకల్పన, కార్యాచరణ అవసరం. ఇందుకు పకడ్బందీ సైబర్ వాల్స్ రూపకల్పన అవసరం. ఆన్‌లైన్ బెట్టింగ్‌తో పాటు చట్టవ్యతిరేక రుణ యాప్‌లు, సైబర్ మోసాలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక చట్టం తేవాల్సిన అవసరముంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 75,749 సీసీటీవీలు సేవలందిస్తున్నాయి. త్వరలో వీటి సంఖ్యను లక్షకు చేర్చేందుకు పోలీసు శాఖ చొరవ చూపుతోంది. కేసుల ఛేదనలో సిసి ఫుటేజీ బాగా ఉపయోగపడుతుంది. గత 9 నెలల కాలంలో 1,902 కేసులను సీసీటీవీల ద్వారా ఛేదించడం జరిగింది. అయితే ఈ సీసీటీవీలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునేందుకు అధికారులు కృషిచేయాలి. ఇందుకు డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించుకోవాలి. శక్తి యాప్‌కు సంబంధించి 33 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ యాప్‌పై మరింత అవగాహన పెంచాలి. ఇందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రజలు సైబర్ మోసాల బారిన పడేందుకు లో డిజిటల్ లిటరసీ, పూర్ డిజిటల్ హైజీన్ వంటివి మూల కారణాలుగా కనిపిస్తున్న నేపథ్యంలో అవగాహన పెంచడం ముఖ్యం. పోలీసు శాఖ కూడా సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు, ఛేదించేందుకు అప్రమత్తంగా ఉండాలి. డిజిటల్ అరెస్టు అంటూ విజయనగరం, బాపట్లలో చోటుచేసుకున్న రెండు సంఘటనలు, వాటిని పోలీసు శాఖ విజయవంతంగా ఛేదించిన తీరును గౌరవ ముఖ్యమంత్రి ప్రశంసించారు. అస్త్రం (కృత్రిమ మేధ) అప్లికేషన్ విజయవాడలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌లో ఎలా ఉపయోగపడుతుందో పోలీసు అధికారులు వివరించగా.. ఈ చొరవను ముఖ్యమంత్రి అభినందించారు. మత్తు పదార్థాల దుష్పరిణామాలపైనా అవగాహన కల్పించి, యువత వాటివైపు వెళ్లకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలోని డ్రగ్ డీ అడిక్షన్, కౌన్సెలింగ్ కేంద్రాలను బలోపేతం చేయాలి. సలహా కమిటీలు చొరవచూపాలి. సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ శాంతిభద్రతలను కాపాడటంలో మంచి పనితీరు కనబరుస్తున్న పోలీసు శాఖకు అభినందనలు. నేరస్తులు చాలా తెలివైన వాళ్లు...సాక్ష్యాలుదొరక్కుండా అనేక మాయలు చేస్తారు...విచారణ అధికారులు మరింత చురుగ్గా, తెలివిగా వ్యవహరించాలన్న సిఎం.



చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిస్తున్న ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత

# నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పిస్తాం

## - త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు, చేనేత, జౌళి మంత్రి ఎస్.సవిత

**విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి:** నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే ఏపీ చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని ం స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి, ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. నేతన్నలకు ఇచ్చిన హామీల అమలునేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు. త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లుచేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. నేతన్నల హర్షంఅనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు...ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు..? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనకు ప్రతి పాలసీలో సంస్కరణలు



## - మంత్రి లోకేష్

**విజయవాడ, మార్చి 25,ప్రభా తవార్త ప్రతి నిధి:** ఉద్యోగాల కల్పన కోసం ప్రతి పాలసీలో సంస్క రణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ప్రతిబంధకంగా మారిన విధానాల్ని సంస్కరిస్తామన్నారు. అంతర్జాతీయంగానూ, దేశంలోనూ ఉన్న అన్ని పెద్ద కంపెనీలనూ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించాలని సూచించారు. లోకేష్ ఛైర్మన్‌గా ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం రెండో సమావేశం ఉండవల్లిలో జరిగింది. ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనతో పాటు వివిధ ఎంఒయుల స్థితిగతులపై అధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటి వరకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా రూ.8,73,220 కోట్లు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని, తద్వారా 5,27,824 మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ పోర్టల్‌ను సమర్థవంతంగా తీర్చిదిద్దాలని, భూ కేటాయింపులు, అనుమతులకు సంబంధించిన అన్ని వివరాలు ఇందులో ఉంచాలని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన కంపెనీలు మరింతగా విస్తరించేలా వారిలో నమ్మకం కల్పించాలని, ఇవ్వాల్సిన రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని చెప్పారు. ఎంఎస్ఎంఇ రంగంలో పెద్దయెత్తున ఉపాధి, ఉద్యోగాల కల్పన జరుగుతోందన్నారు. ఐటిఐ, పాలిటెక్నిక్‌ల ద్వారా పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను అందించాలని చెప్పారు. పోర్టుల అభివృద్ధిపైనా దృష్టి కేంద్రీకరించాలని, టూరిజం రంగంలో పెట్టుబడులు ఆకర్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మైనింగ్ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంపైనా దృష్టిసారించాలని దిశానిర్దేశం చేశారు.

ఈ సమావేశంలో పరిశ్రమలు, ఇంధన, మున్సిపల్ పట్టణాభివృద్ధి, ఎంఎస్ఎంఇ, గనులశాఖ మంత్రులు టిజి భరత్, గొట్టిపాటి రవికుమార్, పి నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజరుజైన్, పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, ఐటిశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట కోల్డ్ స్టోరేజ్‌లో అగ్నిప్రమాదం

## రూ.20 కోట్లకు పైబడి ఆస్తినష్టం - ఆందోళన చెందుతున్న మిర్చి రైతులు



అగ్ని కీలకల్లో దగ్ధమవుతున్న మిర్చి గౌడోన్.

**జగ్గయ్యపేట, మార్చి 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ శివారులో గల తొర్రగుంటపాలెం వద్ద సాయి తిరుమలగిరి కోల్డ్ స్టోరేజ్‌లో సోమవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. విద్యుద్ఘాతం కారణంగా ప్రమాదం జరిగినట్లు కోల్డ్ స్టోరేజ్ ప్రతినిధులు చెపుతుండగా అసలు ప్రమాదం ఎలా సంభవించిందనేది అధికారులు ఇంకా నిర్ధారించలేదు. అర్ధరాత్రి కోల్డ్ స్టోరేజ్‌లోని మిరపకాయల టిక్కీలు తగలబడిపోతుండగా వాటి కోరు చుట్టుప్రక్కలకు వ్యాపించటంతో సమీప నివాశిత ప్రాంతవాసులు ఊపిరాడక ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ ఏమి జరిగిందనేది అర్థంకాక ఇళ్ళ నుండి బయటకు వచ్చారు. తుదకు కోల్డ్ స్టోరేజ్ తగలబడిపోతున్న సమాచారం తెలుసుకుని ఎం ఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)కు ఫైర్ అధికారులకు సమాచారం చేరవేశారు. ఎంఎల్ఏ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ప్రమాద స్థలికి చేరుకుని విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేట ఫైర్ ఇంజన్లు రప్పించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అయితే మంటలు అదుపులోకి రాకపోవటంతో సోమవారం మధ్యాహ్నం ఏపి ఫైర్ డిజి మాదిరెడ్డి ప్రతాప్ సంఘటన స్థలానికి వచ్చారు. కంచికచర్ల ప్రాంతంలోని సెంటిని కంపెనీ నుండి లిక్విడ్ కార్బన్‌డైయాక్సైడ్ ట్యాంకర్‌ను రప్పించి మంటలు చల్లార్చే ప్రయత్నం చేశారు. సోమవారం రాత్రి పొద్దుపోయేవరకు మంటలు అదుపులోకి రాలేదు. మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ కె మంగమ్మ సంఘటన స్థలానికి స్థానిక వ్యవసాయశాఖ అధికారులతో వచ్చి కోల్డ్ స్టోరేజ్ యాజమాన్య కార్యాలయంలోని రికార్డులు సేకరించారు. అయితే స్టాక్ రిజిస్టర్ మాత్రం తమకు అందలేదన్నారు. స్టోరేజ్ యాజమాన్య ప్రతినిధులు ఆర్ శ్రీనివాసరావు, వై రాఘవ ఇరువురు తమ వద్దకు రాలేదని, శ్రీనివాసరావు సోదరుడు విశ్వం వచ్చి కార్యాలయ తాళాలు తెరిచారని ఆమె వివరించారు. కాగా 2028 వరకు ఈ స్టోరేజ్‌కి లైసెన్సు ఉన్నదని గత ఫిబ్రవరి నెల వరకు 13,960 టిక్కీల మిర్చి వివరాలు ఉన్నాయన్నారు. అయితే గత ఈనెలలో ఎంతమంది రైతులు మిర్చి నిల్వచేశారనే సమాచారం లేదన్నారు. ఇంకా 22 వేల టిక్కీలు నిల్వచేసివున్నట్లు చెప్తున్నా వాటి ఆధారాలు లేవన్నారు. దీంతో ఇక్కడ మిర్చి నిల్వచేసిన రైతులు తమ వద్ద గల ఆధారాలతో పేర్లు నమోదుచేసుకునే ప్రక్రియను నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది చేపట్టారు. రైతులకు నష్టపరిహారం అందించేలా కృషిచేస్తానని ఎంఎల్ఏ రాజగోపాల్ విలేకరులకు తెలిపారు. కాగా మాజీమంత్రి నెట్టెం రఘురామ్, ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, టిడిపి యువనేత శ్రీరాం ధనుంజయ, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు వట్టెం మనోహర్ పార్టీ శ్రేణులు, సిపిఎం, సిపిఐ నాయకులు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించి రైతులకు న్యాయం చెయ్యాలని అధికారులను కోరారు. నందిగామ, జగ్గయ్యపేట సర్కిల్ పోలీసులు ప్రమాద స్థలిలో బందోబస్తు కొనసాగిస్తున్నారు.

# దుర్గమ్మ చైత్రమాస బ్రహ్మోత్సవాలు



**ఇంద్రకీలాద్రి, మార్చి 25, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ వారి ఆలయంలో చైత్రమాస బ్రహ్మోత్సవాలు ఏప్రిల 8 నుండి 13 వరకు నిర్వహిస్తామని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కె రామచంద్ర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా చైత్రమాస కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో శ్రీ స్వామి అమ్మవార్లు పలు రకాల వాహనాలపై నగరోత్సవంలో విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారన్నారు. 8వ తేదీ సాయంత్రం 4 గంటలకు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహావచనము, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, కలశారాధన, బలిహరణ, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణం, 9వ తేదీ నుండి 13 తేదీ వరకు ఉదయం 8 గంటలకు మూల మంత్ర హవనములు, సాయంత్రం 5 గంటలకు ఔపోసన, బలిహరణ, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, 11వ తేదీ రాత్రి 7 గంటలకు శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద రాయబారం, ఎదుర్కోలు లను ప్రముక కవి పండితులతో కళ్యాణ వైశిష్ట వివరణ, 12 ఉదయం 10 గంటలకు సదస్యము, వేదస్వస్తి, వేదాశీస్సులు, 13 ఉదయం 9 గంటలకు పూర్ణాహుతి, ధాన్యకోటోత్సవము, వసంతోత్స వము, అవభృథ స్నానము (కృష్ణానది దుర్గాఘాట్‌నందు) బ్రహ్మోత్సవాల సమాప్తి, 14 సాయంత్రం 4.30 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ద్వాదశ ప్రదోనలు, పవళింపు సేవలు, 15, 16 తేదీల్లో రాత్రి 9 గంటలకు పవళింపు సేవ (ఏకాంత సేవ) జరుగు తాయన్నారు. ఏప్రిల్ 8న సాయంత్రం 5 గంటలకు వెండిపల్లకీ, 9వ తేదీ వెండి రథోత్సవము, 10వ తేదీ రావణ వాహన సేవ, 11వ తేదీ నంది వాహన సేవ, 12వ తేదీ సింహవాహన సేవ, 13వ తేదీ నదీ విహారము జరుగుతాయన్నారు.

# శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీల మంజూరు

## వచ్చే యేడాది నుంచి అడ్మిషన్లు ప్రారంభం

## సర్కారుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీ రాబోతున్నాయి. కరీంనగర్‌లో కొనసాగు తున్న శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజీని మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా లా కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 18ని, కొత్త ఇంజనీరింగ్ కాలేజీని మంజూరు చేస్తూ జీవో నంబర్ 19ని జారీ చేశారు. బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితంగా హుస్నాబాద్‌కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 19 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీతోపాటు, లా కాలేజి మంజూరు చేయడానికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి శాతవాహన యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన యూనివర్సిటీకి లా కాలేజి మంజూరు చేస్తూ జీవో నెం 18 జారీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘ నిరీక్షణ తరువాత శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్, కరీంనగర్ ప్రజలు విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. పెద్దపల్లి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు శాతవాహన యూనివర్సిటీకి హుస్నాబాద్‌లో ఇంజనీరింగ్ కాలేజి, లా కాలేజి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ స్థాపనకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసింది. బిటెక్(సిఎస్ఇ), ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్,(ఐటి), (ఈసిఈ) ప్రతి ప్రోగ్రామ్‌లో 60మంది వి ద్యార్థులకు అడ్మిషన్లను ఇవ్వను న్నారు. హుస్నాబాద్‌లో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, శాతవాహన వర్శిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యా లయం 2025-2026 విద్యా సంవత్సరం నుండి కాలేజ్ ఆఫ్ లా ఏర్పాటుకి అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో సంవత్సరం 60 సీట్ల చొప్పున 120 సీట్లలో అడ్మిషన్లు తీసుకోనున్నారు. శాతవాహన యూనివర్సిటీలో లా కాలేజికి రూ. 22.96 కోట్లు మంజూరు చేశారు.

# కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్




కొకైన్‌తో పట్టుబడిన నైజీరియన్

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాత వార్త:** స్టూడెంట్ వీసాతో భారత్‌కు వచ్చి వీసా గడువు ముగిసిన తరు వాత అక్రమంగా భారత్‌లో వుం టూ డ్రగ్స్ దందాలు సాగిస్తున్న ఓ నైజీరియన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ సం దర్భంగా ఇతని వద్ద నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడిం చారు. నైజీరియాలోని ఎనుగు ప్రాంతానికి చెందిన గ్వుచుక్వు గాడ్విన్ ఇఫెనిల్ ఊరఫ్ గాడ్విన్ (34) 2015లో స్టూడెంట్ వీసాపై భారత్‌కు వచ్చి ఎపిలోని కాకినాడలో ఫార్మసీ కాలేజిలో చేరాడు. ఇతని వీసా గడువు 2016లో ముగియగా దానిని పొడిగించుకోకుం డా భారత్‌లో అక్రమంగా వుంటూ తన దేశానికే చెందిన డ్రగ్స్ స్మగ్లర్లతో దోస్తీ చేసి, వారితో కలిసి మాదకద్రవ్యాలు స్మగ్లింగ్ చేయసాగాడు. 2022లో ధూల్‌పేట్‌లో అ బ్కారీ పోలీసు ఇతన్ని కొకైన్‌తో పట్టుకోగా ఆ కేసులో అరెస్టయి బెయిలుపై విడుదలైన గాడ్విన్ తన మకాంను ముంబాయిలోని కాగర్‌కు మార్చాడు. అక్కడి నుంచి దేశ వ్యాప్తంగా పలు నగరాలలో తనకున్న పరిచయాలతో కొకైన్ సహా ఇతర మాదకద్రవ్యాలను అమ్మసాగాడు. కాగా ఇతని గురించి సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సోమవారం రాత్రి నిఘా వుంచగా కాచిగూడ వద్ద పట్టుబడ్డాడు. ముంబాయి నుంచి ఏడు గ్రాముల కొకైన్‌ను కాచిగూడలో తనకు తెలిసిన వ్యక్తికి ఇచ్చేందుకు వచ్చిన గాడ్విన్ దొరికిపో యాడు. నిందితుడి వద్ద నుంచి కొకైన్‌తో పాటు రెండు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితు డిని తదుపరి విచారణ నిమి త్తం కాచిగూడ పోలీసులకు అప్పగించారు.

# సంగీత విద్వాంసుడు ఉషాకాంత్ ఇకలేరు


**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ప్రముఖ గాయ కుడు, సంగీత దర్శకుడు, గీత రచయిత ఉషాకాంత్ మంగళవారం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. సాంస్కృతిక రంగంలో ఆయన స్థానం ఎంతో విశిష్టమైనది. బహు ముఖ ప్రజ్ఞాశాలి. సంగీతంలోని అనేక విభాగాల్లో తన ప్రతిభను చాటుకు న్నారు. బుధవారం జూబ్లీ హిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు వివరించారు. ఉషాకాంత్ అద్భుతమైన కచేరీలలో సంగీత బ్యాలెట్లు శ్రీ దత్త గాథ, కల్యాణ రామం, గీత గోవిందం, ఆండాళ్ కళ్యాణం, మరియు సప్తచల సంకీర్తనలు ఉన్నాయి. టీటీడీ ప్రాజెక్టు పలికేది భాగవతమాత కలదు, చిలక పలుకులు (తెలుగు నర్సరీ రైమ్స్) ఎన్నో ప్రశంసలు పొందిన మ్యూజికల్ ఆల్బమ్ ఇది. ఆయన ఎన్నో ప్రతి ష్టాత్మక అవార్డులు అందుకున్నారు. వాటిలో ఘంటసాల అవార్డు (2003), శివ గంగ (మ్యూజికల్ బ్యాలెట్), చలోఢిల్లీ (పిల్లల చిత్రం) కోసం జాతీయ అవార్డులు ఉన్నాయి. ఉషాకాంత్‌కు కుమారుడు డాక్టర్ శ్రీకాంత్ (అపోలో హాస్పిటల్స్‌లో సీనియర్ కన్సల్టెంట్) గాయకుడు సంగీతకర్త కూడా. కోడలు ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సుశీల, నృత్యకారిణి, అల్లుడు సుందర్ లక్ష్మణ్, మహతి మ్యూజిక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్, కూతురు రాధికా లక్ష్మణ్, గాయని, మనవరాలు రోహిణి, ఐటీ కన్సల్టెంట్, నర్తకి, గాయని, మనవడు శ్రీనిగమ్, వైద్యుడు, గాయకుడు.

# ఛత్రపతి శివాజీ, శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు

## మహారాష్ట్ర జర్నలిస్టు ప్రశాంత్ కోరట్కర్ హైదరాబాద్‌లో అరెస్టు

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఛత్రపతి శివాజీ, ఆయన తనయుడు శంభాజీలపై అనుచిత వ్యాఖ్యలు చేయ డంతో పాటు నాగ్‌పూర్‌కు చెందిన చరిత్రకారుడు ఇంద్రజిత్ సావంత్‌ను బెదరించిన కేసులో నిందితుడుగా వున్న మహారాష్ట్రకు చెందిన జర్నలిస్టు ప్రశాం త్ కోరట్కర్‌ను హైదరాబాద్‌లో ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఐదు రోజులుగా కోరట్కర్ కోసం కొల్హాపూర్ పోలీ సులు గాలిస్తుండగా అతను హైద రాబాద్‌లో వున్న విషయం తెలుసుకుని నగర పోలీ సులకు సమాచారం అందించారు.

# బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని కోరుతూ బిజెపి మహిళా మోర్చా మంగళవారం నాడు చే బట్టిన అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తతకు దారి తీసింది. ఓవైపు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సమయంలో బిజెపి మహిళా మోర్చా నాయ కులు పెద్ద సంఖ్యలో ఒక్కసారిగా గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వైపు దూసుకు వచ్చారు. అయితే బిజెపి మహిళా మోర్చా నిర్వహించిన అసెంబ్లీ ముట్టడిపై పోలీసులకు ముందుగానే సమాచా రం వుండడంతో శాసనసభ వద్ద మహిళా పోలీసు సిబ్బందితో అదనపు బలగాలను మొహరించారు. అయితే పోలీసు బందోబస్తును దాటుకుని బిజెపి మహిళా మోర్చాకార్యకర్తలు అసెంబ్లీ వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు బలవంతంగా అడ్డుకుని సైఫాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ము ట్టడికి నాయకత్వం వహించిన అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని దుయ్యబట్టారు. బడ్జెట్‌లో మహిళలకు పూర్తిగా అన్యాయం చేసిందని, ఎలాంటి కేటాయింపులు చేయలేదని ఆమె ఆరోపించారు. మహిళలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారో...? రేవంత్ రెడ్డి సర్కారు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో పాటు తులం బంగారం, నెలకు 2500 రూపాయల నగదు బదలాయింపు ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు . ఓవైపు రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నా వాటిని ప్రభుత్వం అరికట్టలేక పోతోందని ఆమె ధ్వజమెత్తారు. బడ్జెట్‌లో వెంటనే మహిళలకు తగిన కే టాయింపులు చేయాలని, దీంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని ఆమె కోరారు.

# మొత్తానికి సాధించారు.. అసెంబ్లీ లాబీల్లో వివేక్‌తో మల్లారెడ్డి ఆసక్తికర చర్చ

***ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 25:*** *తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో ఆసక్తికర చర్చ సాగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య సరదా సంభాషణ కొనసాగింది.*

*మల్లారెడ్డి: నమస్తే మంత్రిగారు*

*వివేక్: థాంక్స్ మల్లన్న*

*మల్లారెడ్డి: వివేక్.. మొత్తానికి సాధించారు. సిఎం, డిప్యూటీ సిఎం కంటే ముందే ఢిల్లీ వెళ్లి వచ్చారు.*

*వివేక్: లేదు. నేను వేరే పనిమీద వెళ్లాను.*

*మల్లారెడ్డి: రాష్ట్రంలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హడావుడి మాత్రమే నడుస్తోంది.*

*వివేక్: బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్, మల్లారెడ్డి కుటుంబాలది నడిచింది కదా (నవ్వుతూ).*

*మల్లారెడ్డి: మేము అధికారం కోల్పోయాం, ఇప్పుడు మాదేం నడవడంలేదు.*

# ఇజ్రాయిల్ హత్య, ఎంఎంటిఎస్‌లో అత్యాచారయత్నాన్ని ఖండిస్తున్నాం

## బాధిత కుటుంబాలను ఆదుకోవాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరంతోపాటు, రాష్ట్రంలో దారుణాలు, హత్యలు కొనసాగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాదు నడిబొడ్డున దస్తగిరి అనే కామాంధుడు అత్యాచారానికి పాల్పడుతున్న నేపథ్యంలో, బాధిత కుటుంబాన్ని కాపాడే ప్రయత్నం చేసిన ఇజ్రాయిల్ అనే న్యాయవాది పట్టపగలే అతి దారుణంగా హత్యకు గురయ్యారని అన్నారు. ఎంఎంటిఎస్ రైలులో ఒంటరిగా ప్రయాణిస్తున్న యువ తిపై మహేష్ అనే మరో కామాంధుడు అత్యాచారయత్నానికి పాల్పడుతుంటే కదిలే రైలు నుండి దూకి తన మాన, ప్రాణాలను కాపాడుకుని తీవ్ర గాయాలతో హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నదని.. ఇలాంటి ఘటనలను రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ ఘటనల్లోని నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. వరుసగా జరుగుతున్న ఘటనలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమైందని.. హోం మంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉన్నప్పటికీ, ఇలాంటి హత్యలు, ఆరాచకాలు, కామాంధుల దౌర్జన్యాలను అరికట్టడంలో పోలీస్ యంత్రాంగం తీవ్రంగా విఫలమవుతుందని.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

బుధవారం 26 - మార్చి - 2025



# ఆదిత్య యూనివర్సిటీ లో విజ్ఞానదాయకంగా విద్యార్థి ఎనేబుల్‌మెంట్



**గండేపల్లి , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ సారధ్యంలో స్టూడెంట్ ఎనేబుల్ మెంట్ ప్రోగ్రాం ఫ్రంట్ ఎండ్ వెబ్ టెక్నాలజీ మీద నిర్వహించిన 5 రోజుల కార్యక్రమంహొ విజయవంతంగా ముగిసింది అని డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. యం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ కిహొ విశేష సేవలు అందిస్తున్న మీనాక్షి వ్యాస్, లలిత బంగారే ఆన్లైన్ లో రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం విద్యార్థులు సుమారు 200 మంది పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం 5 రోజుల పాటు హెచ్.టి. యం.ఎల్-ది లాంగ్వేజ్, సి.ఎస్.ఎస్ 3, జావా స్క్రిప్ట్ అనే అంశాల మీద విద్యార్థి ఎనేబుల్ మెంట్ ప్రోగ్రాం జరిగింది, విద్యార్థులు ఈ అంశాలు ఉపయోగించి వెబ్ బేస్డ్ అప్లికేషన్ డిజైన్ చేయడం చక్కగా నేర్చుకున్నారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. కె .స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఛాన్సిలర్ డా. యం. బి.శ్రీనివాస్, ప్రొ. వైస్ ఛాన్సిలర్ అకడమిక్ డా. ఎస్. రమాశ్రీ, రిజిస్ట్రార్ డా.జి.సురేష్,డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. డోలా సంజయ్.ఎస్,అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. ఎమ్.వి.రాజేష్, కోఆర్డినేటర్ జి.లక్ష్మి క్రాంతి, సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన పనులను సకాలంలో పూర్తి చేయాలి : ఏపిడి రాంబాబు




**అంబాజీపేట , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
ప్రభుత్వం ఆదేశాలు, అధికారులు నిర్దేశించిన పనులు నిబంధనల మేరకు ఉపాధి హామీ పథకంలో పూర్తి చేయాలని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎన్ఆర్ఈజిఎస్ ఏపీడీ డి.రాంబాబు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ జి.వి.సరోవర్ అధ్యక్షతన ఉపాధి హామీ పథకం మేట్లకు శిక్షణా తరగతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ రాంబాబు మాట్లాడుతూ పని చేసే ప్రాంతం నుండి పని యొక్క వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. ఆన్లైన్లో పొందుపర్చడంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. పని అడిగిన ప్రతీ ఒక్కరికి ఉపాధి పథకంలో పనులు కల్పించాలన్నారు. గ్రామాల్లో అవసరమైన పనులు గుర్తించి వాటి ఆమోదం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు,ఏపీఓ అడపా వెంకటకృష్ణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే దేవా

**మామిడికుదురు , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
మామిడికుదురు మండలం లోని గోగన్నమఠం గ్రామం పల్లిపాలెంలో మంగళవారం ఉదయం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రమాద బాధితులను రాజోలు ఎమ్మెల్యే దేవా వరప్రసాద్ పరామర్శించారు. ఈ ప్రమాదంలో పట్టాఅదియ్య కు చెందిన తాటాకిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యింది. ప్రమాద సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా బాధితులను అడిగి తెలుసుకున్నారు. సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలామని ఎమ్మెల్యే వద్ద మొరపెట్టుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మీకు అండగా



ఉంటుందని మీకు కావాల్సిన నిత్యావసరాలు, బట్టలు , భోజన సదుపాయాలను స్థానిక ఎన్డీఏ నాయకులు సమకూరుస్తారని తెలిపారు. స్థానిక నాయకులు సమకూర్చిన ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందించారు. ఎన్డీఏ కూటమి నాయకులు, గోగన్నమఠం గ్రామస్తులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

# కలెక్టర్ ఆదేశాలతో గ్రామసభలు




**కాట్రేనికోన , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
వ్యవసాయానికి అనుకూలంగా లేని భూముల్లో ఆక్వా చెర్వులు తవ్వేందుకు ప్రభుత్వం సర్వే నిర్వహిస్తుందని కాట్రేనికోన మత్స్య శాఖ అధిక్షారి సిహెచ్ గోపాల కృష్ణ పేర్కొన్నారు. కాట్రేనికోన మండల పరిధిలోని కాట్రేనికోన గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి గోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామాల్లో సర్వే చేస్తున్నా మన్నారు. గతంలో ప్రచురించిన గెజిట్ లో నమోదు కాని వాటిని నమోదు చేశామన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా లేని చోట్ల ఆక్వా చెరువులు తవ్వుకొవ చ్చాన్నారు. వీటికి అనుకూలంగా ఉన్న భూములను గ్రామ స్థాయి కమిటీల ద్వారా సర్వే చేసామన్నారు. ఆ భూముల వివరాలను కలెక్టర్ కు నివేదిక అందజేసినట్లు తెలియజేశారు. కలక్టర్ ఆదేశాల ప్రకారంగా గ్రామ సభలు నిర్వహించినట్లు చెప్పారు. మండల పరిధిలో చెయ్యేరు, ఉప్పుడి, చిర్రయానం గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించారు .ఈ కార్య క్రమంలో తహసీల్దార్ పి. సునీల్ కుమార్, వ్యవసాయాధి కారి కె ప్రవీణ్, సర్పంచ్ లు చెల్లి సురేష్, రంభాల రమేష్, పలుశాఖల అధికారులు ,రైతులు, పాల్గొన్నారు.

# శ్రీ పాళ్ళమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**మామిడికుదురు , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
మామిడికుదురు మండలం, ఈదరాడ శ్రీ పాళ్ళమ్మ అమ్మవారి జాతర ఉత్సవ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పాల్గొని కమిటీ సభ్యులచే ప్రమాణం స్వీకారం చేయించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ కమిటీ సభ్యులు అందరూ ఆలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అమ్మవారి దయవల్లే నేను ఈరోజు మీ ముందు ఈ విధంగా ఉన్నానని తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని గ్రామాన్ని కూడా అభివృద్ధి చేస్తానన్నారు.



ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాళ్లమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దేవా,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, మండల టీడీపీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్,సర్పంచ్ చుట్టుగుల్ల లక్ష్మి,ముప్పర్తి నాని, చుట్టుగుల్ల కిషోర్,వర్ధినేని వెంకట రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా చెక్ పంపిణీ



**శంఖవరం , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
భారతీయ స్టేట్ బ్యాంక్ ఖాతాదారులు వారు చేయించుకునే ఎస్ బి ఐ పాలసీలు వారి జీవితాలకు ఆపద సమయాల్లో భరోసానిస్తుందని శంఖవరం బ్రాంచి మేనేజర్ కె సునీల్ అన్నారు. శంఖవరంలోని ఎస్ బి ఐ బ్రాంచిలో ఖాతాదారైన శృంగవరం గ్రామానికి చెందిన కొల్లు లోవ సత్తిబాబు ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. దీనితో బాధిత లోవ సత్తిబాబు కుటుంబానికి ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన పథకం వర్తించడంతో బాధిత కుటుంబానికి 2 లక్షల భీమా చెక్కును లబ్ధిదారునికి మేనేజర్ సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆర్థిక భద్రతకు భీమా తప్పనిసరిగా అవసరం అవుతుందని, ఎస్ బి ఐ అందిస్తున్న పాలసీలను ఖాతాదారు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు నా హయాంలో పది పాలసీల క్లెయిమ్ లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఏడాదికి పిఎమ్ జెజెబివై ద్వారా 436 రూపాయిలు చెల్లిస్తే సహజ మరణం ద్వారా రెండు లక్షలు నామినికి వర్తిస్తాయని, ఈ పథకం 18 నుంచి 50 సంవత్సరాల వారికి వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ ప్రతాప్, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం సిపిఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర

**అమలాపురం , మార్చి 25, ( ప్రభాతవార్త )**
రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నుండి పి 4 అమలు చేస్తామని చెబుతుంద ని అసలు పి 4 అంటే ఏమిటని ప్రజల ఆస్తులు,సహజ వనరులను దోచుకుని కార్పొరేట్ల కు కట్టబెట్టడమే కదా అని సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. సి.పి.ఎం.పార్టీ డా.బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చి 25 నుండి 28 వరకూ నిర్వహించనున్న ప్రజా చైతన్య యాత్రలు మంగళవారం అమలాపురం గడియారం సెంటర్ వద్ద సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వి,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి బలరాం, రాష్ట్ర కమిటి సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సిపిఎం పార్టీ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా సి.పి.ఎం. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీనివాస రావు



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ అంటూ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ భృతి,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,తల్లికి వందనం,రైతులకు ఆర్థిక సహాయం, మహిళలకు నెలనెల ఆర్థిక సహాయం వంటి పథకాలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ప్రజా చైతన్య సైకిల్ యాత్ర ప్రారంభ సందర్భంగా అమలాపురం గడియార స్తంభం సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి యాత్ర ప్రారంభించారు. అనంతరం అమలాపురం బుద్ధ విహార్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి ర్యాలీగా వడ్డెర కాలనీ చేరుకుని కాలనీ వాసులతో మమేకమై కాలనీ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు కాలనీవాసులతో మాట్లాడు తూ కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు అమలు కానీ హామీలు ఇవ్వడం,తదుపరి ముఖం చాటేయడం సర్వ సాధారణ మైపోయిందన్నారు. ప్రజల తరపున సిపిఎం పార్టీ పోరాడు తుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఈదరపల్లి బండారులంక,అంబేద్కర్ నగర్, నడిపూడి నక్కావారిపేటలో రోజుకి అరగంట కూడా త్రాగునీరు సరఫరా చేయడం లేదని అది కూడా రంగు మారిన మురికి నీరు వస్తుందని త్రాగు నీరు సమస్య పై అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన కూడా స్పందనలేదని వారు తెలిపారు.

# పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి

**కాట్రేనికోన , మార్చి 25, ( ప్రభాతవార్త )**
గ్రామ పంచాయతీలలో పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని కాట్రేనికోన ఎంపిడిఓ ఎస్ వెంకటాచలం పేర్కొన్నారు. పన్నులు వసూళ్ళ కు సంబంధించి సంబంధిత ఆఫీసు సిబ్బంది, కార్యదర్శులతో సమావేశం నిర్వహిం చారు. టీములుగా కలిసి పన్నులు వసూలు చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఆస్తి పన్ను బకాయిదారుల ఇంటి పన్నులు,నీటి పన్నులు,తదితర బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి మమత, గ్రామ కార్యదర్శులు జె వివి సత్య నారయణ ,పి రామారావు ,విత్తనాల వెంకట రమణ, సీనియర్ జూనియర్ అసిస్టెంట్ లు,కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో పిఠాపురం రూరల్ ఎస్సై గుణశేఖర్



**పిఠాపురం , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
పిఠాపురం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ, ఏసీబీకి చిక్కారు. పిఠాపురం మండలం దొంతమూరు గ్రామానికి చెందిన కిల్లాడి దుర్గాప్రసాద్, సానబోయిన గంగరాజు అనేవారి నుండి రూ.20 వేలు లంచం తీసుకుంతుండగా రూరల్ ఎస్సై, అతని వ్యక్తిగత డ్రైవర్ శివ ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఎసిబి సిబ్బంది పక్కా సమాచారంతో దాడి చేసారు. సంఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ శాఖపరమైన విచారణ చేపట్టారు.

# అంబాజీపేటలో బంగారు మురుగుచిత్రం షూటింగ్

**అంబాజీపేట , మార్చి 25, ( ప్రభాతవార్త )**
మిధునం కుటుంబ కథా చిత్రం రచయిత శ్రీ రమణ రచించిన మరో కథనంతో తెరకెక్కుతున్న 'బంగారు మురుగు' చిత్రం చిత్రీకరణ అంబాజీపేటలో ప్రారంభమైంది. డొక్కా ఫణి దర్శకత్వంలో తెరకెక్కనున్న 'బంగారు మురుగు' చిత్రం పూర్తిగా పల్లెటూరి వాతావరణంలో నాయనమ్మ- మనవడుల మధ్య జరిగే కథలో ఉమ్మడి కుటుంబం, పిల్లల పెంపకం, బంధుత్వాలు వంటి కుటుంబ నేపథ్యంలో 1960 నుండి 80 వరకు 20 ఏళ్ల పాటు జరిగే కథలో మనవుడి పాత్రలో మూడు దశలుంటాయని ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఫణీంద్ర గొల్లపూడి తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీ పరిధి కోటీవారి అగ్రహారంలోని మేడిది సత్తిరాజు (రాజా) వ్యవసాయ క్షేత్రంలో చిత్రీకరణ పనులు మంగళవారం చేపట్టారు. కుటుంబ నేపథ్యంలో సాగే ఈ చిత్రాన్ని కోనసీమలోని గ్రామీణ ప్రాంతాలలో ఏప్రిల్ 4 వరకు షూటింగ్



నిర్వహిస్తామని తెలిపారు. 'బ్నిమ్' పర్యవేక్షణలో ముత్యాల పల్లకి క్రియేషన్ బ్యానర్లో నిర్మిస్తున్న 'బంగారు మురుగు' చిత్రానికి ఆర్ట్ డైరెక్టర్ గా "కూచి", కెమెరామెన్ చైతన్య, నిర్మాతలుగా తెలుగు సాహిత్య ప్రియులు, అభిమానులు వ్యవహరిస్తున్నారని ఫణీంద్ర తెలిపారు.

**కోనసీమ ప్రాంతం**
**చిత్రీకరణకు ఎంతో అనువైన ప్రదేశం**

సినిమా షూటింగులు జరుపుకునేందుకు కోనసీమ ప్రాంతం ఎంతో అనువైన ప్రదేశమని, ఇక్కడి పచ్చని, చల్లని వాతావరణం ఎంతో ఆహ్లాద పరుస్తాయని సీనియర్ నటులు జెన్నీ,రత్నాసాగర్ లు అన్నారు. షూటింగ్ విరామ సమయంలో కాసేపు "ప్రభాతవార్త " తో మాట్లాడారు. తన స్వగ్రామం ఆలమూరు అని తెలిపారు.

# శాకాహారం అమృతాహారం : పిరమిడ్ మాస్టర్ ధనలక్ష్మి

**అంబాజీపేట , మార్చి 25, ( ప్రభాతవార్త )**
శాఖాహారం అమృత ఆహారమని, జంతువులను ప్రేమించాలే తప్ప హింసించ కూడదని పి.గన్నవరం గ్రామానికి చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ బొరుసు ధనలక్ష్మి అన్నారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసి యున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ మూవ్ మెంట్ అంబాజీపేట ప్రతినిధి పళ్ళ భాగ్యలక్ష్మి కుమారి ఆధ్వర్యంలో సామూహిక ధ్యాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ మాస్టర్ ధనలక్ష్మీ మాట్లాడుతూ మనం ఈ భూమి మీదకు దివ్యత్వంతో చైతన్యం మూర్తులమై ఆత్మ జ్ఞాన శిక్షణార్థం వచ్చామని, మనతోపాటు పక్షులు, జంతువులు వాటి వాటి దివ్యత్వంతో మనలాగే జన్మ తీసుకుని మన నుంచి ఎంతో జ్ఞానాన్ని, ఎన్నో అనుభవాలను



ఆనందాన్ని పంచుకోవడానికి వచ్చాయన్నారు. మాటల ద్వారానో, చేతల ద్వారానో మనిషిని హింసించినా, జంతువుని హింసించినా పొందే కర్మ ఫలితం ఒక్కటేనని శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళా ధ్యానులు పాల్గొన్నారు. అంతకుముందు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి జన్మ నక్షత్రం (శ్రవణ నక్షత్రం) సందర్భంగా ఆలయ అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మెగా డి.యస్.సి. పరీక్షలకు ఆన్-లైన్ ద్వారా ఉచిత శిక్షణకు గడువు పెంపు : జిల్లా బిసి సంక్షేమ అధికారి బి.శశాంక

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**
ఆంధ్రప్రదేశ్ బి.సీ స్టడీ సర్కిల్ రాజమహేంద్రవరం నందు మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఆన్-లైన్ ద్వారా త్వరలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువును మార్చి 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి, స్టడీ సర్కిల్ సంచాలకులు బి శశాంక మంగళ వారం ప్రకటనలో తెలియచేసారు. టెట్ (టీచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన తూర్పుగోదావరి జిల్లాకు చెందినబి. సి, ఇ. బి. సి కేటగిరీల అభ్యర్థుల నుండి మెగా డి.యస్.సి. పరీక్షల కొరకు ఉచిత ఆన్-లైన్ శిక్షణకు దరఖా




స్తులు స్వీకరించబడును. టెట్ నందు ఉత్తీర్ణులైన వారు అర్హులు మరియు టెట్ పరీక్షల మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడుదురు. మెగా డి. ఎస్. సి ఆన్లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరించు తేదీ పొడిగించబడినది మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. మెగా డి.యస్.సి. ఆన్-లైన్ ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తు చేయు వారు టెట్ (టిచర్ ఏలిజిబిలిటీ టెస్ట్) పరీక్షలో అర్హత సాదించిన మార్కుల పత్రము, నేటివిటీ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము ఆధార్ కార్డు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచి ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్, నియర్ ఆర్ట్స్ కాలేజ్ వై జంక్షన్ రాజమహేంద్రవరం కార్యాలయము నందు మీ దరఖాస్తులు అందజేయవలెను.

మార్చి 10వ తేదీ నుండి దరఖాస్తు పత్రాలను ఈకార్యాలయము నందు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా కార్యాలయములో గాని, ఫోన్ నెంబరు 9393934825, 97053 26221, 9000058102 నందు సంప్రదించాలని రాజ మహేంద్రవరం ఆంధ్ర ప్రదేశ్ బి.సి. స్టడీ సర్కిల్ సంచాలకులు బి. శశాంక తెలియజేశారు.

# వైసిపిలో "కుమ్ము"లాటలు

**కాట్రేనికోన , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

కాట్రేనికోన మండలంలో వైసిపిలో కుమ్ములాటలు మొదలయ్యాయి. ఎంపిపి పాలెపు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో ఆ స్దానానికి నోటిఫికేషన్ విడుదల అయ్యింది. మండలంలో మొత్తం 21 ఎంపిటిసి స్దానాలు ఉండగా ఒకరు తన పదవికి రాజీనామా చేయడం,ఎంపిపి మృతి చెందటంతో ప్రస్తుతం 19 ఎంపిటిసి సభ్యులు కొనసాగుతున్నారు. దీనిలో 17 మంది వైసిపికి చెందిన వారు కాగా ఇద్దరు మాత్రమే తెలుగుదేశం పార్టీకి చెందిన వారు ఉన్నారు. బిసి మహిళకు కేటాయించబటిన ఎంపిపి ఎన్నిక అనివార్యం కావడంతో ఇంతవరకూ తమ సామాజిక వర్గాని కాదని,వైసిపి పార్టీకి కొమ్ము కాసిన శెట్టిబలిజ సామాజికవర్గం తమ సామాజిక వర్గానికి చెందిన మహిళా ఎంపిటిసికి అవకాశం ఇవ్వాలని మాజీ శాసన సభ్యుడు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ ను కోరగా అతను ససేమిరా అంటూ తన మత్సకార సామాజిక వర్గ మహిళకే కేటాయిస్తాను అనడంతో ఇంతకాలం తమ సామాజిక వర్గాన్ని కాదని వైసిపి పార్టీకి కట్టుబడి పొన్నాడ వెంట నడిచిన శెట్టిబలిజ సామాజికవర్గ నాయకులు,కార్యకర్తలు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. ఇంతకాలం తమ చేతి చమురు వదుల్చుకొని పొన్నాడ వెంట ప్రతీ కార్యక్రమంలో పాల్గొన్న శెట్టిబలిజలు ఆలోచనలో పడ్డారు. ఇంకా సుమారు పద్నాలుగు నెలుల కాలం మాత్రమే ఉన్న పదవిని తమ సామాజిక వర్గ మహిళకు కేటాయించ మంటే కాదు, నా సామాజిక వర్గానికే కేటాయిస్తానని పొన్నాడ అనడంతో అతనికి ఉన్న కుల పిచ్చి తమకు లేకుండా పోయిందని ఇంతకాలం తమ కులాన్ని కాదని పొన్నాడ వెంట ఎందుకు నడిచామా అనుకుంటూ ఆవేదన చెందుతున్నారు.కొంత మంది ముందుకు అడుగు వేసి కాట్రేనికోనలో సీనియర్ నాయకుడు ఆధ్వర్యంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసేందుకు సమాయుత్తం అవుతున్నారు. పార్టీ ఓడిపోయిన తరువాత అడపా దడపా నియోజకవర్గంలో కనపడుతూ పార్టీ కార్యక్రమాలకు, కార్యకర్తలకు పొన్నాడకు రాబోవు కాలంలో ఇది మరింత ఇబ్బందికర పరిస్థితి అవ్వవచ్చు. రెండుసార్లు కేవలం అదృష్టం ద్వారా టికెట్టు సంపాదించి సుమారుగా నియోజకవర్గంలో అందరినీ తన గెలుపుకు వాడుకుని అర్ధాంతరంగా వదిలివేసిన పొన్నాడకు ఇది కొత్తేంకాదు. మరలా ఎన్నికల సమయానికి మరొక ఎత్తుగడతో మన ముందుకు వస్తాడు అప్పుడు తేల్చుకుందాం అంటూ శెట్టిబలిజ నాయకులు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. సందట్లో సడేమియాలా మొన్నటివరకూ పొన్నాడ వెంట తిరిగి ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకొరకు పనిచేసిన ఒక రాజుగారు మాత్రం ఎలాగైనా ఎంపిపి పదవిని తెలుగుదేశం పార్టీకి కట్టబెడతానంటూ సవాల్ చేసి, క్యాంపు రాజకీయాలకు తెరలేపారు. ఇప్పటికే కొంతమంది వైసిపి ఎంపిటిసిలను తన వైపుకు తిప్పుకుని తన ఫాంహౌసుకు తరలించేసారు. మరికొంత మందిని కూడా తరలించే యోచనలో ఉన్నారు. ఎంపిటిసిగా గెలిచినా పొన్నాడ ఎలాగూ పట్టించుకోలేదు అసలు ఇప్పటివరకూ ఎవరూ తమను పట్టించుకోక పోవటంతో సరదాగా క్యాంపుకు వెళ్లి నాలుగురోజులు ఎంజాయ్ చేసివద్దాం అనే మూడ్ లోకి ఎంపిటిసిలు వెళ్లిపోయారు. మిగతా వైసిపి ఎంపిటిసిలు కూడా క్యాంపుకు తరలివెళ్లే ఆలోచనలో ఉన్నట్లుగా తెలియ వస్తోంది.

# డాక్టర్ లైంగిక వేధింపులు భరించలేక ఫార్మసీ విద్యార్థిని ఆత్మహత్యయత్నం

**- బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యానికి వ్యతిరేకంగా షెల్టన్ జంక్షన్ లో విద్యార్థులు నిరసన, మానవహారం**

**రాజమహేంద్రవరం , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

నగరంలోని ఒక హాస్పిటల్లో ఇంటర్నన్ షిప్పు చేస్తున్న ఒక ఫార్మసీ కాలేజీ విద్యార్థిని ని అదే హాస్పిటల్లో ఒక డాక్టర్ లైగింకంగా వేధించడంతో వేధింపులు భరించలేక ఆ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు విద్యార్థిని చికిత్స పొందుతున్న హాస్పిటల్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సెల్టన్ జంక్షన్లో బొల్లినేని హాస్పిటల్ యాజమాన్యంకు వ్యతిరేకంగా న్యాయం చేయాలని నినాదాలతో మానవ హారం నిర్వహించారు. ఈ ఘటనకు సంబంధిం చి వివరాలు ఇలా ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా జీలుగు మిల్లి మండలం, రాసన్నగూడెం కి చెందిన అంజలి అనే విద్యార్థిని వికాస్ ఫార్మసీ కాలేజీలో బి ఫార్మసీ చదువుతుంది. చివరి సంవత్సరం కావడంతో బొల్లినేని హాస్పిటల్లో ఇంటర్న్ షిప్ చేస్తుంది. ఇదే హాస్పిటల్లో పిఆర్ఓ గా ఉన్న డాక్టర్ దీపక్ ఈ అమ్మాయిని గత కొంతకాలంగా లైంగికంగా వేధిస్తూ ఉన్నట్లు తెలుస్తుంది. ఈ వేధింపుల సంగతిని హాస్పిటల్ యాజమాన్యం దృష్టికి విద్యార్థిని తీసుకువెళ్లింది. దీపక్ రెండుసార్లు భౌతికంగా కొట్టినట్లు తెలుస్తుంది. దీంతో అంజలి తీవ్ర



మనస్తాపం చెంది ఆదివారం నియో వెక్ 10 అనే ఇంజక్షన్ ను ఎక్కించుకొని ఆత్మహత్యయత్నానికి దిగిందని సూసైడ్ లెటర్ రాసినట్లు తోటి విద్యార్థులు చెప్తున్నారు. రెండు రోజుల నుంచి చికిత్స పొందుతున్నప్పటికీ తల్లిదండ్రులను గాని బంధువులు కానీ తోటి విద్యార్థులు కానీ యాజమాన్యం అనుమతించడం లేదని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. తమ అమ్మాయి మృతి చెంది ఉంటుందని ,నిందుతుడిన్ని కాపాడేందుకు యాజమాన్యం వాస్తవాలను దాచుతుందనే తమకు అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు, సంఘాల నాయకులు వాపోతున్నారు . సోమవారం రాత్రి సంబంధిత పోలీస్ స్టేషన్లో కేసు ను రాత్రి ఒంటిగంట వరకు నమోదు చేయలేదని, తమ ప్రాంత ఎమ్మెల్యే తో ఫోన్ చేస్తేనే అప్పుడు నమోదు చేశారని తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలని ,నిందితుడు డాక్టర్ దీపక్ ను అరెస్ట్ చేయాలని , నిర్లక్ష్యం వహించిన హాస్పిటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్ కే బాజీ లాల్ బందోబస్తు నిర్వహించారు.




## ముఖ్యమంత్రి సహాయానిధి
## చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన బత్తుల వెంకటలక్ష్మి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

రాజానగరం మండలంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకున్న పలువురు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కుల ను జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పంపిణీ చేశారు. రాజానగరం మండలం జి.యర్రంపాలెం గ్రామానికి చెందిన కొల్లా వెంకటలక్ష్మి కి రూ. 2,51,069లు, పొన్నాడ వల్లిబాబు కి రూ. 83,968లు, పాత తుంగపాడు గ్రామానికి చెందిన నున్న వీరబాబు కి రూ. 75,432లు, భావనారి వెంకట సత్యసుధాలక్ష్మి కి రూ. 5, 04,486లు, రాధేయపాలెం గ్రామానికి చెందిన మద్దినాల కృష్ణమూర్తి కి రూ. 97, 534లు, చక్రద్వారబంధం గ్రామానికి చెందిన గుత్తుల గంగ కి రూ. 82,048లు, ఫరిజల్లిపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి వీర వెంకట దుర్గా సత్యవతి కి రూ. 21,974లు, నాతిపాం మణికంఠ కి రూ. 60, 295లు,బత్తిన లక్ష్మి కాంతంకి రూ. 31,278లు . యడవిల్లి రాఘవకి రూ. 79,351లు, కానవరం గ్రామానికి చెందిన గుండుబోతుల లక్ష్మి కి రూ. 23,000లు, తోకాడ గ్రామానికి చెందిన గుర్రాల శ్రావణి సంతోషి కి రూ. 2,01,135లు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.



## జనసేన జెండా ఆవిష్కరణ



**కాట్రేనికోన , మార్చి 25, ( ప్రభాతవార్త )**

కాట్రేనికోన మండల పరిధిలో కందికుప్ప సెంటర్ లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసారు .జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయం మేరకు వికలాంగుడు దేశంశెట్టి నాగరాజుచే ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జెండా అవిష్కరణ చెశారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ జన సైనికులు ఆకాశం చంటిబాబు, నూకల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రేఖాడి నరసింహమూర్తి, నూకల రమేష్, నూకల నాని, చింతలపూడి సూరిబాబు,విళ్ళ వాసు, తెలుగు దేశం నాయకులు గెద్దం అరుణ,నూకల మోహన్, గాలిదేవర మంగారావు,సత్యవాడ కృష్ణ, నాట్ర సత్తిబాబు,కోట బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# పల్లె బాటలో "జన" ప్రభంజనం


- ప్రజలకోసం
పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ
- ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణ
- పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం
- రాజానగరం నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం..ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ , మార్చి 25, ( ప్రభాతవార్త )**

కోరుకొండ మండలం కోటి గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ గారు కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటిని టచ్ చేస్తూ.. వారి సమస్యలు తెలుసుకుంటూ.. పాదయాత్రగా సాగారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు. కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు గడచిన 10 నెలల్లో తీసుకువచ్చామని అలాగే ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా గంగాలమ్మ తీర్థం



**గండేపల్లి , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

రంగంపేట,గండేపల్లి మండలాల సరిహద్దులో మలిరెడ్డి వారి పొలాలలో కొలువై ఉన్న శ్రీ గంగాలమ్మ తల్లి అమ్మవారి వార్షిక జాతర తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి ప్రతిరూపమైన గరగకు, అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు చేశారు. అనంతరం సుమారు 5 వేల మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లిరెడ్డి కుటుంబీకులు, నాయకంపల్లి, కోటపాడు, తదితర గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి, అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లిరెడ్డి కుటుంబీకులు శ్రీరాములు, సత్యనారాయణ, వీర్రాజు, శ్రీనివాస రావు, చిట్టిబాబు,రామకృష్ణ, రాజేంద్ర,గోలి కొండలరావు,బిక్కిన వీర్రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ

- ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరణ
- పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

కోరుకొండ మండలం కోటి గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు గడచిన 10 నెలల్లో తీసుకువచ్చామని అలాగే ఐటిఐ కళాశాల, డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మృతి



**రాజమహేంద్రవరం సిటీ , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

రాజానగరం పోలీస్ స్టేషన్ పరిధిలో కొంతమూరు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒక పాస్టర్ అనుమానాస్పదంగా మృతి చెందారు. దీనిపై పోలీసు తెలిపిన వివరాలు. విజయవాడ నుండి రాజమహేంద్రవరం మోటారు సైకిల్ పై సోమవారం అర్ధరాత్రి సమయంలో ప్రగడాల ప్రవీణ్ కుమార్ (45) పెట్రోల్ బంక్ సమీపంలో రహదారి ప్రక్కన భారీ శబ్దం తో పడి మృతి చెందారు. స్థానికులు గమనించి పోలీసులు సమాచారం తెలిపారు. పోలీసులు గుర్తు తెలియని వాహనం ఢీ కొని లేదా మోటారు సైకిల్ అదుపు తప్పి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై పాస్టర్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాజమహేంద్రవరం జిల్లా ఆసుపత్రి ఆందోళన చేశారు. మృతుడు శరీరంపై గాయాలు మృతదేహాన్ని పరిశీలిస్తే హత్య భావిస్తున్నామని తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన ప్రదేశంలో సిసి కెమేరాలు, పోస్టుమార్టం నివేదిక ప్రకారం ఆధారంగా కేసు దర్యాప్తు చేశారు. మోటారు సైకిల్ అదుపు తప్పి ప్రమాదం జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై ఎస్ఐ మనోహర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రగతిలో ఇంటెలిజెన్స్ అంశంపై శిక్షణ



**గండేపల్లి , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఇ.సి.ఇ విద్యార్థుల అసోసియేషన్, బ్రెయినోవిజన్ సౌజన్యంతో "ఎడ్జ్ ఎ.ఐ ఐ.ఒ.టి(ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్)ఇంటెలిజెన్స్" వర్క్ షాప్ నిర్వహించామని కళాశాల ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణారావు తెలిపారు. బ్రెయినోవిజన్ రిసోర్స్ పర్సన్ వి. సాయిపవన్, రెండవ రోజు భాగంగా డేటా సిమ్యులేషన్, ప్రీప్రాసెసింగ్ ఎడ్జ్ అనలిటిక్స్ మోడల్ కన్వర్షన్, టెన్సర్ ఫ్లోలైట్, వర్చువల్ ఎడ్జ్ ఎన్విరాన్‌మెంట్‌ల కోసం ఆప్టిమైజేషన్ వ్యూహాలు, సిమ్యులేటెడ్ డేటాపై తేలికపాటి (మెషీన్ లెర్నింగ్) మోడళ్లపై శిక్షణ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ఫాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ సి.హెచ్.వెంకటేశ్వర్లు, ఉప-కోఆర్డినేటర్ పి. రవిశంకర్, విద్యార్థి కోఆర్డినేటర్ పి.సురేష్ వ్యవహరించారని ఇ.సి.ఇ విభాగాధిపతి వి. ప్రశాంత్ తెలిపారు. మేనేజ్మెంట్ డైరెక్టర్ ఎం.వి.హరినాధ్ బాబు, వైస్ ప్రెసిడెంట్ ఎం.సతీష్, డైరెక్టర్ అకడెమిక్స్ డాక్టర్ కె.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరేష్ పాల్గొన్నారు.

## కాకినాడలో గణనీయమైన వృద్ధి దిశగా స్విగ్గీ బోల్ట్ సేవలు

**- ఆహార పంపిణీలో అగ్రగామిగా స్విగ్గీ బోల్ట్**

**కాకినాడ , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

ప్రముఖ మార్గదర్శిక అన్ డిమాండ్ సౌలభ్య వేదిక స్విగ్గీ యొక్క వినియోగదారుల ప్రత్యేకమైన బోల్ట్ సేవలు కాకినాడ లో గణనీయమైన వృద్ధిని సాధించినట్లు స్విగ్గీలోని ఫుడ్ మార్కెట్ ప్లేస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ సిధార్థ్ భకూ తెలిపారు. స్విగ్గీ యొక్క శీఘ్ర ఆహార డెలివరీ సేవ బోల్ట్ కాకినాడ నగరంలో పెద్ద ఎత్తున వృద్ధిని నమోదు చేసిందన్నారు. నగరంలోని ప్రజలు ఆహార పంపిణీకి సంబంధించి నెల నెలకు ఆర్డర్ వృద్ధిని 27 శాతం బోల్ట్ సాధించిందన్నారు.ఫుడీస్ అల్పాహారం, భోజనం, స్నాక్స్, డిన్నర్, అర్ధరాత్రి కాటుతో విస్తరించి ఉన్న 3,000 కి పైగా వస్తువుల నుండి ఎంచుకోవచ్చు అన్నారు. బోల్ట్ బై స్విగ్గీ 10 నిమిషాల్లో పంపిణీ చేసిన తాజా ఆహారాన్ని వాగ్దానం చేస్తుందని, ఇప్పటికే 50 శాతం కాకినాడ రెస్టారెంట్లు బోల్ట్ లో భాగస్వామ్యం అయ్యాయన్నారు.అల్పాహారం, భోజనం, స్నాక్స్, విందు అర్ధరాత్రి కూడా అగ్ర వేగంతో పంపిణీ చేయబడిన అనేక వస్తువుల నుండి ఆహార పదార్థా లు ఎంచుకోవచ్చునని చెప్పారు. ముఖ్యంగా భోజన ఆర్డర్లు మొత్తం బోల్ట్ ఆర్డర్లలో 39 శాతం, తరువాత విందు 33 శాతం వద్ద ఉంటుందన్నారు. స్విగ్గీ యొక్క బోల్ట్ కేవలం వేగం గురించి మాత్రమే కాకుండా, రెస్టారెంట్లు ఆప్టిమైజ్ చేసిన వర్క్‌ఫ్లోలు, వేచి ఉన్న సమయాలు పునరావృత ఆర్డర్‌లలో పెరుగుదలను చూస్తున్నాయని చెప్పారు. ప్రఖ్యాత స్థానిక బ్రాండ్లు యాతి రెస్టారెంట్ మరియు శ్రీనివాసా ప్యూర్ వెజ్ బోల్ట్‌ను ప్రభావితం చేస్తున్నాయని, వారి రోజువారీ ఆర్డర్‌లలో వేగంగా స్కేల్-అప్‌ను చూశాయన్నారు. బోల్ట్‌ను క్లిష్టమైన రెవెన్యూ డ్రైవర్‌గా బలోపేతం చేశామన్నారు. ఎప్పటికప్పుడు ప్రాచుర్యం పొందిన బిర్యానీ అయినా లేదా ప్రసిద్ధ చేప పులుసు అయినా, తాము కాకినాడ నగరంలోని వినియోగదారులకు ప్రియమైన వంటలను మరింత అందుబాటులో ఉంచామని చెప్పారు.

## సమాచారానికి నోచుకోని అటవీ ఉన్నతాధికారుల తనిఖీ

**రౌతులపూడి , మార్చి 25, ( ప్రభాతవార్త )**

అటవీశాఖ ఉన్నతాధికారులు సిసిఎఫ్ఓ, డిఎఫ్ఓ స్థానిక సిబ్బందితో కలిసి మండలంలోని అనంతారం ఫారెస్ట్ బీట్ లోని సమీపక్వారీ ప్రాంత సరిహద్దుల తనిఖీ చేశారు. క్వారీ యాజమాన్యం అటవీ భూములో బూడిదను వేసి దుర్వినియోగం చేస్తుందని ఉప్పంపాలెం గ్రామానికి చెందిన రైతు నెల రోజుల క్రిందట సి సి ఎఫ్ ఓ కు ఫిర్యాదు చేశారు. దీనిపై మంగళవారం ఉన్నతాధికారులు విచ్చేసి సరిహద్దుల పటంను పరిశీలించారు.

# పోషన్ బి, పడాయి బి పై శిక్షణతరగతులు ప్రారంభం

**రౌతులపూడి , మార్చి 25, ( ప్రభాతవార్త ) :**

రౌతులపూడి మండల పరిషత్ సమావేశహాలు యందు అంగన్వాడీ కార్యకర్తలకు పోషన్ బి, పడాయి బి పై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీపీ గంటి మళ్ల రాజ్యలక్ష్మి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. శిక్షణ ద్వారా తెలుసుకున్న విషయాలను అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు అందించాలన్నారు. పిల్లలను తీర్చిదిద్దడానికి శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. శంకవరం ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం సమూల మార్పులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మూడు రోజుల శిక్షణకు హాజరై అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అక్రమ వలసదారుల ఏరివేతకు చర్యలు

## ట్రంప్ ప్రకటనతో గ్రీన్‌కార్డు దారుల్లో ఆందోళన




**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికాలో అక్రమ వలసదారుల ఏరివేత లక్ష్యంగా డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. ఈ దిశగా సోషల్ మీడియా ఖాతాలపై దృష్టి పెట్టిన ట్రంప్ ప్రభుత్వం.. ఆ పరిధిని మరింత విస్తరించాలని ప్రతిపాదించింది. దానికింద అమెరికాలో నివసిస్తోన్న గ్రీన్‌కార్డుదారులంతా తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అప్పగించాల్సి రావొచ్చని తెలుస్తోంది. ఇప్పటికే వీసా దరఖాస్తుదారులు యుఎస్ సిటిజెన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు తమ ఖాతా వివరాలను వెల్లడించాల్సి ఉంది. కొత్త ప్రతిపాదన అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తోన్న, శాశ్వత నివాసం, ఆశ్రయం కోరుతున్న వారికి వర్తిస్తుంది. ఈ ప్రక్రియ మెరుగైన గుర్తింపు ధ్రువీకరణను సాధ్యం చేస్తుందని, దేశ భద్రతకు సంబంధించిన ముప్పును నివారించేందుకు దోహదం చేస్తుందని అమెరికా ప్రభుత్వం గత నోటీసుల్లో పేర్కొంది. గ్రీన్‌కార్డు పొందినంత మాత్రాన వారికి అమెరికాలో ఎల్లకాలం ఉండిపోయే హక్కు లేదు అంటూ అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు లక్షల మంది వలసదారుల్లో, ముఖ్యంగా భారత సంతతి వారిలో గుబులు రేపుతోంది. దీనికి అనుగుణంగానే గత కొన్ని వారాలుగా అమెరికా తమ వలస చట్టాలను కఠినతరం చేయడం వలసదారుల్లో ఆందోళనను పెంచుతోంది ఇక తాజా ప్రతిపాదన కింద.. అమెరికా విధానాలు విమర్శించేవారు ఆ దేశాన్ని తమ నివాసంగా మార్చుకోకుండా నిరోధించే వీలు కలుగుతుంది. అమెరికాలో చట్టబద్ధంగా నివసిస్తూ, యుఎస్-భారత్ సంబంధాల్లో కీలకమైన పాత్ర పోషిస్తోన్న పలువురు భారత సంతతి వ్యక్తులపై ఈ ప్రతిపాదనలు ప్రభావం చూపేలా ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే రాజకీయ అంశాలపై స్వేచ్ఛగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే పరిస్థితి లేకుండా పోతుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇటీవల యుఎస్ ఇమ్మిగ్రేషన్ అటార్నీ అధికారులు కీలక అడ్వైజరీ జారీ చేశారు. హెచ్-1బి, ఎఫ్-1, గ్రీన్‌కార్డు కలిగిన భారతీయులు ప్రయాణాల్లో అప్రమత్తత పాటించాలని సూచించారు. వీరు అమెరికాలో ప్రవేశించే, నిష్క్రమించే సమయంలో తనిఖీలు మరింత ఎక్కువగా ఉంటాయని, సహనంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాలకు చెందిన పౌరులు అమెరికాలోకి రాకుండా నిషేధం విధించాలని ట్రంప్ సర్కారు ప్రణాళికలు సిద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ ఈ ఆంక్షల జాబితాలో లేనప్పటికీ అమెరికా వెలుపల ప్రయాణాలు చేయాలనుకునే భారతీయులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే అమెరికా ప్రజల రక్షణకు సంబంధించిన పలు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకాలు చేశారు. 'గత నాలుగేళ్లలో అమెరికాలో అక్రమ వలసదారులు పోటెత్తారు. లక్షల మంది సరైన పత్రాలు లేకుండానే మన సరిహద్దులు దాటి దేశంలోకి వచ్చారు. ఆ తర్వాత ఇక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారు. అందుకే అక్రమ వలసదారుల కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం' అని ట్రంప్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# లోక్‌సభలో ఆర్థికబిల్లు 2025 ఆమోదం



**న్యూఢిల్లీ, మార్చి 25:** బడ్జెట్‌సమావేశాల్లో కొత్తగా ప్రవేశపెట్టిన ఆర్థికబిల్లు 2025ను లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లులో తెచ్చిన 35 ప్రభుత్వ సవరణలు కూడా ఆమోదం పొందాయి. వీటిలో ఆన్‌లైన్ వ్యాపారప్రకటనలపై నిషేధించిన ఆరుశాతం డిజిటల్ పన్నుపైనా సవరణలు తెచ్చారు. ఆర్థిక బిల్లును ఆమోదించడం ద్వారా లోక్‌సభలో బడ్జెట్ ఆమోదం ప్రక్రియను పూర్తి చేసినట్లయింది. ఎగువ సభలో ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత 2025-26 బడ్జెట్‌ప్రక్రియ మొత్తం పూర్తయినట్లు అవుతుంది. కేంద్ర బడ్జెట్ కొతనత సంవత్సరానికిగాను 50.65 లక్షలకోట్లు వ్యయంగాచూపించిన సంగతి తెలిసిందే. ప్రస్తుత సంవత్సరం కంటే అంచనాబడ్జెట్‌లో 7.4శాతం పెరుగుదల నమోదయింది. మూలధన వ్యయం వచ్చే ఆర్థిక సంవత్సరానికిగాను రూ.11.22 లక్షలకోట్లు ఉంటుందని, మొత్తంగా మూలధన వ్యయం 15.48 లక్షలకోట్లుగా కేంద్ర ఆర్తికశాఖ తన పద్దుల్లో చూపించింది. స్థూల పన్ను లరాబడి రూ.42.70 లక్షలకోట్లు కాగా రుణాలు ఇతరత్రా సమీకరణల ద్వారా రూ.14.01 లక్షల కోట్లు ఉన్నాయి. బడ్జెట్ పత్రాలప్రకారం కేంద్ర ప్రాయోజిత పథకాలకోసం రూ.5,41,850.21 కోట్లు కేటాయించారు. ఇక కేంద్ర పథకాలకోసం రూ.16.29 లక్షలకోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో మూలధనవ్యయం పెరుగుదలకు అనేక కారణాలను పొందుపరిచారు. మార్కెట్ రుణాలకు వడ్డీచెల్లింపులు, ట్రెజరీ బిల్లులు, బాహ్య రుణాలు, చిన్నమొత్తాల పొదుపు, ప్రావిడెంట్ ఫండ్స్, సాయుధ దళాలకు మరింతగా ఎక్కువ నిధులు అవసరం రావడం, మూలధన వ్యయం, ఉపాధి కల్పన పథకానికి మరింతగా కేటాయింపులు వంటివి పెరిగాయని కేంద్రం చెపుతోంది. ఇక రాష్ట్రాల వాటా నిధులు బదలీపరంగా రాష్ట్రవాటాలు, గ్రాంట్లు,రుణాలు, కేంద్ర ప్రాయోజితపథకాల నిధులువంటి వాటికోసం రూ. 25, 01,284 కోట్లు అవుతాయని అంచనా వేసారు. కొత్త బడ్జెట్‌లో ఆర్థికలోటు4.4శాతంగా ఉంటుంది. ప్రస్తుతం ఈలోటు 4.8శా తం గా ఉంది. ఇక 2025-26 సంవత్సరానికి గాను జిడిపి రూ.3,56,97,923కోట్లుగా అంచనా వే సారు. సవరించిన అంచనాలకంటే 10.1శాతం ఎక్కువగా ఉన్నట్లు బడ్జెట్ పత్రాల్లోనే స్పష్టం చేసారు.

# యుఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు పుతిన్ బహుమానం



**మాస్కో, మార్చి 25:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ఆపి శాంతిని నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ ట్రంప్‌నకు ఓ కానుకను బహూకరించారట. ఈ విషయాన్ని క్రెమ్లిన్ స్వయంగా ధ్రువీకరించింది. ఇటీవల ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ మాస్కోలో పర్యటించారు. ఈ సమయంలో విట్‌కాఫ్‌కు ట్రంప్ చిత్రపటాన్ని ఇచ్చి దాన్ని ట్రంప్‌నకు అందించాలని కోరినట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వివరించారు. విట్‌కాఫ్ గతవారం ఓ ఇంటర్వ్యూలో ఇదే విష యాన్ని పేర్కొంటూ ఆ బహుమతిని అం దమైనదిగా అభివర్ణించారు. 2018లో ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చాక పుతిన్ ఒక సాకర్ బంతిని ట్రంప్‌నకు బహూకరించారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. పెన్సిల్వేనియాలో ప్రచారంలో ఉండగా 20 యేళ్ల యువకుడు జరిపిన కాల్పుల్లో.. ట్రంప్ చెవికి స్వల్పంగా గాయమైంది. భద్రతా సిబ్బంది వెంటనే ట్రంప్ చుట్టూ రక్షణగా చేరి.. వేదికపై నుంచి దించి ఆస్పత్రికి తరలించారు. ఆ ఘటన అప్పట్లో సంచలనమైంది. ఆ విషయం తెలుసుకున్న పుతిన్ ట్రంప్ క్షేమం కోసం అప్పుడు ప్రార్థనలు చేశారని ఇటీవల విట్‌కాఫ్ పేర్కొన్నారు. స్థానిక చర్చికి వెళ్లి, మత గురువును కలిసి, అధ్యక్షుడి కోసం ప్రార్థించారని తెలిపారు. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పేందుకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగా 30 రోజుల కాల్పుల విరమణను ప్రతిపాదించారు. దీనికి ఉక్రెయిన్ అంగీకరించగా మాస్కో సూత్రప్రాయంగా ఓకే చెప్పింది. ఈ క్రమంలో ఇరు దేశాల అధ్యక్షులతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులపాటు దాడులు నిలిపివేయాలని పుతిన్‌కు సూచించగా ఆయన అంగీకరించారు. అయితే, ఒప్పందం జరిగిన జరిగిన కొన్ని గంటలకే అది ఉల్లంఘనకు గురైంది. ఇదిలా ఉండగా సౌదీ అరేబియాలోని జెడ్డాలో కాల్పుల విరమణకు సంబంధించిన చర్చలు ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో పురోగతి సాధించడం కష్టమని దిమిత్రీ పెస్కోవ్ వ్యాఖ్యానించారు. నల్లసముద్రంలో వాణిజ్య నౌకల భద్రతే తమకు కీలకమన్నారు.

# పరీక్షకోసం బస్సు వెనుకపరుగెత్తిన 12వ తరగతి బాలిక

## వీడియో వైరల్ కావడంతో బస్సు డ్రైవర్, కండక్టర్ల సస్పెన్షన్




**తిరుపత్తూరు, మార్చి 25:** పరీక్షలకు హాజర య్యేందుకాను బస్సుకోసం వేచి ఉన్న 12వ తరగతి విద్యార్థిని బస్సును పట్టుకునేందుకు బస్సువెంట పరుగెత్తిన వైనంపై ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని బస్సు ఆమె ఎక్కేందుకు అనువుగా ఆపకుండా ముందుకు కదలడంతో బస్సును పట్టుకునేందుకు ఆమె బస్సువెంట పరుగులుతీసింది. తమిళనాడులోని కథకొట్టయి ప్రాంతంలో జరిగిన ఈసంఘటన ప్రభుత్వం దృష్టికి రావడంతో డ్రైవర్‌ను వెంటనే సస్పెండ్ చేసింది. బస్సువెనుక పరుగెత్తుతున్న విద్యార్థినిని చూసి ఎట్టకేలకు డ్రైవర్ బస్సు ఆపి ఆమెను ఎక్కించుకున్నప్పటికీ బస్టాప్‌లో పరీక్షల సమయంలో విదార్థినులపట్ల వ్యవహరించిన తీరుపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. మంగళవారం ఉదయం జరిగిన ఈ సంఘటన సోషల్‌మీడియాలో వైరల్ అయింది. వైరల్ అయిన ఈ విడియోను చూసిన రవాణాశాఖ వెంటనే డ్రైవర్ మునిరాజ్‌ను సస్పెండ్ చేసింది. కండక్టర్ అశోక్‌కుమార్‌ను విధులనుంచి తొలగించింది. కండక్టరు కాంట్రాక్టు ఉద్యోగి కావడంతో వెంటనే విధులనుంచి తొలగించింది. ఈ బాలిక నిమ్మియంబట్టు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతోంది. అదే ఆమెకు పరీక్షా కేంద్రం కూడా ఉంది. కొథకొట్టై స్టాప్‌నుంచి మూడు కిలో మీటర్ల దూరం ఉంటుంది. బస్సును ప్రతి స్టాప్‌లోను ఆపాల్సిన బాధ్యత డ్రైవర్‌దేనని ప్రయాణికులు లేకపోయినా స్టాప్‌లో ఆగివెళ్లాలని అధికారులు చెప్పారు. పరుగెత్తి వస్తున్న బాలికను చూసి కండక్టర్ డ్రైవర్‌ను హెచ్చరించాల్సి ఉందని ఇద్దరూ కూడా విధుల్లో నిర్లక్ష్యం వహించినందున వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. బస్సు ఫైనల్ స్టేజికి చేరుకునేలోపే వారిపై చర్యలు తీసుకున్నారు. అయితే ఆ బాలిక సకాలంలోనే పరీక్షలకు హాజరుకాగలిగిందని రవాణాశాఖ అధికారులు చెప్పారు.

# కెనడా ఎన్నికల్లో భారత్,చైనాల జోక్యం

## కెనడా నిఘా సంస్థ డిప్యూటీచీఫ్ హెచ్చరికలు

**న్యూఢిల్లీ, మార్చి 25:** కెనడా జాతీయ ఎన్నికల్లో భారత్,చైనాలు జోక్యం చేసుకునే ప్రమాదం ఉందని కెనడా నిఘా వేగులు అక్కడి ప్రధానికి సమాచారం అందించారు. వచ్చే నెల 28వ తేదీ కెనడా పార్లమెంటు ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. కెనడా సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ సిఎస్ఐఎస్ వనెస్సా ల్లాయిడ్ మాటాడుతూ ఈ రెండుదేశాలు విస్తృతంగా కృత్రిమ మేధను వినియోగిస్తున్నాయని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించి తమకు అనుకూలమైన పార్టీలకోసం ఇప్పటినుంచే ఈ దేశాలు కుట్రలు చేసే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు. ప్రధాని మార్క్ కార్నీ ముందస్తు ఎన్నికలను ప్రకటించడంతో ముందునుంచే కెనడా నిఘా సంస్థలు ఇతర దేశాల ప్రమేయంపై ఆరా తీస్తున్నాయి. కెనడా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో భారత్ జోక్యంచేసుకునే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని, భౌగోళికంగా భారత్‌కు పరపతి ఎక్కువ ఉన్నందున తమ దేశ ఎన్నికల్లో జోకనయంచేసుకునే ప్రమాదం లేకపోలేదని నిఘా సర్వీస్ డిప్యూటి డైరెక్టర్ హెచ్చరించారు. అంతేకాకుండా పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్‌చైనా (పిఆర్‌సి)కూడా కృత్రిమమేధ టూల్స్‌ను వినియోగించి కెనడా ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ప్రమాదం ఎక్కువ ఉందని హెచ్చరించారు. ముందుగా సోషల్ మీడియాను ఉపయోగించి తన ఆసక్తులు, ప్రాధాన్య తలను ప్రచారం చేస్తుందని, చైనా జాతి, సంస్కృతిక, మతపరమైన కెనడా కమ్యూనిటీల్లో వారిని తమ వైపు తిప్పుకుని తమకు అనుకూలమైన వ్యక్తులకు ఓట్లువేసేవిధంగా చర్యలుచేపట్టిందన్నారు. తాజాగా ఆయన చెపుతున్న వివరాలు తమకు అందిన విశ్వసనీయ సమాచారం అని భారత్,చైనాల జోక్యం ఎక్కువ ఉంటుందన్నారు. కెనడాలో భారతీయ సంతతి ప్రజానీకం మరింత ఎక్కువమంది ఉన్న సంగతి తెలిసిందే. భారత్ నిషేధిత సంస్థగా పేర్కొంటున్న ఖలిస్తానీ ఫోర్స్ కెనడా అడ్డాగా కార్యకలాపాలు సాగిస్తోంది. ఇక్కడినుంచే విదేశాలకు విస్తృతం అవుతున్నదని భారత్ కూడా వాదిస్తోంది. వీటికితోడుగా చైనా జనాభా కూడా కెనడాలో గణనీయంగా ఉంది. ఉత్తర అమెరికా దేశం అయిన కెనడా ఇపుడు అమెరికానుంచి కూడా హెచ్చరికలు అందుకుంటున్నది. ట్యారిఫ్‌లు పెంచుతామని ట్రంప్ హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసలు కట్టడిచేయకపోతే 51వ రాష్ట్రంగా అమెరికాలో చేరిపోవాలని, కెనడా ప్రధాని అయినా అధ్యక్షుడు అయినా ఇక 51వ రాష్ట్ర గవర్నర్‌గా కొనసాగుతారని తీవ్రస్థాయిలో హెచ్చరికలుచేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వచ్చే నెల 28వ తేదీ జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత్,చైనాల జోక్యం ఎక్కువ ఉంటుందని కెనడా ముందునుంచే హెచ్చరికలు చేస్తోంది.



# వర్షాకాల సమావేశాల్లో కొత్త ఆర్థిక బిల్లు

## కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, మార్చి 25:** కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఆర్థికబిల్లు 2025పై లోక్‌సభలో జరిగిన చర్చల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పార్లమెంటు సెలక్ట్ కమిటీ పరిశీలనలో ఉన్న ఈ బిల్లును వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెడతామని చెప్పారు. వాస్తవానికి ఈ బిల్లును గత ఫిబ్రవరి 13వ తేదీ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సెలెక్ట్ కమిటీ తననివేదికను పార్లమెంటు వర్షాకాల సమావేశాల తొలిరోజే పార్లమెంటుకు అందచేస్తుందని, ఆ తర్వాత వర్షాకాల సమావేశాల్లోనే ఈబిల్లును చర్చకు ప్రవేశపెడతామని చెప్పారు. వర్షాకాల సమావేశాలు జులైలో ప్రారంభం అయి ఆగస్టు నెలాఖరువరకూ జరుగుతాయి. సరళీకృతంచేసిన ఆదాయపు పన్ను బిల్లు 1961నాటి పాత ఆదాయపు పన్ను చట్టంతోపోలిస్తే సులువుగా అందరికీ అర్థం అయ్యేలా రూపొందించామని మంత్రి చెప్పారు. అంతేకాకుండా కొత్త బిల్లు వల్ల లిటిగేషన్‌కూడా తగ్గుతుందని వెల్లడించారు. కొత్తబిల్లు సుమారు 2.6 లక్షల పదాలతో ఉందని, పాతచట్టం అయితే 5.12 లక్షల పదాలతో ఉందని ఆమె చెప్పారు. అలాగే కొత్తచట్టంలో సెక్షన్లు కూడా 819 నుంచి 356కి తగ్గించారు. అలాగే అధ్యా యాలు కూడా 47 నుంచి 23కి తగ్గించినట్లు తెలిపారు. ఆదాయపు పన్ను బిల్లు 2025లో 57 పట్టికలు ఉన్నాయని ప్రస్తుతం ఉన్న చట్టం లో 18 పట్టికలు మాత్రమే ఉన్నాయని అలాగే 1200 ప్రొవిజన్లు, 900 వివరణలను తొల గించినట్లు చెప్పారు.

# విదేశంలో బంగారం కొనుగోలుకు హవాలా డబ్బు వినియోగం

## కన్నడ నటి రన్యారావు కేసులో మరో కీలక విషయం



**బెంగళూరు, మార్చి 25:** దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసులో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. విదేశంలో ఆమె బంగారం కొనుగోలు చేసేందుకు హవాలా డబ్బును వినియోగించినట్లు విచారణలో తేలింది. స్వయంగా రన్యారావు దీన్ని అంగీకరించినట్లు డిఆర్ఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. బంగారం కొనుగోలు కోసం హవాలా మార్గాల ద్వారా నగదు బదిలీ చేసినట్లు రన్యారావు అంగీకరించారని డిఆర్ఐ తెలిపింది. నటి బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా డిఆర్ఐ తమ విచారణలో తేలిన విషయాలను న్యాయస్థానానికి వివరించింది. కాగా అక్రమంగా బంగారాన్ని తీసుకొస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్టులో రన్యారావు అధికారులకు చిక్కిన సంగతి తెలిసిందే. ఆమెను మార్చి 3న అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్‌రాజ్‌కు ఆమె ఆర్థిక సహాయం చేసినట్లు విచారణలో తేలింది. ఆమె పంపిన డబ్బుతోనే అతడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని అధికారులు ఆరోపించారు. బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసే వారని పేర్కొన్నారు. హోటల్ వ్యాపారి తరుణ్ రాజ్, రన్యారావు స్నేహితులని, వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సి అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని తెలిపారు. వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని విచారణలో తేలింది. ఈ స్మగ్లింగ్ కేసులో రోజుకో కొత్త విషయం బయటకొస్తోంది. ఆమె హవాలా మార్గల్లో నగదు చెల్లించి బంగారం కొనుగోలు చేసినట్లుతాజాగా డిఆర్ఐ అధికారులు ఆరోపించారు.



## జస్టిస్ వర్మ వ్యవహారంపై అఖిలపక్షం సమావేశం: ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

**న్యూఢిల్లీ, మార్చి 25:** ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడినఘటన పెనుసంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. విచారణకమిటీ ఓపక్క దర్యాప్తుచేస్తోంది. ఇదే అంశంపై చర్చించేందుకు తాజాగా ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్‌ధన్‌ఖడ్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు. ఇది చాలా క్లిష్టమైన అంశమని రాజ్యసభాపక్షనేత, ప్రతిపక్షనేతతో చర్చించానని అఖిలపక్ష సమావేశంనిర్వహిస్తే మంచిదని వారు సూచించారని తెలిపారు. వారి అభిప్రాయాన్ని గౌరవించి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా జస్టిస్ యశ్వంత్‌వర్మ ఇంట్లో అగ్నిప్రమాదంసందర్భంగా ఈనోట్లకట్టలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే సుప్రీంకోర్టు సిజెఐ ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసారు.

## వీసా ఫీజులు పెంచిన బ్రిటన్ సర్కార్!

**లండన్, మార్చి 25:** పర్యాటక వీసాలతోపాటు ఉన్నత చదువులకోసం బ్రిటన్‌కువెళ్లే విద్యార్థులపై ఆర్థికభారం పెరుగుతోంది. విద్యార్థి, విజిటర్‌సహా అన్ని కేటగిరీల వీసాఫీజులను పెంచుతున్నట్లు యుకెప్రభుత్వం వెల్లడించింది. ఈ కొత్త ఛార్జీలు 2025 ఏప్రిల్ 9నుంచి అమలులోకి వస్తాయని వెల్లడించింది. విద్యార్థి వీసాలపై గతంలో 115 పౌండ్లు ఉంటే పది శాతం పెరిగి 127 పౌండ్లకు చేరింది. అదే రెండేళ్ల కాలపరిమితి వీసారుముకూడాప ఎంచారు. విద్యార్థి వీసాలపై ఈపెరుగుదల ప్రభావం కనిపిస్తుంది. ప్రధాన దరఖాస్తుదారుసహా వారి డిపెండెంట్లు ప్రస్తుతం 490 పౌండ్లు చెల్లించాల్సి ఉండగా త్వరలో అది 524 పౌండ్లకు చేరనున్నది. చైల్డ్‌స్టూడెంట్లకు ఇదే పెంపు వర్తిస్తుంది. ఆరునెలలనుంచి 11నెలల స్వల్ప కాలపరిమితి ఇంగ్లీషు కోర్సు చదివే విద్యార్థుల ఫీజుకూడా 14 పౌండ్లుపెరిగింది.

# పిఎంకిసాన్‌లో అనర్హులను ఏరివేస్తున్నాం..

## పార్లమెంటులో వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**న్యూఢిల్లీ, మార్చి 25:** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన పిఎంకిసాన్‌సమ్మాన్‌నిధి పథకంలో అనర్హుల ఏరివేతపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని ఈక్రమంలోనే ఇప్పటివరకూ అనర్హులనుంచి రూ.416 కోట్లు రికవరీచేసినట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పిఎం కిసాన్‌పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికిరూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లోప్రారంభం అయిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకూ 19 విడతల్లో రూ.3.68 లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేసారని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే ఈప థకం ప్రారంభంలో స్వీయ ధృవీకరణ ఆధారంగా లబ్దిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్‌సీడింగ్ పూర్తిచేయగా ఆధార్, ఆదాయపు పన్నుశాఖ ఆర్థిక మంత్రిత్వ శాఖవద్ద ఉన్న సమాచారంతో అన ర్హులను ఏరివేసే కార్యక్రమం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈక్రమంలో ఐటి చెల్లింపుదారులు ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు దీనికింద లబ్దిపొందితే వారినుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలి తప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఇదిలా ఉంటే ఈ పథకం ద్వారా లబ్దిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిరంతరం కొనసా గుతుందని, పీఎం కిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టరు చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్ వెల్లడించారు.

# లక్ష కోట్లతో ఢిల్లీ ప్రభుత్వ బడ్జెట్

## రూ.31వేల కోట్లకు పెరిగిన మూలధన వ్యయం

## అటల్ క్యాంటీన్లు, మహిళలకు సాయం కీలక అంశాలు

## గతప్రభుత్వం కంటే మెరుగైన పాలన ఇస్తామన్న సిఎం రేఖాగుప్త



**న్యూఢిల్లీ,మార్చి 25:** రెండున్నరదశాబ్దాల తర్వాత ఢిల్లీ పీఠంపై కాషాయజెండా ఎగురవేసిన బిజెపి రేఖాగుప్త ప్రభుత్వం మొదటిసారి తన బడ్జెట్‌నుప్రవేశపెట్టింది. పది కీలక విభాగాలపై దృష్టిపెట్టి ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు సీఎం రేఖాగుప్తా వెల్లడించారు. మౌలికవనరుల వృద్ధి, మంచినీరు, విద్యుత్; రోడ్ల అభివృద్ధి వంటి మౌలిక సౌకర్యాలను అత్యంత ప్రాధాన్యతా క్రమంలో వృద్ధిచేయాలని నిర్ణయించినట్లు ఆమె అసెంబ్లీలో చెప్పారు. ఆర్థికశాఖను ముఖ్యమంత్రే నిర్వహిస్తుండటంతో ఢిల్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ముఖ్యమంత్రి తన బడ్జెట్‌లో మూలధన వ్యయం ఈసారి 28 వేలకోట్లకు పెంచినట్లు ప్రకటించారు. గత ఏడాది కేవలం 15 వేల కోట్లు మాత్రమే ఉన్న మూలధన వ్యయం గణనీయంగా పెంచామన్నారు. 2025-26 బడ్జెట్ లక్షకోట్లకుగా ఉంటుందని గత ఏడాది కంటే 31.5 శాతం పెరిగిందని ఇదొక చరిత్రాత్మక బడ్జెట్ అన్నారు. ఢిల్లీలో అటల్‌క్యాంటీన్ల ఏర్పాటుకోసం రూ.100 కోట్లు కేటాయించామని, నగరంలో 100 అటల్ క్యాంటీన్లు ఏర్పాటుచేస్తామన్నారు. మురికివాడల వృద్ధికోసం మౌలిక సౌకర్యాల కల్పనకు రూ.696 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా కొత్త బడ్జెట్‌లో ఢిల్లీ ఎన్సీఆర్ కనెక్టివిటీ కోసం రూ.1000 కోట్లు కేటాయిం చామన్నారు. మహిళలకు నెలనెలా రూ.2500 ఆర్తికసాయం కోసం బడ్జెట్‌లో 5100 కోట్లు కేటాయించామని చకెప్పారు. పిఎం జన్ ఆరోగ్య యోజనకింద 2144 కోట్లు కేటాయించామని చెప్పారు.

# జమిలి ఎన్నికలపై జెపిసి కాలపరిమితి పొడిగింపు



**న్యూఢిల్లీ, మార్చి 25:** జమిలి ఎన్నికల కోసం లోక్ సభలోప్రవే శపెట్టిన రాజ్యాం గ సవరణ బిల్లుపై అధ్యయనానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. బిజెపి ఎంపి పిపిచౌదరి ప్రతిపాదించిన తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. వర్షాకాల సమావేశాల చివరివారంలో తొలిరోజు వరకూ గడువు పొడిగించింది. దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వ హించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలోప్రవేశపెట్టిన అంశం తెలిసిందే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగేలా ఉన్నందున సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. దీనితో 39 మంది ఎంపి లతో జెపిసి కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసారు. లోక్‌సభ నుంచి 27 మంది రాజ్యసభనుంచి 12 మందిస భ్యులున్నారు. వచ్చేనెల నాల్గవ తేదీతో ఈ కమిటీ కాలపరిమితి ముగియడంతో పదవీకాలం పెంచాలని ఛైర్మన్‌ప్రతిపాదించారు. ఈ అంవంపై పలువురు న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిగాయి ఇప్పటికే సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ రంజన్‌గగోయ్,ప్రఖ్యాతన్యాయకోవిదుడు హరీశ్ సాల్వే, ఢిల్లీహైకోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎపి షాలు కమిటీముందు హాజరయి తమ అభిప్రాయాలుతెలిపారు. జెపిసిగడువు పొడిగించే తీర్మానానికి లోక్‌సభ తాజాగా ఆమోదం తెలిపింది.

# తీహార్ జైలు మరో చోటుకు మార్పు

## ప్రకటన చేసిన ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్త




**న్యూఢిల్లీ, మార్చి 25:** ఆసియాలోనే అతిపెద్దదైన తీహార్ జైలును మరో చోటుకు మార్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఒక ప్రకటన చేశారు. ఢిల్లీ సరిహద్దుల్లో దీనిని ఏర్పాటు చేసేలా ఓ సర్వే, కన్సల్టెన్సీ సర్వీసుల ఏర్పాటుకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. జైలు విస్తీర్ణం, అందులో ఉంచే ఖైదీల కారణంగా దాని చుట్టుపక్కల నివసించేవారి భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఢిల్లీ సిఎం చెప్పారు. ఈ కారాగారాన్ని 1958లో నిర్మించారు. మొత్తం 9 జైళ్లతో 400 ఎకరాల్లో ఇది విస్తరించి ఉంది. 1966లో దీని నిర్వహణను పంజాబ్ ప్రభుత్వం నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. దేశ రాజధానిలో ప్రధాన జైలుగా ఇది ఉంది. ఢిల్లీలో ప్రస్తుతం 19వేల మంది ఖైదీలు ఉండగా, తీహార్, మండోలి, రోహిణి ఈ మూడు జైళ్లు 10 వేల మంది ఖైదీల సామర్థ్యంతో ఉన్నాయి. ఇటీవలే ఖైదీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఖైదీలు జైలు లోపల ఫోన్ల వినియోగాన్ని నిరోధించేందుకు ఆరు చోట్ల 15 జామర్లను పెడుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 'నీలఖి'కి యంగ్ సెన్సేషన్ అవార్డ్

'బ్యూటీ' చిత్రంతో నీలఖి త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ సినిమాను గీతా సుబ్రమణ్యం, హలో వరల్డ్ ఫేమ్ వర్ధన్ తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో అంకిత్ కొయ్య, నీలఖి హీరో హీరోయిన్లుగా నటించారు. నీలఖి తెలుగులోకి పరిచయం కాక ముందే ఒడిశాలో తన సత్తాను చాటుకుంటున్నారు. ఒడిశాలో నంబర్ వన్ ఛానెల్ అయిన తరంగ్ టీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన తరంగ్ సినీ ఉత్సవ్ కార్య క్రమంలో యంగ్ సెన్సేషన్ ఆఫ్ ది ఇయర్ డెబ్యూ ఫీమేల్ కేటగిరీలో నీలఖికి అవార్డు వచ్చింది. ఇక తెలుగులోనూ నీలఖి తన మార్క్ వేసుకుంటారని బ్యూటీ టీం ఎంతో నమ్మకంగా ఉంది. ఇప్పటికే రిలీజ్ చేసిన బ్యూటీ పోస్టర్లు, టీజర్‌లో నీలఖి అందరినీ ఆకట్టుకున్నారు. ఎమోషన్స్ పండించడంలోనూ నీలఖి పర్ఫామెన్స్ బాగుందని టీం ఇదివరకే చెప్పేసింది. ఇక బ్యూటీ సినిమాతో నీలఖి తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. త్వరలోనే బ్యూటీ చిత్రం థియేటర్లోకి రానుంది. వానరా సెల్యులాయిడ్ బ్యానర్ మీద మారుతి టీం ప్రొడక్ట్‌తో కలిసి జీ స్టూడియోస్ సమర్పిస్తున్న చిత్రం బ్యూటీ. ఈ మూవీకి అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కేఆర్ బన్సాల్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.



# 'రాబిన్‌హుడ్' ఫన్ ఎంటర్‌టైనర్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకీ కుడుముల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు. **రాబిన్‌హుడ్ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?** భీష్మ సినిమా తర్వాత చిరంజీవి కోసం ఒక కథ అనుకున్నాను. ఆయనకి ఫస్ట్ ఐడియా చెప్తే చాలా ఎక్సైట్ అయ్యారు. నేను చిరంజీవికి ఫ్యాన్ బాయ్‌ని. చాలా అద్భుతంగా ఉండాలని స్టోరీ, స్క్రీన్ ప్లే డెవలప్మెంట్‌కి చాలా సమయం తీసుకుని చేశాను, అయితే ఎక్కడో ఓ దగ్గర చిరంజీవిని సాటిస్ఫై చేయలేకపోయాను. మేము అనుకున్న లాగా అది అవ్వలేదు. మరో కథతో వస్తానని చెప్పాను. **భీష్మ తర్వాత నితిన్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** భీష్మ సినిమాతో మా మధ్య కంఫర్టబుల్ జర్నీ వచ్చింది. నేను అంతకుముందే అ ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేశాను. అప్పటి నుంచి నితిన్ అన్నతో మంచి పరిచయం ఉంది. రాబిన్‌హుడ్ జర్నీ కూడా వండర్ఫుల్‌గా జరిగింది.



డైరెక్టర్ వెంకీ కుడుముల

**ఇందులో హీరో క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** ఇందులో హీరో మాన్యుపులేటర్. ఫిజికల్ స్ట్రెంత్ కంటే మెంటల్ స్ట్రెంత్ స్ట్రాంగ్ అని నమ్మేపర్సన్. సినిమాల్లో ఫస్ట్ 20 మినిట్స్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ చేయడానికి రకరకాల గెటప్స్ అలరిస్తాయి. 20 నిమిషాల తర్వాత కథ మారిపోతుంది. చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ఈ సినిమానితిన్ కెరీర్‌లో, నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అవుతుందని నమ్మకం ఉంది. సినిమా అంతా రెగ్యులర్ ఇంట్రవెల్స్‌లో ఫన్ ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ ఎంటర్టైనర్ ఇది. **డేవిడ్ వార్నర్ పాత్ర గురించి?** ఇందులో ఒక క్యామియో రోల్ ఇంటర్నేషనల్ స్టార్ చేస్తే బాగుంటుందని అనుకున్నాను. నిర్మాతలు ఎవరని అడిగినప్పుడు డేవిడ్ వార్నర్ అని చెప్పాను. నాకు క్రికెట్ చాలా ఇష్టం. అలాగే డేవిడ్ వార్నర్ ఆట కూడా ఇష్టం. అయితే ఇది సాధ్యమవుతుందని అనుకోలేదు. నిర్మాత రవి చాలా సీరియస్‌గా ట్రై చేసి మీటింగ్ అరేంజ్ చేశారు. నేను చాలా సర్ప్రైజ్‌అయ్యాను. వార్నర్‌ని ఢిల్లీలో కలిసి ప్రజెంటేషన్ ఇచ్చాను. ఆయన కూడా చాలా ఎక్సైట్ అయ్యారు. **రాజేంద్రప్రసాద్ క్యారెక్టర్ గురించి?** ఈ సినిమాలో రాజేంద్ర ప్రసాద్‌ది చాలా ఇంపార్టెంట్ రోల్. ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ నడుపుతుంటారు.



మృణాల్ ఠాకూర్ నయా లుక్

# 'జయహో రామానుజ' సాంగ్స్ రిలీజ్ ఈవెంట్

లయన్ డా.సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయిప్రసన్న, ప్రవళ్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా, సుమన్, ప్రవళ్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ, లయన్ సాయి వెంకట్ నాకు మంచి మిత్రులు. ఆయన జయహో రామానుజ వంటి గొప్ప సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది. పాన్ ఇండియా భాషల్లో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ, సంస్కృతంలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారంటే ఇది చిన్న సినిమా అనకూడదు. ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయడంలో మా వంతు సపోర్ట్ చేస్తాం. జయహో రామానుజ సాయి వెంకట్‌కు మంచి పేరు తీసుకు రావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, సినీ జర్నలిస్ట్ సురేష్ కొండేటి మాట్లాడుతూ, "జయహో రామానుజ" సాంగ్స్ లాంచ్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించి సాయి వెంకట్‌కి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. పుట్టిన రోజు జరుపుకుంటున్న సాయివెంకట్‌కి శుభాకాంక్షలు అందిస్తున్నా అన్నారు.



సింగర్ పద్మ మాట్లాడుతూ, "జయహో రామానుజ" చిత్రంలో నేను పాట పాడాను. ఈ పాట పాడమని సాయి వెంకట్ ఎంకరేజ్ చేశారు. సింగర్ కావాలనే నా కల ఈ చిత్రంతో తీరింది. మీరంతా "జయహో రామానుజ" చిత్రానికి పెద్ద సక్సెస్ఇస్తారని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు, హీరోడా.లయన్ సాయి వెంకట్ మాట్లాడుతూ, మన తెలుగు రాష్ట్రాల్లో రామాను జాచార్యుల గురించి పెద్దగా తెలియదు. కానీ తమిళనాట ప్రతిఒక్కరికీ ఆయన ఎవరో తెలుసు. చినజీయర్ స్వామి సమతామూర్తి విగ్రహాన్ని మన దగ్గర ప్రధాని, రాష్ట్రపతి వంటి పెద్ద వాళ్ళు వచ్చి ఆవిష్కరించినప్పుడు తెలుగు రాష్ట్రాల వారికి బాగా ఆయన గురించి తెలిసింది. తెలుగు ప్రజలకు రామానుజాచార్యుల వారి గొప్పదనం తెలియజేసే ప్రయత్నంలోనే ఈ చిత్రాన్ని రూపొందించాను. వెంకటేశ్వర స్వామికే గురువు లాంటి వారు రామానుజులు. వెంకటేశ్వరుడికి శంఖు చక్రాలు రామానుజాచార్యుల వారే బహూకరించారు. కమల్ హాసన్ సోషల్ మూవీలో 10 పాత్రలు చేశారు. కానీ పౌరాణికంలో ఎవరూ 11 పాత్రల్లో నటించలేదు. నేను "జయహో రామానుజ" చిత్రంలో 11 పాత్రలు చేసి వరల్డ్ రికార్డ్ క్రియేట్ చేస్తున్నా. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేయండి అని మిత్రులు ఇచ్చిన సలహాతో తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ, సంస్కృతంతో పాటు మిగతా ప్రపంచ భాషల్లో రిలీజ్ చేయబోతున్నాం. నా బర్త్ డే సందర్భంగా సాంగ్స్ రిలీజ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. ఈ క్రమంలో నాకు నా మిత్రులు ముత్యాల రాందాస్‌తో పాటు ఇతర ఫ్రెండ్స్ డిస్ట్రిబ్యూషన్‌లో సపోర్ట్ చేస్తున్నారు. నా కూతురు ప్రవళ్లిక సినిమా నిర్మాణంలో ఎంతో పట్టుదలగా పనిచేస్తోంది.

# 'హోం టౌన్' ట్రైలర్ లాంచ్

ఆహా సబ్‌స్క్రైబర్స్ కోసం వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్‌కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. హోం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్..వెబ్ సిరీస్ టీమ్‌కు తన బెస్ట్ విశెస్ అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్‌మెంట్‌తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల..తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్‌తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో



సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు. ఝాన్సీ, అనీ, రాజీవ్ కనకాల, ప్రజ్వల్ యాద్మ తమ పర్ ఫార్మెన్స్ లతో ఆకట్టుకున్నారు. ఈ సిరీస్ కు దేవ్ దీప్ గాంధీ కుండు సినిమాటోగ్రాఫర్ కాగా...సురేష్ బొబ్బిలి సంగీతాన్ని అందించారు.

# స్ట్రాంగ్ కంటెంట్‌తో 'సీతన్నపేట గేట్'

వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా "సీతన్నపేట గేట్". ఈ చిత్రాన్ని వైఎంఆర్ క్రియేషన్స్, ఆర్ఎస్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. వై రాజ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మాస్‌యాక్షన్ ఎంటర్ టైనర్ కథతో రూపొందిన "సీతన్నపేట గేట్" సినిమా ఏప్రిల్ 4వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ సినిమా ప్రెస్ మీట్‌ను హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వై రాజ్ కుమార్ మాట్లాడుతూ, మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని కార్ల్ మార్క్స్ చెప్పినట్లు మన సమాజంలో చాలా వరకు మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగానే ఉంటున్నాయి. కొన్నిసార్లు ఇవి అక్రమ సంబంధాలుగా మారుతున్నాయి. ఇలాంటి కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా సీతన్నపేట గేట్ సినిమాను రూపొందించాను. ఇప్పుడున్న ట్రెండ్‌కు సరి పోయేలా మాస్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా తెరకెక్కింది అన్నారు. హీరో వేణుగోపాల్ మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన మా ప్రొడ్యూసర్ ఆర్ శ్రీనివాస్, మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి థ్యాంక్స్. ఈ సినిమాలో నేను చాలా మాస్ రా అండ్ రస్టిక్‌క్యారెక్టర్‌లో కనిపిస్తాను. చాలా స్ట్రాంగ్ ఎమోషన్ ఉన్న క్యారెక్టర్ ఇది. ఈ క్యారెక్టర్‌తో తెలుగు ఆడియెన్స్‌కు దగ్గరవుతానని ఆశిస్తున్నా. ఏప్రిల్ 4న థియేటర్స్‌లోకి వస్తున్న మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నా అన్నారు. డైలాగ్ రైటర్ బయ్యవరపు రవి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాకు డైలాగ్స్ రాయమని డైరెక్టర్ రాజ్ కుమార్ నన్ను అప్రోచ్ అయినప్పుడు ఈ కథ చాలా యూనిక్‌గా అనిపించింది. వందలఏళ్ల క్రితమే కార్ల్ మార్క్స్ మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలే అని చెప్పాడు. కానీ ఈ కథలో ఈ ఆర్థిక సంబంధాలు కొన్ని సందర్భాల్లో అక్రమ సంబంధాలుగా ఎలా మారుతున్నాయో దర్శకుడు చూపించారు అన్నారు. యాక్టర్ కట్టప్ప మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్ రాజ్ కుమార్‌కి నిర్మాత శ్రీనివాస్‌కి థ్యాంక్స్. మా ఈవెంట్‌లో పాల్గొన్న సముద్రకి థ్యాంక్స్. ఆయన దర్శకత్వంలో ఓ



సినిమాలో నటిస్తున్నా అన్నారు.డీవోపీ యోగి రెడ్డి మాట్లాడుతూ, సీతన్నపేట గేట్ సినిమా డీవోపీగా నాకు మొదటి మూవీ. ఈ సినిమా కోసం ఒక డిఫరెంట్ కలర్‌లో సినిమాటోగ్రఫీ ఉండాలని మేము ప్లాన్ చేశాం. మూవీ చేసేప్పుడు డైరెక్టర్ నుంచి కంప్లీట్ సపోర్ట్ లభించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర కాస్ట్ అండ్ క్రూ మెంబర్స్ పాల్గొన్నారు. నటీనటులు: వేణుగోపాల్, 8పీఎం సాయి కుమార్, పార్థు, రఘుమారెడ్డి, యశ్వన్, గంగాధర్, సురభి తివారి, కస్లాయ్ చౌదరి, అనూష జైన్, సుదీక్ష ఝా, తదితరులు.

# కెవిఎన్ ప్రొడక్షన్స్ 'జన నాయగన్'

దళపతి విజయ్ చివరి సినిమా 'జన నాయగన్' జనవరి 9, 2026న విడుదల కాబోతోందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి హెచ్. వినోద్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దళపతి విజయ్ సినీ ప్రయాణానికి నివాళిలా ఈ చిత్రం ఉంటుందని మేకర్లు ఇది వరకు చెప్పేశారు. తాజాగా రిలీజ్ డేట్ ప్రకటించి మరింతగా హైప్ క్రియేట్ చేశారు. దళపతి విజయ్ నటిస్తున్న ఈ జన నాయగన్ చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి బరిలోకి దించుతున్నారు. సంక్రాంతి సందడి మొదలయ్యే కంటే ముందే బాక్సాఫీస్ వద్ద విజయ్ సందడి షురూ కానుంది. కోలీవుడ్‌లో పొంగల్ అంటే విజయ్ సాధించిన రికార్డులు, వసూళ్ల వర్షం అందరికీ గుర్తుకు వస్తుంటుంది. ఇక చివరగా ఇలా సంక్రాంతి బరిలోకి విజయ్ వచ్చి రికార్డులు సునామీని సృష్టించబోతోన్నారని అందరికీ అర్థమై ఉంటుంది. విజయ్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. స్టైలిష్ లుక్‌లో విజయ్ తన ఫ్యాన్స్‌ను ఇట్టే కట్టిపడేశారు.



ఫార్స్ ఫిల్మ్ ద్వారా ఓవర్సీస్‌లో ఈ మూవీని భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు. ఇక విజయ్ నటించే చివరి చిత్రం అవ్వడంతో చెన్నై నుంచి చికాగో.. ముంబై నుంచి మెల్‌బోర్న్ వరకు అభిమానుల్లో అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రస్తుతం కేవీఎన్ ప్రొడక్షన్స్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్', 'జన నాయగన్' వంటి భారీ చిత్రాల నిర్మాణంలో బిజీగా ఉంది.


# 'షష్టిపూర్తి' సాంగ్ విడుదల

రూపేష్ కథానాయకుడిగా, నిర్మాతగా మా ఆయి ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న సినిమా షష్టిపూర్తి. రాజేంద్ర ప్రసాద్, అర్చన ప్రధాన పాత్రధారులు. ఆకాంక్ష సింగ్ కథానాయిక. పవన్ ప్రభ దర్శకుడు. ఈ చిత్రానికి మేస్ట్రో ఇళయరాజా సంగీత దర్శకుడు. ఆయన సంగీతంలో తొలిసారి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి పాట రాయడం విశేషం. ఆస్కార్ అవార్డు విజేతగా నిలిచిన తర్వాత కీరవాణి రాసిన తొలి గీతం కూడా ఇదే కావడం విశేషం. ఇద్దరు దిగ్గజ సంగీత దర్శకుల కలయికలో రూపొందిన ఏదో ఏ జన్మలోదో ఇది అంటూ సాగే గీతాన్ని ఈ రోజు ప్రఖ్యాత సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ నేడు విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పవన్ ప్రభ మాట్లాడుతూ, మేం ఇళయరాజా గారి దగ్గరకు పాటల రికార్డింగ్ కోసం చెన్నై వెళ్ళాం. రెండు పాటలకు బాణీలు అందించారు. సెకండ్ సాంగ్ రికార్డింగ్ టైంలో మూడో పాట కూడా తీసుకోవచ్చు కదా, మళ్ళీ రావడం ఎందుకని రాజా గారు చెప్పారు. సందర్భం చెప్పిన తర్వాత ఆయనొక బాణీ ఇచ్చారు. రెగ్యులర్ టైపు సాంగ్ కాదది. ఆ పాటలో కథ చెప్పాలి. ఆ అమ్మాయి జీవితంలో జరిగిన విషయాలు చెబుతున్నట్టు ఉండాలి. అలాగే, ప్రేమిస్తున్న వ్యక్తికి ఆ అమ్మాయి తాను ఇలా ఉండబోతున్నానని చెప్పాలి. అప్పటికి రెహమాన్, చైతన్య ప్రసాద్‌పాటలు రాశారు. వాటిలో వాళ్ళ స్టైల్ వినబడుతోంది. కొంచెం కొత్తగా వెళదామని అనుకున్నాను. కీరవాణిలో చమత్కారమైన రైటర్ ఉంటారు. ఆయనరాస్తే అందరికీ అర్థమయ్యేలా, సాహిత్య విలువలతో, క్యాచీగాఉంటుందని అనిపించింది. మెల్లగా నా మనసులో మాటను రూపేష్‌కి చెప్పాను. ఆ తర్వాత చైతన్య ప్రసాద్ చెవిలో వేశా. ట్రై చేద్దామని ఆసక్తి చూపించారు. అప్పుడు ఆ తర్వాత మరో ఆలోచన లేకుండా కీరవాణిని సంప్రదించాం. ఆయనకు చైతన్య ప్రసాద్ ఫోన్ చేశారు. వేరే సినిమా రీ రికార్డింగ్ చేయడం కోసం ఆయన చెన్నైలో ఉన్నారు. వెంటనే కలిసి షష్టిపూర్తిలో పాట రాయమని అడిగాం. రాజాకి చెప్పారా? అని కీరవాణి అడిగారు. మీరు ఒకే అంటే చెబుదామని చెప్పాను. బాణీ అడిగారు. పల్లవి రాసి పంపిస్తానని, నచ్చితే పాట రాస్తానని అన్నారు. కీరవాణి దగ్గర నుంచి రాజా స్టూడియో దగ్గరకు వెళ్లే సరికి పల్లవి వచ్చింది. నభూతో న భవిష్యత్. అంత అద్భుతంగా రాశారు. అనన్యా భట్ కూడా పాటను అద్భుతంగా పాడారు. రాజా బాణీలో కీరవాణి సాహిత్యం, అనన్యా భట్ గాత్రం కలిసి పాట అద్భుతంగా వచ్చింది అని అన్నారు.



# '$28^0$సి' ట్రైలర్ సూపర్

పొలిమేర చిత్రం విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు డా. అనిల్ విశ్వనాథ్. ఆయన దర్శకత్వం వహించిన మొదటి సినిమా $28^0$సి ఏప్రిల్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఎమోషనల్‌గా సాగే అద్భుతమైన ప్రేమ కథతో తెరకెక్కిన ఈ చిత్రంలో నవీన్ చంద్ర హీరోగా నటించగా, షాలినీ వడ్నికట్టి హీరోయిన్‌గా కనిపించనుంది. $28^0$సి చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మ్యూజిక్ నిరంజన్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా ఏప్రిల్ 4న రిలీజ్‌కు రెడీ అవుతున్న సందర్భంగా మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ సినిమా సాంగ్స్ రిలీజై మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటున్నాయి. సినిమా కూడా సూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత సాయి అభిషేక్ మాట్లాడుతూ, $28^0$సి సినిమా గురించి మాట్లాడాలంటే ఎమోషనల్ అవుతాము. ఈ సినిమాను 2018లో స్టార్ట్ చేశాం. ఆ తర్వాత ఓటీటీకి ఇవ్వాలనే ప్రపోజల్స్ వచ్చాయి. కోవిడ్ టైమ్‌లో సినిమాను రిలీజ్ చేయలేకపోయాం. అయితే మా సినిమాను ఓటీటీ కంటే బిగ్ స్క్రీన్ మీదకు తీసుకురావాలనే పట్టుదలగా ఉన్నాం. నాకో ప్రొడ్యూసర్స్ కూడా సపోర్ట్ చేశారు అన్నారు. డైరెక్టర్ డా.అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ, దర్శకుడిగా నేను చేసిన తొలి సినిమా '$28^0$సి. ఈ సినిమా గురించి మాట్లాడాలంటే ఎంతో ఉద్వేగంగా



ఉంది. ప్రతి దర్శకుడికి తన తొలి సినిమా ఇలా చేయాలి అలా చేయాలనే కోరికలు ఉంటాయి. నేనూ ఈ మూవీ కోసం ఎంతో కష్టపడ్డాను. కానీ నేను ఇది నా తొలి సినిమా అని గర్వంగా చెప్పుకోగలను అన్నారు. హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ, $28^0$సి సినిమా మా టీమ్ అందరికీ ఒక ఎమోషనల్ జర్నీ ఇచ్చింది. 2018లో దర్శకుడు అనిల్ విశ్వనాథ్ నాకు ఈ కథ చెప్పాడు. కథ వినగానే ఇంప్రెస్ అయ్యాను. 2019లో సినిమా ఫినిష్ చేసి రిలీజ్‌చేయాలని ప్లాన్‌చేశాం. అయితే కోవిడ్ వల్ల అప్పటి పరిస్థితులు ఎలాఉండేవో మీ అందరికీ తెలుసు. ఓటీటీ ఆఫర్స్ వచ్చినా మా ప్రొడ్యూసర్ సాయిఅభిషేక్ ఇవ్వలేదు. థియేటర్‌లోనే ఈసినిమాను రిలీజ్ చేయాలనిపట్టుదలగా ఉన్నారు. డాక్టర్స్ అయిన ఓజంట ప్రేమకథ.

# మహిళలంటే ఎనలేని గౌరవం

**మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటా: స్పీకర్ ప్రసాద్‌కుమార్**

**సబ్జెక్టు నుంచి డీవియేట్ కాకపోయినా అవమానించారు: సునీతాలక్ష్మారెడ్డి**

**మిస్‌కమ్యూనికేషన్ జరిగింది.. మిమ్మల్ని కాదు : మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 'మహిళలంటే తనకు ఎనలేని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీ మణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపుల నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నది. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను' స్పీకర్ ప్రసాద్‌కుమార్ విచారం వ్యక్తం చేశారు. మంగళవారం అసెంబ్లీ మొదలు కాగానే బిఆర్‌ఎస్ సభ్యులు నిలుచొని నిరసన వ్యక్తం చేయసాగారు. దీనితో సునీతా లక్ష్మారెడ్డికి మాట్లాడాలని అవకాశం ఇచ్చారు. "స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నర్సాపూర్ బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. స్పీకర్ స్థానంలో ఉన్న మీరు అలా మాట్లాడటం బాధకరమన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలనిపించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసన సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుంది సునీతా లక్ష్మారెడ్డి ఆవేదనతో అన్నారు. నిన్న మీరు అన్నటువంటి మాటలు చాలా బాధాకరం. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చాను. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించాను రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు. తాను మాట్లాడుతుండగా నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ నేను ఏనాడు నా పరిధిదాటలేదు క్రమశిక్షణతో ఒకరితో వేలు పెట్టి చూపించుకునేలా ప్రవర్తించలేదని ఆమెగద్గద స్వరంతో అన్నారు. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతాను వారిని క్రమశిక్షణగా ఉండేలా బోధిస్తాను అని ఆమె అన్నారు.

ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయి. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. నేను ఎప్పుడూ కూడా ఒకరితో మాటపడలేదు, ఎక్కడున్నా క్రమశిక్షణతో ఉన్నాను. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం.

ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ఈ అంశంపై ప్రశాంతరెడ్డి ప్రసంగిస్తున్నప్పుడు మాట్లాడుతూ సోమవారం రాత్రి జరిగిన సంఘటన రన్నింగ్ కామెంటరీ, అరుపులు ఉండటంతో స్పీకర్ దీనిపై స్పందిస్తే ఒక సభ్యురాలు తనను అన్నట్లు పొరపడ్డారని సభలో అందరు హుందాగా ఉండాలని కోరారు.

# కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

**స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచన**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మార్చి 25:** హరితహారంలో భాగంగా పెట్టిన కోనోకార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సూచించారు. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంత్రులు ఆయా శాఖల పద్దులను ప్రవేశపెట్టారు. వీటిపై శాసనసభలో చర్చ జరుగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బిఆర్‌ఎస్ హయాంలో 200 కోట్ల చెట్లను పెట్టామని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా అటవీ ప్రాంతం ఏడు శాతం పెరిగిందని తెలిపారు. దీనిపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ స్పందిస్తూ.. బిఆర్‌ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో హరితహారంలో భాగంగా 200 కోట్ల మొక్కలు నాటామని చెబుతు న్నారని, అందులో ఆక్సిజన్ పీల్చి కార్బన్‌డైఆక్సైడ్ వదిలే హానికరమైన కోనోకార్పస్ మొక్కలు కూడా ఉన్నాయని తెలిపారు. వాటిమీద కనీసం పిచ్చుకలు కూడా వాలడానికి ఇష్టపడవని చెప్పారు. దీనికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే.. అవి కొన్ని మొక్కలు మాత్రమే కలిశాయని, పెరిగిన 7 శాతంలో అవి తక్కువేనని చెప్పారు. దీనిపై స్పీకర్ స్పందిస్తూ.. కొన్ని కాదు.. పెద్దమొత్తంలో అవే ఉన్నాయని, హైవే రోడ్ల వెంట, డివైడర్లపై కూడా అవే ఉన్నాయని చెప్పారు. అలాగే ప్రభుత్వం వాటిని వెంటనే తొలగించే ఏర్పాట్లు చేయాలని స్పీకర్ సూచించారు.

# ఒయులో ఆంక్షలపై బిఆర్‌ఎస్ వాయిదా తీర్మానం

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బిఆర్‌ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇవ్వగా.. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించేలా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ప్రాథమిక ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు నిరసనలపై ఆంక్షలు విధించడంపై శాసన సభలో చర్చించాలని సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారకరామారావు ప్రతిపాదించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు టి.హరీశ్‌రావు, కాలేరు వెంకటేశ్వర్లు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌యాదవ్, విజయుడు సంతకం చేసిన వాయిదా తీర్మాణం అభ్యర్థనను తెలంగాణ శాసనసభ కార్యదర్శికి ఇచ్చారు. శాసన సభలో సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్రవ్యాప్తంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ సిబ్బందికి వేతనాలపై వాయిదా తీర్మానం ఏజెన్సీల ద్వారా కాకుండా కార్పొరేషన్ల ద్వారా వేతనాలు చెల్లించాలని వాయిదా తీర్మానం ఇచ్చారు.యేటా ఇంక్రిమెంట్లు, ఉద్యోగ నోటిఫికేషన్‌లో వెయిటేజ్ ఇవ్వాలని పదవీ విరమణ పొందిన సిబ్బందికి రూ.10 లక్షల పరిహారం ఇచ్చి పదవీ విరమణ తర్వాత కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పించాలని వాయిదా తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ బకాయిలు, మాజీ సర్పంచుల బిల్లుల, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై శాసనసభ బిజెపి పక్షనేత వాయిదా తీర్మానం ఇచ్చారు.

# పద్దుపై చర్చలో ఏం కావాలి.. ఏం చేయాలో అడగాలి..

**ప్రశాంత్‌రెడ్డి తీరుపై డిప్యూటీసిఎం మల్లు భట్టి విక్రమార్క అభ్యంతరం**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** అసెంబ్లీలో డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ డిమాండ్ పద్దు చర్చలో ఏం కావాలి, ఏం చేయాలి అడగాలేకానీ పదేళ్ల ఆర్ అండ్ బిలో ఏంచేశారనే అంశం వాడుకొంటే ఎట్లా? ప్రశాంత్‌రెడ్డి శాసనసభ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు కూడా అని అభ్యం తరం తెలిపారు. డిమాండ్ మీద మాట్లాడండి, పాతది జనరల్ డిస్కషన్‌లో మాట్లాడుకోవచ్చని కోరారు. ప్రశాంతరెడ్డి తిరిగి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం ప్రశ్నోత్తరాల సమయంలో లేరు స్పీకర్ పద్దుల సమయంలో మాట్లాడలని అన్నారు. బడ్జెట్ సమయంలో దేవరకొండ సభ్యులు బాలునాయక్ ఓ మాట అన్నారని ప్రశాంతరెడ్డి గుర్తుచేసుకొని ఆయన నియోజకవర్గంలో అబివృద్ధిచేసిన కొత్తరోడ్లు డబుల్ రోడ్లను వాటి నిడివి సహా తెలిపారు.

శ్రీదర్‌బాబు లేచి రోడ్లు ఎప్పుడైనవో అన్ని వివరించాలని మేం ఉన్నప్పుడు కూడా రోడ్లు విస్తరణ జరిగిందని తెలిపారు. ట్రిబుల్‌ఆర్ నేషనల్ హైవేకు నెంబరే రాలేదని భూసేకరణకు అడ్డుగా మారిందని ప్రశాంతరెడ్డి తెలపారు. ట్రిబుల్ ఆర్ సృష్టికర్త అంకురార్పణచేసిందే కెసిఆర్ ప్రతిపాదన చేసిందే కెసిఆర్ అని ఆయన సభకు వివరణ ఇచ్చారు.మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా కెసిఆర్ వెంట ఢిల్లీకి వెళ్ళారని గతం గుర్తుచేశారు. భూసేకరణ కోసం 80శాతం త్రిడి నోటిఫికేషన్ వేశామని అన్నారు. నేషనల్ హైవే నెంబర్ రాకపోవడంతో భూసేకరణ చేయడానికి ప్రతి బంధకమైంది అందువల్ల టెండర్ ప్రక్రియకూడా పూర్తికాలేదని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. భూసేకరణ కాదు, పర్యావరణ అనుమతులు లేవు ఎలా పనులు మొదలవుతాయి. దక్షిణ ట్రిబుల్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చుతున్నారు. దీనితో ప్రజల మీద 15వేల కోట్ల భారం పడబోతున్నదని ప్రశాంత్‌రెడ్డి హెచ్చరిచారు. హామ్ రోడ్లపై కూడా స్పష్టతలేదని ఆయన వివరించారు.

# అధికారంలో ఉన్నప్పుడు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ గురించి ఆలోచించని బిఆర్‌ఎస్ : మంత్రి సీతక్క



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** బిఆర్‌ఎస్ తీరు ఆత్మస్తుతి పరనింద అన్నట్లుగా ఉందని మంత్రి సీతక్క విమర్శించారు. అధికారంలో ఉన్నంత కాలం ఏనాడే బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ గురించి ఆలోచించని బిఆర్‌ఎస్ కేవలం ఎన్నకల షెడ్యూల్‌కు మూడు రోజులు ముందు ఈ పథకాన్ని ప్రారంభించి రాజకీయ పరంగా ప్రయోజనం పొందేందుకు ప్రయత్నించిందని, ఆమె మండి పడ్డారు. మంగళవారం విద్యాశాఖ పద్దుపై చర్చ సందర్భంగా మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండిపడ్డారు. పిడికెడు పాఠశాలల్లో ఈ పథకాన్ని ప్రారంభించి ప్రచారం చేసుకున్నారే కాని దీని కోసం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. మూడున్నర కోట్లు పెండింగ్‌లో ఉన్న బిల్లులను మా ప్రభుత్వం వచ్చాకే చెల్లించిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వ పాలనలో విద్యా శాఖ దుస్థితి ఎలా ఉందో స్వయంగా కెసిఆర్ మనువడే ప్రపంచానికి చెప్పారని గుర్తు చేశారు. ముక్కు మూసుకుని గౌలి దొడ్డి పాఠశాలను సందర్శించి ఇటువంటి పాఠశాలను ఎక్కడా చూడ లేదని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. పాఠశాలల సంఖ్యను పెంచామని గొప్ప లు చెప్పుకుంటున్న గత ప్రభుత్వం కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆమె విమర్శించారు.

# అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం ఇవ్వాలి : సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, మార్చి 25 ,ప్రభాతవార్త :** అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో రాగిజావను కొనసాగించాలని మాజీ విద్యాశాఖ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ సబిత ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ.. కొడంగల్ మాత్రమే అల్పా హారం ఇస్తున్నారని తెలిపారు. అదే విధంగా పదోతరగతిలో గ్రేడింగ్ విధానం తొలగిస్తున్నారన్న ఆమె బాసర ట్రిపుల్ ఐటీలో గ్రేడింగ్ విధానంతోనే ప్రవేశాలు జరుగుతున్నట్లు గుర్తు చేశారు.



కస్తూర్బా పాఠశాలలను డిగ్రీ వరకు అప్‌గ్రేడ్ చేయాలని, 17 మోడల్ పాఠశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గతంలో రేవంత్‌రెడ్డి చెప్పారని, కాని కేవలం 11 వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీ చేశారన్న ఆమె మిగతా టీచర్ పోస్టులు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు.

# దొంగే, దొంగ..! దొంగ..! అని అరిస్తే తగు రీతిలో సమాధానమిస్తా

**ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, మార్చి 25,ప్రభాతవార్త :** 'దొంగే దొంగ..! దొంగ..! అని అరిస్తే ఐ విల్ గివ్ ఫిట్టింగ్ రిప్లే(సరైన సమాధానం నేను ఇస్తా) అంటూ ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశాంతరెడ్డిని హెచ్చరించారు. శాసనసభలో ఎక్సైజ్ ఆదాయం విషయంలో చర్చ సందర్భంగా మాట్లాడుతూ 2014లో తెలం గాణలో తొమ్మిదివేల కోట్ల రూపాయలు అబ్కారీ ఆదాయం ఉండేదని దానిని 43వేలవరకు పెంచింది తొమ్మిదన్నరేళ్ల బిఆర్‌ఎస్ పాలన కాదా అని జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. తొమ్మిదేళ్లలో 25వేల కోట్లకు ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని ఆయన తెలిపారు. యేటా 40శాతం ఆదాయం పెంచారని దుయ్యబట్టారు.



టాక్స్ రేట్లు పెంచి ఆదాయం పెంచారని జూపల్లి గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. అక్రమ దందాను ఫామ్‌హౌజ్‌లో నాన్‌డ్యూటీ మందును నియంత్రించడం ద్వారా సిసికెమెరాలతోనిఘా పెంచడంద్వారా వాటిని అరికడుతామని తెలిపారు. లీకేజి తగ్గించి ఆదాయం పెంచుతామని శ్రీధర్‌బాబు చెప్పడంతో ప్రశాంతరెడ్డి వెంటనే లేచి" మా శ్రీధర్‌బాబు చిలుకపలుకులు పలుకుతుండు కానీ ముందుగా బెల్ట్‌షాపులు బంద్‌చేసి మీ టార్గెట్ 50వేలకు పెట్టుకోండని అన్నారు. టూరిజం కేవలం మహబూబ్‌నగర్, ములుగు జిల్లాలకు మాత్రమే పరిమితం చేయవద్దని ప్రశాంత్‌రెడ్డి కోరారు. బ్రాహ్మణ పరిషత్‌ను బలోపేతం చేయాలని సూచించారు. బ్రాహ్మణులు విదేశీ విద్యకోసం ఫీజులు రాక అల్లలాడుతున్నారని వారిని ఆదుకోవాలని సూచించారు.

# గిరిజనుల సంస్కృతీ వారసత్వాలకు వేదికగా ట్రైబల్ మ్యూజియం

**బ్రోచర్‌ను ఆవిష్కరించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో గిరిజనుల గొప్ప సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి తెలియ జేయడానికి మరింత అవకాశం ఏర్పడిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భద్రాచలం ట్రైబల్ మ్యూజియం బ్రోచర్‌ను మంగళవారం శాసనసభ ఆవరణలో ఆయన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లా డుతూ ఈ మ్యూ జియం గిరిజన సంప్ర దాయాలను, వేష భాష లను, జీవన విధానాన్ని, హస్తకళలను, ప్రజా గీతాలను, ఆచార వ్యవహారాలను ప్రత్యేకంగా ప్రదర్శించేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రాచలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మ్యూజియంను ప్రారంభిస్తామని వెల్లడించారు. భద్రాచలం రామాలయం ఒక పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది.

దేశం నలుమూలల నుంచి భక్తులు ఇక్కడికి వచ్చి దర్శనం చేసుకుం టున్నారు. ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో భద్రాచలం పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుంది. ఇది స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని మంత్రి తెలిపారు. గిరిజన సం స్కృతి పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, 'గిరిజనుల జీవన విధానం, వారి సంప్రదాయాలు క్రమంగా మాయమ వుతున్నాయని,మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడానికి ఇలాంటి మ్యూజియం ఎంతో అవసరం' అని మంత్రి అన్నారు.గిరిజన కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటేందుకు, వారి చేతిపనులకు విస్తృత మార్కెట్‌ను అందించేందుకు ఈ మ్యూజియం దోహదపడుతుందన్నారు. భద్రాచలం చుట్టుపక్కల ఉన్న గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది ఒక కీలకమైన అడుగు అని ఆయన పేర్కొన్నారు.

# ప్రాథమిక స్థాయి నుంచి వర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయండి

**కల్లు రంగాన్ని గీత పరిశ్రమగా గుర్తించండి**

**టూరిజంతో ఉపాధి అవకాశాలు మెరుగు**

**సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త :** 'శ్రీధర్‌బాబు చదువుకున్నోడు స్మార్టుగా ఉంటారు విద్యారంగం విషయం ఆయనకు చెబితే ఏదైనా సంస్కరణలకు ఉప యోగ పడుతుంది' అంటూ సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివ రావు అనడంతో సభలో నవ్వులు విరిసాయి. మంగళ వారం ప్యానల్ స్పీకర్ రేవూరి ప్రకాశ్‌రెడ్డి తనను ఉద్దేశించి మాట్లాడాలని కూనంనేని సాంబశివరావును కోరారు. ప్రాథమిక స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు విద్యను బలోపేతం చేయడానికి టిచర్స్ నుంచి మొదలు కొని ప్రొఫేసర్‌లవరకు ఉద్యోగ నియామకాలు చేపట్టాలని సిపిఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. మెడికల్ కాలేజీలు ఓపెన్ చేశారు కానీ ఎక్కడ బోదనా సిబ్బందిని నియామకం చేయలేదని ఆవేదన చెందారు. ఇంజనీరింగ్ విద్యకూడా సరిగాలేదని ఆవేదనచెందారు. ఫిన్‌లాండ్ డెన్మార్క్ దేశాలలో విద్యను బలోపేతం చేసినట్లు మనం చేయాలని సూచించారు. విద్యారంగం నుంచి వచ్చినవారిని విసిలుగా నియమించాలని ఐఎఎస్‌లను విసిలుగా నియామకం చేయడం తగదని అన్నారు. బెల్ట్‌షాపులు పూర్తిగా ఎత్తివేయాలని కల్లురంగంను పరిశ్రమగా గుర్తించాలని సూచించారు. పన్నుల ఎగవేత జరగకుండా చూడాలని సూచించారు. తెలంగాణలో కళాకారులకు పింఛను చెల్లించాలని సూచించారు. భద్రాచలం నుంచి కొత్తగూడెం వరకు పర్యాటక రంగంగా అభివృద్ధిచేయడానికి అవకాశం ఉందని ఆయన సూచించారు. కాంట్రాక్టు కార్మికులను ఔట్‌సోరింగ్ ఉద్యోగులను విద్యాశాఖ,ఎండోమెంట్ టూరిజంశాఖలోఉన్నవారి సర్వీసు క్రబద్ధీకరణ చేయాలని కోరారు. విద్యాశాఖలో లెక్చరర్లను ప్రొఫేసర్లను టీచర్లను వివిధ పేర్లతో నియామకాలు చేసి శ్రమదోపిడిచేస్తూ ఉద్యోగభద్రత లేకుండా అనిశ్చితికి గురిచేస్తున్నారని ఆయన ఆవేదనచెందారు. రిటైర్డు అయ్యు కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలకు ఒక ఉద్యోగం ఇవ్వడంతో పాటు వారికి పదిలక్షల పదవివిరణ ఆర్థిక ప్రయోజనం కల్పించాలని ఆయన సూచించారు. కొమటిరెడ్డిహయంలో డబుల్‌రోడ్ల వచ్చాయని గత పదేళ్ళలో రోడ్లు గుంతల మయం ఉండేవని ఆవేదనచెందారు. టూరిజం ఖర్చులేని శాఖ అని ఉపాధిపెంచుతుందని ఆయన తెలిపారు.

# మద్యం తాగి వాహనం నడపడం నేరమైతే దాన్ని అమ్ముకొని ప్రభుత్వాన్ని నడపడం నేరం కాదా?

**ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా నిలదీత**

**హైదరాబాద్, మార్చి 25, ప్రభాతవార్త:** 'మద్యం తాగి వాహనం నడిపితే నేరమైతే మద్యం అమ్ముకొని ప్రభుత్వం నడపడం నేరం కాదా' అని నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ప్రశ్నించారు. బడ్జెట్ పద్దులపై మాట్లా డుతూ గుజరాత్, బీహార్ రాష్ట్రంలో వలే సంపూర్ణ మద్య పాన నిషేధం విధించాలని కోరారు. మత్తురహిత రాష్ట్రంగా మార్చాలని డ్రగ్స్ గంజాయి మత్తుపదార్థాలు విద్యార్థులకు సులభంగా తెలంగాణలో అందు బాటులోకి వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ ఖిలా రామాలయాన్ని అభివృద్ధి పరచాలని సూచించారు.



ముస్లింలకు హజ్‌యాత్రకు ఎలాగైనే సబ్సిడి ఇస్తున్నారో చార్‌ధామ్, తిరుపతి ఇతర పుణ్యక్షేత్రాలకు వెళ్లే హిందువులకు కూడా నియోజకవర్గానికి వంద మందికి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. రాత్రిపూట బస చేసేందుకు వీలుగా కుంటాల తదితర పర్యాటక క్షేత్రాలలో వసతులు కల్పించాలని ఆయన సూచించారు. దేవాదాయ శాఖకు వెయ్యికోట్ల బడ్జెట్‌పెట్టాలని అన్నారు. దేవాలయభూములు ఎన్నిక కబ్జాకు గురయ్యాయో లెక్కలు చెప్పాలని కోరారు. తెలంగాణలోని జానపద కళారూపాలు 120 వరకు అంతరించిపోయే ప్రమాదం ఉందనివాటిని కాపాడాలని సూచించారు. ఇటీవల అన్యదేశ మతస్తుల దాడులలో కూలిపోయిన తెలంగాణ లోని గుడులను పునఃనిర్మాణం చేసి గట్టి బందోబస్తు వాటికి ఏర్పాటు చేయాలని ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు.

# మాధవి హత్య కేసు దర్యాప్తులో పురోగతి

**పోలీసులకందిన డిఎన్‌ఎ రిపోర్ట్**

**హతురాలి డిఎన్‌ఎ తల్లి, పిల్లల డిఎన్‌ఎతో సరిపోలినట్లు నిర్ధారణ**



**హైదరాబాద్ (సరూర్ నగర్), మార్చి 25, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి భార్య మాధవి దారుణ హత్య కేసులో కీలకమైన పురోగతి లభించింది. నేర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఏకంగా మృతదేహమే నామరూపాల్లేకుండా అయిన మాధవి హత్యోదంతంలో ముఖ్యమైన డిఎన్‌ఎ రిపోర్ట్ పోలీసుల చెంతకు చేరింది. హత్య జరిగిందనడానికి బలమైన సాక్ష్యంగా ఉపకరించే ఈ డిఎన్‌ఎ రిపోర్ట్ నేర రుజువులో కీలకంగా మారనుంది. హత్య జరిగిన ఇంట్లో పోలీసులకు లభ్యమైన టిష్యూస్‌ను దర్యాప్తు చేస్తున్న పోలీసులు డిఎన్‌ఎ పరీక్షలకు పంపగా హత్యకు గురైన మాధవి డిఎన్‌ఎ ఆమె తల్లి, పిల్లల డిఎన్‌ఎతో సరిపోయినట్లు రిపోర్ట్‌లో వెల్లడైంది. దీంతో హంతకుడైన ఆమె భర్త గురుమూర్తి చేసిన దారుణానికి ఈ రిపోర్ట్ ఉపకరించనుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లెలగూడ న్యూ వెంకటేశ్వర కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి గురుమూర్తి గత జనవరి నెలలో తన భార్య మాధవిని హత్య చేసి ఆ తర్వాత శరీరాన్ని ముక్కలు ముక్కలు చేసి ఎలక్ట్రిక్ హీటర్‌తో బకెట్‌లో ఉడికించి మాంసం ముద్దలతో పాటు ఎముకలను పొడి చేసి స్థానిక చెరువులో పారేసిన సంగతి కలకలం సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. నేరాన్ని నిందితుడు అంగీకరించినా తగినన్ని సాక్ష్యాలను, ఆధారాలను సేకరించడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. హత్యకు సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు దొరకకుండా గురుమూర్తి చేసిన పని అందరినీ విస్తుబోయేలా చేసింది. అయితే ఇంట్లో సేకరించిన టిష్యూస్‌ను డిఎన్‌ఎ పరీక్షలకు ల్యాబ్‌కు పంపిన పోలీసులకు నేరం రుజువుకు సంబంధించి కీలకమైన ఆధారం లభ్యమైంది. రిపోర్టులో డిఎన్‌ఎ మాధవి తల్లి, పిల్లల డిఎన్‌ఎతో మ్యాచ్ కావడం పోలీసులకు ఊరటనిచ్చింది. ఈ బలమైన సాక్ష్యంగా కేసు పురోగతిలో కీలకం కానుంది. మొత్తం మీద హంతకుడైన గురుమూర్తికి కఠిన శిక్ష పడేటట్లు పోలీసు అధికారులు సీరియస్‌గా ఈ కేసును దర్యాప్తు చేయిస్తున్నట్లు తెలిసింది.

# వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే కేసులు, అసెంబ్లీలో నిలదీస్తే సస్పెన్షన్లు

**రెండు లక్షల రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కారు**

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు**

**సంగారెడ్డి బ్యూరో, మార్చి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌లు చేస్తున్నారని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మంగళవారం మెదక్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరా పార్కు దగ్గర ధర్నాలకు అనుమతించడం లేదని, ఆశా వర్కర్లను సొమ్మసిల్లేలా పోలీసులతో కొట్టిస్తున్నారని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మీద ప్రభుత్వం చేతులెత్తేసిందని, రుణమాఫీ అయినవాళ్లు తక్కువ, కానివాళ్లు ఎక్కువ అని ఎద్దేవా చేశారు. ఆరు నెలలైనా ఇప్పటికీ అందరికీ మాఫీ కావడం లేదని,



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

అక్కా చెల్లెళ్లకు దగా, నిరుద్యోగులకు దగా, రైతులకు దగా, ఆసరా పెన్షన్ దారులకు దగా చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో మేం అడుగుతుంటే ప్రతి దాడులు చేస్తున్నారు, సమాధానం ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయాన్ని ఎత్తివేశారని, రైతులు ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను నిలదీ యాలని, రుణమాఫీ మీద వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారని, యాసంగి రైతుబంధును ఊరించి, ఊరించి వేస్తున్నారని అన్నారు. రిటైరైన ఉద్యోగులకు డబ్బులివ్వమంటే ఉండవన్నారు. ఈరోజు 25వ తారీఖు, అంగన్ వాడీలకు జీతాలు పడలేదన్నారు. 1వ తారీఖునే జీతాలిస్తామని చెబుతున్నారని, మాటలే తప్ప చేతలు లేవు అని అన్నారు. డబ్బుల్లేవని అంటున్నారని, 20 వేల కోట్లతో హెచ్‌ఎండీఏలో టెండర్లు ఎట్లా పిలుస్తున్నారన్నారు. ఫ్యూచర్ సిటీపేరు మీద మా నిరుద్యోగులకు భృతి ఇవ్వమంటే డబ్బుల్లేవని అంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రైతాంగం ఎక్కడికక్కడ రైతుబంధు, రుణమాఫీపై సంపూర్ణ రుణమాఫీ అయ్యేదాకా కాంగ్రెస్ పార్టీ వెంట పడుతూనే ఉంటామన్నారు.

# వర్గీకరణలో మాలల జనాభాను తగ్గించి చూపారు

**మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య**

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 25, ప్రభాతవార్త:** మాలలకు ఈ నెల 18వ తేదీ చీకటిరోజని, తప్పులతడకగా ఉన్న జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గకరణ చేసి దళితులను విభజించి, రాజ్యాంగం కల్పించిన సమాన, విస్తృత అవకాశాలను అందుకొకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య ఆరోపించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలోని ఎస్సీల జనాభా 54,32,680గా ఉంటే షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన నివేదికలో మూడు గ్రూప్‌లకు కలిపి జనాభాను 52,17,580గా చూపించి మాలల జనాభాను 2,15,100 మందిని తగ్గించి చూపించి మాలలకు అన్యా యం చేశారని ఆయన విమర్శించారు.

మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో జి.చెన్నయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడి 10యేళ్లు దాటినా ఉమ్మడి రాష్ట్రంలోని 2011 జనాభా లెక్కలు తీసుకోవడంతో మాల లకు తీరని అన్యాయం జరిగిందన్నారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, జంగా శ్రీనివాస్, బంగి ఆనందరావు, ఎం.సరళ, ఎం.శ్రీకాంత్, రామాంజనేయులు తదితరుల పాల్గొన్నారు.

# ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన స్టార్స్

## ఫస్ట్ ప్లేస్‌లో ఎంఎస్ ధోనీ


ఎంఎస్ ధోని


సరేష్ రైనా


అంబటి రాయుడు


హార్దిక్ పాండ్యా


రోహిత్ శర్మ


రవీంద్ర జడేజా


బ్రావో


పోలార్డ్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) 2008లో ప్రారంభమైనప్పటి నుంచి అనేక మంది ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనను చూపించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ జరిగిన ఐపిఎల్ టోర్నీలో అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన ప్లేయర్లు ఉన్నారు. ఆ ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ (ఎమ్ఎస్ ధోనీ) అగ్రస్థానంలో ఉన్నాడు. 2024 సీజన్ వరకు ధోనీ 11 ఐపీఎల్ ఫైనల్స్‌లో పాలొ్గన్నాడు. అతని తర్వాత ఇతర ప్రముఖ ఆటగాళ్లు కూడా అత్యధిక ఫైనల్ మ్యాచ్‌లు ఆడిన లిస్ట్‌లో స్థానాన్ని సంపాదించారు. అటువంటి వారిలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు దిగ్గజ కెప్టెన్‌గా నిలిచిన ధోనీ మొత్తం 11 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. ఇందులో చెన్నైతో పాటు, 2017 సీజన్‌లో రైజింగ్ పుణే సూపర్ జెయింట్ తరఫున కూడా ఫైనల్ ఆడాడు. దీనితో ధోనీ ఐపిఎల్‌లో అత్యధిక ఫైనల్స్ ఆడిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. తర్వాత స్థానంలో ఆల్రౌండర్ రవీంద్ర జడేజా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో పాల్గొన్నాడు.

2008లో రాజస్థాన్ తరఫున ఆడిన జడేజా తరువాత చెన్నైలో ప్రధాన ఆటగాడిగా మారాడు. ఇక ఐపిఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో ఒకరైన సురేశ్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఫైనల్స్‌లో ఆడాడు. రైనా బ్యాటింగ్, ఫీల్డింగ్‌లో అద్భుత ప్రదర్శన చేసి చెన్నై విజయాల్లో కీలకపాత్ర పోషించాడు. అంబటి రాయుడు ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 8 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. రాయుడు ఐపిఎల్లో ఒక స్థిరమైన బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే కాకుండా, బెస్ట్ ఫినిషర్‌గా కూడా గుర్తింపు పొందాడు.

టీమిండియా మాజీ దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్ల తరఫున 7 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడాడు. మరో ప్లేయర్ డ్వైన్ బ్రావో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున 7 ఫైనల్స్ లో ఆడాడు. ఒక మంచి ఆల్ రౌండర్‌గా బ్రావో తన బౌలింగ్, హార్డ్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో చెన్నై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

ఇక హార్దిక్ పాండ్యా ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తరఫున 6 ఫైనల్స్‌లో పాల్గొన్నాడు. 2022లో గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్సీ చేసి జట్టును విజేతగా కూడా నిలిపాడు. ముంబై ఇండియన్స్ జట్టు తరఫున 6 ఐపిఎల్ ఫైనల్స్‌లో ఆడిన కీరన్ పొలార్డ్ ముంబై విజయాల్లో కీలక పాత్ర పోషించాడు.

హార్డ్ హిట్టింగ్, ఫినిషింగ్‌లో అతని బ్యాటింగ్ ఆటతీరు అద్భుతంగా ఉండేవి. డెక్కన్ చార్జర్స్, ముంబైఇండియన్స్ తరఫున 6ఫైనల్స్‌లో పాల్గొన్న రోహిత్ శర్మ ఐపిఎల్లో అత్యంత విజయవంతమైన కెప్టెన్లలో ఒకడిగా నిలిచాడు. వీరి తర్వాత సుబ్రమణ్యం బద్రీనాథ్ (చెన్నై సూపర్ కింగ్స్), లసిత్ మలింగ (ముంబైఇండియన్స్), అల్బీమోర్కెల్ (చెన్నై సూపర్ కింగ్స్)లు 5 సార్లు ఫైనల్స్ ఆడారు.





## సెంట్రల్ కాంట్రాక్ట్‌లో.. దీప్తి, హర్మన్, మంధానలకు లక్కీ

### 3 గ్రేడ్‌లుగా 19 మంది మహిళా క్రికెటర్లు

**న్యూఢిల్లీ:** కొత్త వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లో పలువురు భారత మహిళా క్రికెటర్లకు చోటు దక్కింది. జాబితాను విడుదల చేసింది. ప్రస్తుత సీజన్ కోసం ఈసారి మొత్తం 16 మంది మహిళా ప్లేయర్స్‌కు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ మహిళా క్రికెటర్లను మూడు గ్రేడ్లుగా విభజించారు. ఈ జాబితాలో ముగ్గురు క్రికెటర్లను గ్రేడ్ ఎ లోకి, నలుగురుని గ్రేడ్ బి లోకి, మిగిలిన 9 మందిని గ్రేడ్ సి లోకి చేర్చారు. ఈ కాంట్రాక్ట్ 2024 అక్టోబర్ 1 నుండి 2025 సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది. బిసిసిఐ విడుదల చేసిన జాబితాలో గ్రేడ్ ఎ లో భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ ఉన్నారు. వీరు భారత జట్టుకు ప్రధాన ఆటగాళ్లుగా కొనసాగుతున్నారు. ఈ గ్రేడ్‌లో ఉన్న క్రికెటర్లకు రూ.50 లక్షలు వార్షికంగా అందజేయనున్నారు. ఇక గ్రేడ్ బి లో రేణుకా ఠాకూర్, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, షెఫాలీ వర్మ చోటు దక్కించుకున్నారు. వీరికి సంవత్సరానికి రూ.30 లక్షలు కాంట్రాక్ట్ కింద లభించనుంది. అలాగే గ్రేడ్ సి లో యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయంకా పాటిల్, తితాస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్ జోత్ కౌర్, ఉమా చేత్రి, స్నేహ్ రాణా, పూజా వస్త్రకర్ ఉన్నారు. వీరికి సంవత్సరానికి 10 లక్షల రూపాయలు అందించనున్నారు. కాగా బిసిసిఐ మహిళా, పురుష క్రికెటర్లకు ఒకే రకమైన మ్యాచ్ ఫీజును ఇస్తున్నప్పటికీ, వార్షిక కాంట్రాక్ట్‌లో చాలా తేడా ఉంది. పురుష క్రికెటర్లకు ఎ+ గ్రేడ్ కూడా ఉంది. ఇందులో ఉన్న ఆటగాళ్లకు ఏడాదికి రూ.7 కోట్లు అందజేస్తారు. పురుషుల ఎ గ్రేడ్‌లో రూ.5 కోట్లు, బి గ్రేడ్‌లో రూ.3 కోట్లు, సి గ్రేడ్‌లో రూ.1 కోటి అందిస్తారు. దీనితో ఈ కాంట్రాక్ట్ లిస్టుపై మహిళా క్రికెట్ అభిమానులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పురుషులకంటే మహిళా క్రికెటర్లకు తక్కువ మొత్తాన్ని కాంట్రాక్ట్ కింద చెల్లించడం న్యాయమా? అనే ప్రశ్నలు కూడా చర్చనీయాంశంగా మారాయి.

## భారత్ డబుల్స్ స్పెషలిస్ట్ సుమిత్ గుడ్ బై



**న్యూఢిల్లీ:** భారత డబుల్స్ స్పెషలిస్ట్, 2022 కామన్వెల్త్ గేమ్స్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ రజత పతకం గెలుచుకున్న జట్టులో సభ్యుడు బి సుమీత్‌రెడ్డి రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రపంచ అత్యున్నత 17వ ర్యాంకింగ్ సాధించిన సుమీత్, హైదరాబాద్‌కు చెందిన 33 ఏళ్ల మను అత్రితో కలిసి 2016 దక్షిణాసియా క్రీడల్లో డబుల్స్ విభాగంలో బంగారు పతకాన్ని గెలుచుకున్నారు, రియోఒలింపిక్స్‌కుసైతం అర్హత సాధించారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో జరిగిన ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ పురుషుల జట్టులో కూడా భాగమయ్యాడు. అతను 2014 మరియు 2018 ఆసియా క్రీడలలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. మరియు 2015 మెక్సికో సిటీ గ్రాండ్ ప్రిక్స్, 2016 కెనడా ఓపెన్లను గెలుచుకున్నాడు, 2015లో యుఎస్ ఓపెన్ మరియు డచ్ ఓపెన్లలో రన్నరప్‌గా నిలిచాడు. 2017 సయ్యద్ మోడీ ఇంటర్నేషనల్‌లో అశ్విని పొన్నప్పతో పాటు, సుమిత్ కూడా రెండవ స్థానంలో నిలిచాడు. కాగా సుమీత్‌కు వెన్నుముక ఎముక క్షీణత సమస్యతో సహా కొన్ని ఎదురుదెబ్బలు తగిలాయి, దీని వలన శరీర దిగువ భాగం పక్షవాతం వస్తుందనే భయాలు ఉన్నందున వైద్యులు అతన్ని బ్యాడ్మింటన్ మానేయమని సలహా ఇచ్చారు. 2021లో హైదరాబాద్‌లో తన సొంత బ్యాడ్మింటన్ అకాడమీని ఏర్పాటు చేశాడు. సిక్కి సుమీత్ బ్యాడ్మింటన్ అకాడమీపేరుతో ప్రారంభించిన సుమిత్ భారతదేశ కోచింగ్‌ప్యానెల్లోకూడా భాగం అయ్యాడు.

## ఫుట్‌బాల్ వరల్డ్ కప్‌లో.. ప్రధాన టోర్నీకి న్యూజిలాండ్



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ ప్రధాన టోర్నమెంట్‌కు న్యూజిలాండ్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు అర్హత సాధించింది. పది దేశాలు పోటీపడ్డ ఓసియానియా జోన్ నుంచి 2026 ప్రపంచ కప్ టోర్నీకి అర్హత పొందిన తొలి జట్టుగా న్యూజిలాండ్ నిలిచింది. ఆక్లాండ్‌లో జరిగిన ఓసియానియా జోన్ ఫైనల్లో న్యూజిలాండ్ 3-0 గోల్స్ తేడాతో న్యూ కాలడోనియా జట్టుపై గెలిచింది. న్యూజిలాండ్ తరఫున మైకేల్ జోసెఫ్ బాక్సల్ (61వ నిమిషంలో), బార్సరూసెస్ (66వ నిమిషంలో), హెన్రీ జస్ట్ (80వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. అయితే ఫైనల్లో ఓడిన కాలడోనియాకు ప్రపంచ కప్ బెర్త్ దక్కించుకునేందుకు మరో అవకాశం మిగిలి ఉంది. ఆసియా, ఆఫ్రికా, ఉత్తర, మధ్య, దక్షిణా అమెరికా జోన్లకు చెందిన ఆరు జట్లు పోటీపడే ఇంటర్ కాంటినెంటల్ ప్లే ఆఫ్ టోర్నీలో విజేతగా నిలిస్తే న్యూ కాలడోనియా జట్టు కూడా ప్రపంచ కప్‌కు అర్హత పొందుతుంది. కాగా 2026లో ప్రపంచ కప్ టోర్నీకి అమెరికా, మెక్సికో, కెనడా దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఆతిథ్య దేశాల హోదాలో అమెరికా, కెనడా, మెక్సికో ఇప్పటికే ప్రపంచ కప్‌కు అర్హత పొందగా, జపాన్, న్యూజిలాండ్ ఈ మూడు జట్లతో చేరాయి. వందేళ్ల చరిత్ర కలిగిన ప్రపంచ కప్ టోర్నీలో న్యూజిలాండ్ పోటీ పడనుండటం ఇది మూడోసారి.

## సాకర్ ఆసియా కప్ నుంచి భారత్ నిష్క్రమణ

### లెబనాన్ చేతిలో 1-6తో మూడో ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాపియన్‌షిప్‌లో భారత్ నిరాశాజనకమైన ముగింపునిచ్చింది. థాయిలాండ్‌లోని పట్టాయాలో జరిగిన ఎఎఫ్‌సి బీచ్ సాకర్ ఆసియా కప్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 1-6 తేడాతో లెబనాన్ చేతిలో ఓడిపోయింది. నాలుగు జట్ల గ్రూప్‌లో భారత్‌కు ఇది మూడో ఓటమి. అంతకుముందు ఆతిథ్య థాయిలాండ్ మరియు కువైట్ చేతిలో ఓడిపోయింది. మరోవైపు, లెబనాన్ తన రెండవ విజయాన్ని నమోదు చేసి ఆరు పాయింట్లతో ముగిసింది. లెబనాన్ తరఫున మహ్మద్ అల్ సలేహ్ (9 పెనాల్టీ), మహ్మద్ హైదర్ (10 ), అహ్మద్ ఎల్ ఖతీబ్ (22 ), మహ్మద్ ఒస్మాన్ (23), మహ్మద్ చోకర్ (32 ), మహ్మద్ మెర్హి (34 ) గోల్స్ చేయగా, భారత్‌కు చెందిన అమిత్ గోదారా (18) స్కోరుతో ప్రత్యర్థి రక్షణను ఛేదించడానికి పదే పదే చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో లెబనాన్ ఆధిక్యంలోకి రావడానికి తొమ్మిది నిమిషాలు పట్టింది. మొహమ్మద్ అల్ సలేహ్ సున్నితమైన ముగింపుతో పెనాల్టీని మలచడం ద్వారా లెబనాన్‌ను ఆధిక్యంలోకి నెట్టివేసిన ఒక నిమిషం తర్వాత, భారత కెప్టెన్ రోహిత్ యేసుదాస్ తన షాట్ క్రాస్‌పీస్‌ను ముద్దాడి అవుట్ అయ్యాడు. అయితే, లెబనాన్ జట్టు మొహమ్మద్ హైదర్ ఎడమవైపు నుండి ఒక చక్కని టచ్‌తో క్రాస్‌ను గైడ్ చేయడంతో దాదాపు వెంటనే స్కోరును 20కి చేర్చింది. రెండవ పీరియడ్‌లో భారత్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. 18వ నిమిషంలో, అమిత్ గొడారా సతీష్ సుభాష్ ఇచ్చిన కార్నర్ కిక్‌ను గోల్‌గా మలిచి లెబనాన్ డిఫెన్స్‌ను ఆశ్చర్యపరిచాడు. కానీ అత్యధిక స్కోరింగ్ జట్టు లెబనాన్‌ను ఆపడం అంత సులభం కాలేదు. వారు తమ గత రెండు మ్యాచ్‌లలో తొమ్మిది గోల్స్ సాధించారు. అంతేకాకుండా వారి గోల్ తేడాను మెరుగుపరచుకోవడానికి నిరంతరం మరిన్నింటి కోసం ఒత్తిడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 23వ నిమిషంలో అహ్మద్ ఎల్ ఖతీబ్ సైకిల్ కిక్‌తో అద్భుతంగా మూడవ గోల్ కొట్టాడు. మరుసటి నిమిషంలోనే మొహమ్మద్ ఒస్మాన్ ఆధిక్యాన్ని పెంచాడు. మూడవ మరియు చివరి పీరియడ్‌లో మొహమ్మద్ చోకర్ మరియు మొహమ్మద్ మెర్హి ద్వారా విజేతలు రెండుసార్లు ఎక్కువ గోల్స్ చేసి జట్టును ఓడించారు. భారత్‌కు మార్జిన్‌ను తగ్గించే అవకాశం ఉన్నా కానీ ఈసారి అమిత్ గొడారా ముందు ఓపెన్ నెట్ ఉన్నప్పటికీ బంతిని ఫ్రేమ్‌లో ఉంచడంలో విఫలమయ్యాడు.

# అమెరికాలో ఆర్థిక మాంద్యం!

**వాణిజ్యం**

**వాషింగ్టన్, మార్చి 25:** ఆర్థిక కార్యకలాపాలు మందగించడాన్ని ఎత్తి చూపుతూ 2025 మొదటి త్రైమాసికంలో అమెరికా జిడిపి వృద్ధి అంచనాలను ఆర్థికవేత్తలు సవరించారు. వాణిజ్యలోటు పెరగడం, వినియోగదారుల వ్యయం మందగించడం, శీతాకాల కార్యకలా పాలు ఆర్థిక వ్యవస్థకు ప్రతికూలంగా మారడం ఇందుకు కారణమని చెబుతున్నారు. దిగుమతులు పెరగడం, ఎగుమతులు స్తంభించడం తో వాణిజ్యలోటు రికార్డు స్థాయికి చేరుకుంది. ఒక్క జనవరి 2025లోనే వస్తు, సేవల లోటు 131.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ అసమతుల్యలత విదేశీ వస్తువులకు పెరిగిన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. పాక్షికంగా సంభావ్య సుంకాల వల్ల వస్తువుల ఎగుమతులు సవాలుగా మారుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు కీలకమైన వినియోగ వ్యయం కూడా బలహీనత సంకేతాలను సూచి స్తుంది. విచక్షణతో ఆలోచించి చేసే ఖర్చుపైనే దృష్టిపెడు తున్నారు. చాలా కుటుం బాలు అత్యవసరం కాని కొనుగోళ్ల కంటే అవసరా లకు ప్రాధాన్యత ఇస్తున్నా యి. ద్రవ్యోల్బణ ఆందోళ నలు, నిర్దిష్ట జనాభాలో ఆర్థిక ఒత్తిడి వంటి అంశాలు ఈ వైఖరికి దోహదం చేస్తున్నాయి. బ్లూమ్‌బర్గ్ వెయిటెడ్ యావరేజ్ ఆఫ్ ఫోర్‌కాస్ట్ అంచనాల ప్రకా రం ఈ త్రైమాసికంలో ఆర్థిక వ్యవస్థ 1.4శాతం వార్షిక వృద్ధి కనబరిచినప్పటికీ 2024 చివరి మూడు నెలల్లో 2.3శాతం తో పోలిస్తే చాలా మందగించింది. ఆర్థిక అనిశ్చితి, తీవ్రమైన శీతాకాల వాతావరణం, అసాధారణంగా ఉండే ఫ్లూ సీజన్ వల్ల అనేక ప్రాంతాల్లో రిటైల్ కార్యకలాపాలకు అంతరాయం కలుగు తుంది. అమెరికా సుంకా లు సహా వాణిజ్య విధా నాలు ఆర్థిక పరిస్థితు లపై కీలక పాత్ర పోషి స్తాయని నిపుణులు భావిస్తున్నారు. ద్రవ్యో ల్బణం, వృద్ధి అనే ద్వంద్వ సవాళ్లను యుఎస్ సెంట్రల్ బ్యాంకు నిశితంగా పరిశీలిస్తూ ద్రవ్య విధాన నిర్ణయాలపై దృష్టిసారిస్తోంది. ఇటీవల ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లను ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించినప్పటికీ, ఈ యేడాది చివర్లో వడ్డీరేట్ల కోత ఉండొచ్చని అంచనాలున్నాయి. వాణిజ్య ఉద్రిక్తతలు, ద్రవ్య సర్దుబాట్ల పర్యవసానాలతో ఇన్వెస్టర్లు, విధాన నిర్ణేతలు సతమతమవుతున్న నేపథ్యంలో మార్కెట్లో రానున్న రోజుల్లో ఒడుదుడుకులు ఎదురవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ సంవత్సరం ద్వితీయార్థంలో ఆర్థిక మాంద్యం ప్రమాదాలు పెరగవచ్చని చెబుతున్నారు. అందుకోసం ప్రభుత్వ వ్యూహాత్మక ఆర్థిక జోక్యాలు అవసరమని సూచిస్తున్నారు.

## అమ్మకాల్లో టెస్లాను దాటేసిన బివైడి!

**చైనా, మార్చి 25:** చైనా కార్ల తయారీ సంస్థ బీవైడీ నుంచి అమెరికాకు చెందిన టెస్లాకు తీవ్రమైన పోటీ వస్తోంది. తాజాగా వార్షిక ఆదాయాల్లో మస్క్ నేతృత్వంలోని సంస్థను మించింది. షెంజెన్ కేంద్రంగా పని చేసే బీవైడీ గతేడాది 107 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని సంపాదించినట్లు పేర్కొంది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 29శాతం అధికం. ఇక ఇదేకాలంలో టెస్లాకు వచ్చిన ఆదాయం 97.7 బిలియన్ డాలర్లే కావడం గమనార్హం. బీవైడీ విక్రయాల్లో హైబ్రీడ్ వాహనాల జోరు కొనసాగుతోంది. బీవైడీ గతేడాది టెస్లా విక్రయించిన విద్యుత్తు వాహనాల సంఖ్యకు (17.9 లక్షల) దాదాపు సమానంగా 17.6 లక్షల వాహనాలను అమ్మింది. కానీ, దీనిలో హైబ్రీడ్ వాహనాల విభాగంలో మాత్రం భారీ పెరుగుదలను నమోదు చేసింది. ఈసారి ఆ కంపెనీ ఏకంగా 43 లక్షల వాహనాలను ప్రపంచ వ్యాప్తంగా విక్రయించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. క్విన్ ఎల్‌గా పిలిచే ఈ కారు ధర టెస్లా మోడల్ 3లో దాదాపు సగమే ఉంది. ఇటీవలే ఈ చైనా సంస్థ టెస్లా మోడల్ 3కి పోటీగా ఓ చౌక మోడల్ కారును తీసుకొచ్చింది. చైనా 'ఇవి' మార్కెట్లో దూసుకెళ్లేందుకు వీలుగా దీనిని తీసుకువచ్చినట్లు సమాచారం. దీంతోపాటు బీవైడీ ఈ ఏడాది సరికొత్తగా ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీలను ముందుకు తీసు కొచ్చింది. కేవలం ఐదు నిమిషాలు ఛార్జింగ్ చేస్తే.. 400 కిలోమీటర్లు దూసుకుపోవచ్చు. అదే సమయంలో టెస్లాలో 15 నిమిషాలు ఛార్జింగ్ పెట్టాల్సిరావచ్చు. ఇక బీవైడీ బేసిక్ మోడల్స్‌లో కూడా ఉచితంగా సరికొత్త డ్రైవర్ అసిస్టెన్స్‌ను సిద్ధం చేసింది. దీనికి 'గాడ్స్ ఐ' అని పేరు పెట్టింది. గత కొంతకాలంగా టెస్లా సారథి మస్క్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సన్నిహిత సంబంధాలు నెరపడంతో కూడా ఈ కంపెనీ కార్ల విక్రయాలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. మరోవైపు చైనా తయారీ కార్లపై పశ్చిమ దేశాల్లో భారీగా పన్నులు విధిస్తున్నారు.



## అమ్మకానికి కాగ్నిజెంట్ హెడ్ ఆఫీస్

**వాషింగ్టన్, మార్చి 25:** అమెరికాకుచెందిన ప్రముఖ ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ టెక్నా లజీ సొల్యూషన్స్ చెన్నైలోని ఓల్డ్ మహాబలిపురం రోడ్ ఒక్కియం తొరైపాక్కంలో ఉన్న 13.68 ఎకరాల ప్రైమ్ ప్రాపర్టీని రూ.612 కోట్లకు విక్రయించింది. నీలాంకరై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ వారం ప్రారంభంలో ఈ అమ్మకం లావాదేవీలు నమోదయ్యాయి. తొరైపాక్కం కాంప్లెక్స్‌లో సుమారు రెండు దశాబ్దాలకుపైగా ఉన్న కాగ్నిజెంట్ ఇండియా ప్రధాన కార్యాలయం లెగసీ ఇక ముగిసినట్లు తెలుస్తుంది. చెన్నైలో కాగ్నిజెంట్ మొదటి పూర్తి యాజమాన్యంలోని క్యాంపస్‌గా ఉన్న ఈ ప్రాపర్టీకి గణమైన చరిత్రఉంది. ఒకప్పుడు కాగ్నిజెంట్ రిమోట్ కార్యకలాపాలకు ఇది ఎంతో తోడ్పడింది. అయితే ప్రస్తుతం అమ్మిన దాదాపు 15 ఎకరాల్లోని నాలుగు లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలంతో కూడిన ఈ కార్యాలయానికి సుమారు రూ.750 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు ఆదాయం సమకూరుతుందని గత యేడాది సెప్టెం బరులో ఒకనివేదిక తెలిపింది. ఎంఇపిజెడ్, షోలింగనల్లూరు, సిరుసేరిలోని మూడు సొంత భవనాల్లో కాగ్నిజెంట్ తన కార్యకలాపాలను పటిష్టం చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఈ విక్రయం జరి గింది. ఈ లావాదేవీని సులభతరం చేయడానికి అంతర్జాతీయ ప్రాపర్టీ అడ్వైజరీ సంస్థ జెఎల్ఎల్‌ను నియమించి గత యేడాది ఆగస్టులో కంపెనీ ఈ ప్రాపర్టీని మార్కెట్లోకి తెచ్చింది. స్థానిక డెవలపర్లు బాశ్యామ్ గ్రూప్, కాసాగ్రాండ్ సహా పలువురు కొనుగోలుదారులతో చర్చించిన తర్వాత బెంగళూరుకు చెందిన రియల్ ఎస్టేట్ బగామానే గ్రూప్ విజయవంతమైన బిడ్డర్‌గా లిస్ట్అయింది. ఈ ప్రాపర్టీ విక్రయంద్వారా స్టాంప్ డ్యూటీతోపాటు రిజిస్ట్రేషన్ ఫీజులకోసం తమిళనాడు ప్రభుత్వానికి రూ.55.08 కోట్లు సమకూరాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.